27-8-82
150 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక



"కాంప్లాన్® మాత్రమే మా కుటుంబానికి సరియైనది–సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం."



''మా శ్రీవారు పనిలో మునిగి వుంటా రెప్పుడూ—తరచు భోజనం ఎగ్గొడుతూ ఉంటారు. ఆయనకు అందని ఆ పోషణని యిస్తుంది కాంప్లాన్."



''మా అబ్బాయి అన్నం సరిగ్గా తినడు, మారాం చేస్తాడు. వాడి పెరుగుదలకు కావలసిన ప్రొటీన్లూ, యితర ఆహార పదార్థాలూ కాంప్లాన్‌తో తప్పకుండా అందుతాయి"



"మా అమ్మ యిప్పుడే జబ్బుపడి లేచింది. ఆకలి లేదు. కోలుకునే యీ సమయంలో, కాంప్లాన్ ఆదర్శమైన తీరులో పుష్టినిస్తుందనిపిస్తోంది."

కేవలం కాంప్లాన్® లోనే అందరికీ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.

కేవలం కాంప్లాన్‌లోనే శాస్త్రీయంగా రూపొందించిన పాళ్ళలో, మన శరీరానికి ప్రతిరోజూ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి...ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు. డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే ఆరోగ్యబద్ధమైన పానీయం.

రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ–కుంకుమపువ్వు, స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదాగా) కూడా.



"ఇంట్లో పని చేసిచేసి అలసిపోతాన్నేను. మరింత పోషణ అవసరమనిపిస్తుంది ఒక్కొక్కప్పుడు. మరి కాంప్లాన్, నేను మా కుటుంబానికి యివ్వగలిగినంత యిచ్చేలా చేస్తుందనిపిస్తుంది.".

కాంప్లాన్®

—సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం.

GLC-10-2316 TL

ఆనందాల పంట
...దాన్ని పెంచి పోషించేది జై కిసాన్



జైకిసాన్ అంటే సమృద్ధి, సంతోషాల దారి. ఉత్తమ పద్ధతిలో తయారైన జైకిసాన్ ఎరువులు అత్యంత పోషణనిచ్చేవి—అవి నీటిలో ఇట్టే కరిగి మొక్కలకు వెంటనే అందుతాయి. ఫలితం—బలమైన వేళ్లు, ఏపుగా పెరిగే మొక్కలు. ఈ రోజే జనప్రియమైన జైకిసాన్ ఎరువులు తెచ్చుకోండి, మీ అదృష్టాన్ని పండించుకోండి ప్రతి పంటకీ, ప్రతి నేలకి అనువైన ఉత్తమ ఎరువులు—జైకిసాన్ ఎరువులు.

జై కిసాన్ యూరియా 46.4 % నత్రజని
జై కిసాన్ యూరంఫాస్ 28.28:0
జై కిసాన్ సంపూర్ణ 19 19:19
జై కిసాన్ సౌభాగ్య 14:35 14
జై కిసాన్ డయంఫాస్ 18:46:0

ఉత్తమ పద్ధతిలో ఉపయోగిస్తే ఉత్తమ ఫలితాలు! జైకిసాన్ ఎరువులు అద్భుత ఫలితాలు ఇవ్వాలంటే వాటిని తగిన విధంగా ఉపయోగించాలి. అంచేత, ఈ రోజే, మీకు దగ్గరలోని జువారి వారి పసుపు పచ్చని దుకాణానికి వెళ్లండి. ఎరువుల్ని సరిగా ఉపయోగించే పద్ధతి తెలిపే ఉచిత కరపత్రాన్ని పుచ్చుకోండి. ఆ దుకాణంలో మీకు, మట్టి పరీక్ష ఫలితాలను అనుసరించి అన్ని పంటలకూ కావలసిన అన్ని రకాల సలహాలూ లభిస్తాయి. ఈ రోజే మీ పంటనీ మట్టినీ బట్టి మీ ప్రియమైన జైకిసాన్ ఎరువు ఎంచుకోండి, సరైన పద్ధతిలో ఉపయోగించి పుష్కలమైన పంట పండించండి ... మీ కలలు నిజం చేసే ఎరువులు మీ ప్రియమైన జైకిసాన్ ఎరువులు. అవి దొరికే చోటు—జువారి వారి పసుపుపచ్చ దుకాణం!



జై కిసాన్ ఎరువులు-అత్యంత శక్తికీ, సత్వర పెరుగుదలకూ

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు:
సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగపూర్, పుణే. జువారినగర్.



CINTAS:ZUA:99:2318 TL

మా పాఠకులు, రచయిత
'తు)లు, ఏజంట్లు, ప్రక
ంనకర్త లందరికీ స్వాతంత్ర్య
ంనోత్సవ శుభాకాంక్షలు.

—సం.



మే న క

నటి మేనక ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక మమ్మెంతగానో ఆకట్టుకుంది.

జోస్యుల రామలింగేశ్వరరావు, జోస్యుల ప్రభాకర లక్ష్మీకుమారి (సీసలి)

అ గ తా రా ?

30 7.82 ముఖచిత్రం చూడగానే ఒక అగ్ర తార అనుకొన్నాను. పేరు చూద్దునుకదా! నూతన తార ముఖచిత్రం ద్వారా నూతన తారలను ప్రచురిస్తున్నందుకు అభినందనలు.

కుమారి కొవ్వూరి గౌరీ విజయలక్ష్మిరెడ్డి, (కొత్తపేట)

పున్నమి వెన్నెల

నటి మేనక ముఖ చిత్రంతో 6 8 82 నాటి ఆంధ్ర పత్రిక నిండు పున్నమి వెన్నెలలో ప్రకాశిస్తూ కనిపించింది.

కందిగట్ల ప్రభాకర్ (జనగామ)

ఆ లో చ న

ఆగస్టు 6 వ తేదీన మీ (మా) అభిమాన పత్రిక మేనక ముఖచిత్రంతో నిండుగా ఉంది. కథల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ఏ కథ చదవాలో అన్న ఆలోచనలో పడ్డాం.

ఎం. నాగేశ్వరరావు, ఎం. బాబూరావు (బైపల్లి)

నేటి కథ — రేపటి ముగింపు

'నేటి కథ రేపటి ముగింపు' కథ చదివాను. ఈనాటి సమాజ పరిస్థితులకు చాలా దగ్గరగా ఉంది. కథలో ఈనాటి కొంత మంది కుళ్లు రచయితల అంతరంగాలు చక్కగా చిత్రీకరించారు. ఈ కథ చదివిన తర్వాతనయినా ఇటువంటి రచయితలు తమ మనసు మార్చుకొంటారని, వారికి ఇది తప్పక మార్పు కలిగిస్తుందని ఆశించడంలో తప్పు లేదను కొంటాను.

వేమూరి ప్రదీప్‌కుమార్ (చీరాల)

వ క్ర రే ఖ

ఏ తల్లి అయినా కన్న కూతురి జీవితం బాగుండాలని కోరుకోవటంలో తప్పు లేదు. తను చెప్పే మాటల వల్ల అమాయకురాలైన గిరిజ సంసారం అనుమానాలతో కలతలతో మారే అవకాశం ఉందనీ ఆలోచన ఉండాలి కదా! వక్రరేఖ అనే కథ ఇంటిల్లిపాది చదివి తీరవలసినది. మోహినిగారికి కృతజ్ఞతలు.

ఎస్. కె. ఖలీల్ (తెనాలి)

ఆదర్శం కోసం

పోలిసెట్టి వోబయ్యగారి కథ 'ఆదర్శంకోసం' చాలా ఆసక్తికరంగా ఉంది.

జి. సాయిప్రసాద్ (వెదురుపాక)

బొ ట్టు పె ట్టె

'బొట్టుపెట్టె' కథ మా ఇంటిల్లిపాదికీ నచ్చింది.

సిహెచ్. రామయ్య, డి. విశ్వనాద్, సిర్‌పూర్ (కాగజనగర్)

కడుపు నిండిన బేరం

నటి మేనక ముఖ చిత్రంతో వెలువడిన పత్రికలోని అన్ని కథలలో 'కడుపు నిండిన బేరం' కథ చదవగానే యీ ఉత్తరం రాయాలని బుద్ధి పుట్టింది. నేటి యువతరంలో ఉద్యోగం పట్ల పెరుగుచున్న మోజు రచయిత యీ కథలో విశదీకరించారు. కోటీశ్వరులు కూటికి కరువైనవారు ఉద్యోగాన్వేషణలో పోటీ పడితే యీ నిరుద్యోగ సమస్య దేశంలో పరిష్కారమయ్యేదెప్పుడు ? ఉత్తర, దక్షణలుగలవారే ఉద్యోగార్హులు కాబోలు.

మరువాడ సూర్య ప్రకాశం (కాశీబుగ్గ)

వాస్తవ దూరం

తమ కూతుళ్లకు ప్రతి తల్లి హితబోధలు చేస్తుంది కాని 'వక్రరేఖ' కథలో మాదిరి అంతగా భర్తపై ప్రతి క్షణం వో కన్నేసి ఉంచాలన్నట్లు ఏ తల్లి చెప్పదు. ఇది వాస్తవ దూరం.

కడియాల చంద్రుడు, కడియాల భానుమతి (మహబూబ్‌నగర్)

ప్రేమ దేవత

'ప్రేమదేవత' సీరియల్ హృదయాన్ని ద్రవింప చేసింది నయనాల్ని అశ్రు పూరితం చేసింది. దీర్ఘ కాల ప్రియా వియోగానంతరం ప్రేయసీప్రియ సమాగమ కాలంలో జరిగిన చెప్పలేని ఆ దుస్సంఘటన మనస్సును కలిచివేసింది. బాలా! అని శివ పెట్టిన గావుకేక ఇంకా నా చెవుల్లో ఖంగుమని ప్రతిధ్వనిస్తోంది. బాల పాత్ర అమరమై, పాటక హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోగలదు ఆ అఖండ జ్యోతి ఎన్నటికీ ఆరదనుట నిస్సందేహం.

చామర్తి శ్రీనివాసగోపాలరావు (చింతలూరు)

బొ ట్టు పె ట్టె

'బొట్టుపెట్టె' కథ చాలా బావుంది. తల్లి మీద కొడుకులకు ప్రేమ ఎంత వరకు ఉంటుందో అతి చక్కగా చిత్రించారు.

పి. ఎస్ రత్నకుమారి (కలకత్తా)

వె గ టు

'ప్రేమదేవత' సీరియల్‌ను సాగదీసి సాగదీసి చాలా అసహజంగా ముగించారు రచయిత్రి. సగటు సినిమాకథలాగా రవుడీలు, స్టంట్, పెండ్లి, ఆత్మహత్య పెట్టి వెగటు పుట్టించారు.

జి. సరోజినీదేవి (విజయవాడ)

మే లు కొ లు పు

సామాజికస్పృహకల్గిన చక్కని రచన(16 7 82) పత్రికలో 'మలుపు' కథ సాహితీయుగానికే చక్కని మలుపు. ధర్మయ్యలాంటి ఘరానా రాజకీయవేత్తల కుళ్లును బయటపెట్టి ప్రజాబాహుళ్యానికి వెన్ను తట్టి నిదుర లేపిన చక్కని మేలుకొలుపు ఈ కథ చాలా కాలానికి ఒక చక్కని (వాస్తవ జీవితానికి సంబంధించిన) రచన చదివినందుకు చాలా సంతృప్తి కరంగా ఉంది.

సూరాడ నారాయణరావు, (హిమ్‌గిర్)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938 - 1972]

శుక్రవారం : 27-8-'82
దుందుభినామ సం. భాద్రపద శు. నవమి
సంపుటము 75 సంచిక 51

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ


*


ఆరు మాసాల చందా రు. 42-90
పోస్టులో ఏడాది చందా రు. 85-80
విడి ప్రతి వెల రు 1-50

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

లోకంపోకడ — ఉమేష్





న్యాయం కనబడుటలేదు

ప్రఫుల్లచంద్ర

అది చిన్న గ్రామమే అయినా, ఆర్. టి. సి. బస్సులకు ముఖ్య కూడలి. ఇటు విశాఖ, అటు విజయవాడ వెళ్ళే బస్సులన్నీ ఆ గ్రామం మీదుగా వెళ్తాయి.

చిన్న గ్రామం కాబట్టి అధికారుల దృష్టి దానిమీద పడలేదు. బస్సు స్టేషన్ కాదు కదా, షెల్టర్ కూడా లేదు. కొట్లముందు, చెట్లకింద ప్రయాణీకులు పడిగాపులు పడుతూ వుంటారు. డబ్బున్న మారాజులు హోటళ్లలో కూచుంటారు.

చెట్టు కింద పెళ్ళి బృందం వుంది. క్రితం రాత్రే పెళ్లి జరిగింది. నూతన దంపతులతో సహా మొత్తం వాళ్లు ఇరవైమంది. అక్కడికి ముప్ఫై కి. మీ. దూరంలో గల పట్నంలో రైలెక్కి స్వగ్రామం వెళ్లాలి వాళ్ళు. పట్నంలో రైలు సరిగా రెండు గంటలకు. అప్పుడే పన్నెండు గంటలయింది. పట్నానికి సరిగా గంట ప్రయాణం. అరగంట క్రితం వచ్చిన బస్సులో వాళ్లు ఎక్కలేక పోయారు. మరో బస్సు ఎప్పుడు వస్తుందో...

కొద్దిదూరంలో వున్న మెటడర్ వాన్ డ్రైవర్ రెట్టింపు చార్జి అడగడంవల్ల బస్సులోనే వెళ్లడాన్కి నిర్ణయించు కున్నారు వాళ్ళు.

కిళ్ళీకొట్టు నీడలో తల దాచుకొని ఆలో చిస్తున్నాడు "న్యాయం". అతని అసలుపేరు న్యాయపతి సత్యమూర్తి. పేరుకు తగినట్టే అతగాడు ప్రతి విషయంలోనూ తల దూర్చి "ఇది న్యాయం కాదు" అని అడ్డు తగులుతూ గ్రామస్తులకు తలనొప్పిగా తయారైనాడు. అతడు పని చేసే స్కూలులో సరేసరి. ఆనోక్లాను పిల్లలు చాటుగా "న్యాయం గారు వస్తున్నారు రోయ్" అని అరుస్తారు. పదోతరగతి పిల్లలయితే మరీ గౌరవం లేకుండా "న్యాయంగాడు" అంటారు.

చివరికి అతడు పెళ్ళానికీ లోకువ అయిపోయాడు. కట్నం లేకుండా పెళ్లి చేసుకున్నాడన్న కృతజ్ఞత అయినా లేకుండా ఆమె "అయ్యో న్యాయంగారూ! మీకో నమస్కారం" అని అతనిని హేళన చేయడాన్కి కారణాలు లేకపోలేదు.

ఆయనతో సినిమాకు వెళ్తే — అదో సమస్య. రిక్షావాడు రూపాయి అడిగితే, ఆయన "అది న్యాయం కాదు, అర్ధరూపాయిస్తా" నంటాడు. బేరం తెగదు. చివరకు నడిచి వెళ్లాల్సి వస్తుంది. తీరా హాలువద్దకు వెళ్తే అక్కడ మరో సమస్య. "టిక్కెట్ మీద రేటు రెండు రూపాయిల ముప్ఫై మూడు పైసలే వుంది. అంతే యిస్తాను" అంటాడాయన.

"రెండు రూపాయిల ముప్ఫై అయిదు పైసలు" యిమ్మంటాడు బుకింగ్‌గుమాస్తా. ఆ రెండు పైసల కోసం వాదన తారస్థాయికి పోయి, సినిమా చూడకుండా తిరిగి వచ్చిన సందర్భాలున్నాయి.

షాపింగ్‌కు వెళ్తే–"ఇది న్యాయం కాదు, ఈ వస్తువు వెల అంత వుండదు" అని బేరం మొదలు పెడతాడు చివరకు షాపు వాళ్ళు విసిగిపోయి "పోవయ్యా, పెద్ద కొన వచ్చావ్ !" అని అవమానిస్తారు

ఇక ఆయనతో షాపింగ్‌కు గాని సినిమాకు గాని వెళ్లకూడదని నిర్ణయించుకుంది భార్య. అప్పుడప్పుడు అవమానించడమూ మొదలు పెట్టింది.

చివరకు అతనికి యిల్లొక నరకం అయింది. అతడంటే స్కూలు పిల్లలకు గౌరవం లేదు. గ్రామస్తు లందరూ అతనిని గేలి చేయడమే.

ఇక భరించలేని "న్యాయం" రోడ్డున పడ్డాడు. స్వగ్రామం విడచి, గమ్యం తెలియని బాటసారిలా మూడురోజులు తిరిగాడు. ఇప్పుడు కిర్లికొట్టు నీడన నిలిచి పెళ్ళి బృందం వైపు దృష్టి సారించాడు.

అంత దూరంలో మెటడర్ వాన్‌లో కూచుని పెళ్ళి బృందం వైపు చూస్తూ ఆలోచిస్తున్నాడు పార్వతీశం. అతడావాన్ కొని ఒక సంవత్సరం అయింది. ఆర్ టి.సి. వాళ్ళ ధర్మమా అని అప్పటికే అతని పెట్టు బడి వచ్చేసింది. ఇంతకు ముందు రాములు అని ఒక డ్రైవర్ వుండేవాడు. కాని అతడు సొమ్ము కాజేస్తున్నట్టు అనుమానం కలిగి అతనిని పీకేసి, బండిని తనే స్వయంగా నడుపుకుంటున్నాడు పార్వతీశం — తనకు డ్రైవింగ్ లైసెన్సు లేకపోయినా, రోజుకు నికరంగా రెండు వందలు మిగులుతోంది. పెళ్ళిళ్ల సీజన్ వచ్చిందంటే — అంతా డబ్బే!

పార్వతీశం వాచీ చూసుకున్నాడు ... పన్నెండున్నర ... మరో పావుగంటలో బస్సు వస్తుంది. ఈ లోగా ఆ పెళ్ళివారి బేరం కొట్టేయాలి — అనుకొని వాళ్ళ వైపు నడిచాడు.

"ఏమండీ ! మీరు పట్నం వస్తున్నారా? లేదా ? ట్రెయిన్ అందుకోవాలంటే మనం వెంటనే బయలుదేరాలి. బస్సు మరో అరగంటకు గాని లేదు. మీరు బస్సులో బయలు దేరితే ట్రెయిన్ అందదు."

వాళ్ళు కాసేపు ఆలోచించి బిల బిల వాన్ ఎక్కేసారు అంత దూరంలో తెలిసిన ముఖం కనిపించడంతో, ముఖం చాటేసి తనూ వాన్ ఎక్కేసాడు "న్యాయం". వీళ్ళను చూసి మరికొందరు ... సుమారు ముప్ఫైమంది గోడౌన్‌లో బస్తాల్లా కూరుకుపోయారు. వాన్ ఒక మైలు వెళ్ళిందో లేదో — వెనుక నుండి బస్సు వచ్చేసింది. బస్సుని దాటించ డానికి వేగం పెంచాడు పార్వతీశం.

వాహనానికీ, డ్రైవర్‌కి ఒక విచిత్ర సంబంధం వుంది. డ్రైవర్ సమర్థుడైతే వాహనం అతని అదుపులో ఉంటుంది. అసమర్థుడైతే వాహనమే అతనిని ఆడిస్తుంది. అలాంటి డ్రైవర్ ఏప్పుడేం చేస్తాడో ఎవరూ చెప్పలేరు. బళ్ళు,మనుషులు అడ్డువస్తే సహించలేడు. తనకంటే ముందుగా మరో వాహనం వెళ్లడానికి వీల్లేదు. వెనుకనుండి వస్తున్న వాహనాలకు దారి వదలడం అవమానం.


ఇప్పుడు ఆ మెటడర్ వాన్ – పార్వతీశాన్ని కంట్రోల్ చేస్తున్నది! అరవై కిలోమీటర్ల వేగం అందుకుంది అదేవైపుపోతున్న బండిని దాటడానికి పార్వతీశం వాన్‌ని హఠాత్తుగా కుడి వైపు 'కోయగా', ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనబోయి సడన్‌గా ఎడమవైపుకి తప్పించాడు. వెంట్రుకవాసిలో ప్రమాదం తప్పింది. ఈ కుడి ఎడమల కుదుపుకి గుండె లాగిపోయినా, ప్రమాదం తప్పినందుకు అందరూ పార్వతీశాన్ని మెచ్చుకున్నారు. ఏదో సినిమా ఛేజ్ సీనులో పాల్గొన్నట్టు థ్రిల్లింగ్‌గా వుంది ప్రయాణీకులకు. నెమ్మదిగాపోనిమ్మని సణుగుతున్న 'న్యాయాన్ని' చూసి హేళనగా నవ్వుకున్నారు కొందరు.

తన ప్రతిభను ఏవ వధువు గుర్తించిందా, లేదాని వెనక్కి తిరిగి చూశాడు పార్వతీశం. వెలిగిపోతున్న పెద్ద కళ్లతో అతనినే చూస్తోం దామె. అతని గుండె సగర్వంగా మూలిగింది. రోడ్డు మీదకు దృష్టి మరల్చాడు.

కాని...

అప్పటికే అరక్షణం ఆలస్యం అయింది. చెట్టాపట్టాలేసుకుని సినిమాకు వెళ్తున్న ఇద్దరు బాలుర మధ్య నుండి దూసుకు పోయింది వాన్. మృత్యులోయలోనికి కూలి పోతూ దిక్కుతోచని భయంతో ఆ అర్భకులు చేస్తున్న ఆర్తనాదానికి ప్రయాణీకుల వళ్ళు జలదరించి గుండెలాగిపోయి, హఠాత్తుగా రాక్షస నిశ్శబ్దం అలముకుంది పార్వతీశం మెదడు దిగ్భ్రమతో శూన్యం అయిపోంది. శరీరంలోని జీవశక్తి ఆవిరి అయిపోయింది. కాళ్ళు తేలిపోతున్నాయి. చేతులు పట్టు తప్పాయి.

మరుక్షణంలో వాన్– రోడ్డు ప్రక్కనే వున్న పంట కాలువ వైపు దూసుకుపోతూ వుండగా—



న్యాయం కనబడుటలేదు

పార్వతీశం హఠాత్తుగా జాగ్రతం అయాడు. ఏం చేస్తున్నాడో తెలియకుండానే వాన్‌లోంచి బయటకు దూకేశాడు.

మరుక్షణంలో వ్యాన్ కాలువలోకి చొచ్చుకు పోయింది. దాని మూతి బురదలో కూరుకుపోగా వెనుక భాగం పైకి లేచింది. పైకి లేచిన ఆ భాగం ఒక నిముషం మాత్రమే కనిపించింది. ఆ నిముషం తరువాత కాలువలో అలలు, బుడగలు తప్ప మరేమీ కనిపించలేదు. మృత్యు పంజరంలో చిక్కుకున్న ఆ అభాగ్యుల ఆక్రందన కాలువ గర్భంలో కలిసిపోయింది.

చుట్టూ మూగుతున్న జనాన్ని చూసి పరుగు ప్రారంభించాడు పార్వతీశం.

* * *

"మెటడర్ వాన్'' కాలువలో కూరుకు పోగా నూతన వధూవరులతో సహా పదిమంది దుర్మరణం— మరో యిరవై మందికి గాయాలు— డ్రైవర్ పరారీ-'' మర్నాటి దినపత్రికలన్నీ సంచలన వార్తను వివరాలతో, ఫొటోలతో ప్రచురించాయి.

* * *

"ఇదిగో, రాములూ, అప్పుడేదో కోపంలో నిన్ను ఉద్యోగంలోంచి పీకేసాను. అదంతా మరచిపో. ప్రమాదం జరిగినప్పుడు వాన్‌ని నీవే డ్రైవ్ చేస్తున్నట్టు పోలీసులతో చెప్పు. నీకు జైలుశిక్ష ఒక సంవత్సరం మించకుండా నేను చూస్తాను. జైలు నుండి రాగానే రెట్టింపు జీతంతో నీ వుద్యోగం నీకిస్తా. నీవు జైలులో ఉన్నంతకాలం నీ భార్యాబిడ్డల పోషణకోసం నెలనెలా నీవు సంపాదిస్తున్నంత జీతం యిస్తా. పైగా ఐదువేలు యిస్తా'' గంభీరంగా ఉండడానికి ప్రయత్నిస్తున్నా, పార్వతీశం స్వరంలో దీనత్వం వినిపిస్తోంది. పులిలా గాండ్రించే అతడిప్పుడు కబేళాలోని మేకలా మేమే అంటున్నాడు. జాలి వేసింది రాములికి. "డబ్బున్న మారాజులికి పరువు ప్రతిష్టలంటే ఎంత మోజు! డబ్బుతోనే వాటిని నిలుపుకోవాలనుకుంటారు'' అనుకున్నాడు. తాను కాస్త బిగిస్తే మరింత డబ్బు కురుస్తుంది అని భావించాడు. పార్వతీశాన్ని మరికొంత ఏడిపించి, మరింత బతిమాలించుకొని పదివేలకు బేరం కుదుర్చుకున్నాడు. పార్వతీశం వెంటనే పదివేలు యిచ్చేసాడు అతని భార్యా బిడ్డలకు నెలనెలా మూడొందలు యిస్తానన్నాడు మొదటి నెల బాపతు మూడొందలూ అప్పుడే యిచ్చేసాడు.

ఆ రోజంతా కుటుంబంతో జల్సాచేసాడు రాములు మర్నాడు భార్యాబిడ్డల్ని మామగారి ఊరికి బస్సెక్కించి, పోలీసులకు లొంగిపోయాడు. కస్టడీ గదిలోకి హీరోలా సగర్వంగా ప్రవేశించాడు.

కాని...

ఆ రాత్రే. మామగారింట్లో దొంగలు పడి తన భార్యనుండి పదివేలూ కాజేసారనీ, ఆ పదివేలలో ఎనిమిదివేలు మళ్ళీ పార్వతీశాన్నే చేరుకున్నాయనీ, మరి కొద్ది కాలానికి పార్వతీశం తన వాన్‌ని అమ్మివేశాడనీ, అందువల్ల తనకి మళ్ళీ డ్రైవర్ ఉద్యోగం దొరికే అవకాశం లేదనీ...

కస్టడీ గదిలోకి సగర్వంగా ప్రవేశించి బంగారు భవిష్యత్తు గురించి కలలు కంటున్న అభాగ్యుడు రాములికి తెలియదు.

* * *

ఒక దినపత్రికలో... ఒక ఫోటో, దాని కింద ఒక ప్రకటన...

కనబడుటలేదు



"పై ఫొటోలోని 'న్యాయం' అని పిలువబడే న్యాయపతి సత్యమూర్తి కనబడుటలేదు. ఈ న్యాయాన్ని పట్టి తెచ్చిన వారికి లేదా ఆచూకీ తెలియజేసిన వారికి నూటపదహార్లు బహుమతి. బాబూ, న్యాయం! నీవు యిల్లు వదిలి వెళ్ళి పోవుట వలన నీ తలిదండ్రులు, భార్య బెంగ పెట్టుకొని మంచం పట్టారు. నీవు ఎక్కడ వున్నా వెంటనే యింటికి తిరిగి రావలసినది.''

* * *

ఈ ప్రకటన చదవడానికి— ఈలోకంలో న్యాయం ఉంటే కదా ?!

ఘాటోక్తుని డైరీ

పిచ్చి కోరిక !

ఆగ్రా యస్. యన్. మెడికల్ కాలేజి సైకియాట్రిక్ విభాగంకు చెందిన డాక్టర్ బి. యస్. యాదవ్ మానవ మేధస్సును గురించి మాట్లాడుతూ ఎంతటి పిచ్చివానికయినా "కామం, కామేచ్ఛ, కామకళ" వీట్లలో మాత్రం పిచ్చి లేదన్నారట. వీరిలో కామేచ్ఛ, కామదాహం వుండనే వుంటుందని, కొన్ని సందర్భాల్లో వీరికి కోర్కె మామూలు మనిషిలో కన్నా ఎక్కువగానే వుంటుందని కూడా అన్నారట — హోంయా! బివేరావ్ ఇన్సేన్స్ !

అంతా రాజకీయమే !

తమిళనాడులో ఆలనాడు ద్రవిడ కజగం అనే పార్టీని స్థాపించిన ఇ. వి. రామసామి తనలక్ష్యాన్ని జీవితకాలమంతా దేవుడు లేడోచ్ అని చాటుతూనే గడిపారు. ఆయన పార్టీలోంచి వేరుపడి అన్నాదురై డి. యం. కె. పార్టీ స్థాపిస్తే అందులోంచి వేరుపడిన నటుడు యం. జి. ఆర్. అన్నా డి. యం. కె. అని తన పార్టీని అన్నాదురైకి నైవేద్యం పెట్టి తారాపథం నుంచి రాజకీయ పథానికి ఎగిరి గంతేశాడు. ఈ పార్టీ రాజకీయపరమైనా డి. కె. పార్టీ మాత్రం "దేవుడు లేడు. వున్నాడనేవాడు మూర్ఖుడు" అని వో నోటితో చాటుతూ "దేవాలయాలలో బ్రాహ్మలు పూజారులుగా వుండనేల ! సూద్రులు, మాల, మాదిగలూ, హరిజనులూ వుండరాదా" అనే ద్వంద్వ విరుద్ధమైన ప్రచారాలు చేస్తున్నారు. డి కె. పార్టీ నిర్మాత కొన్నేళ్ళక్రితం సేలంలో వినాయకుని విగ్రహానికి చెప్పుల మాల వేసి వూరేగించి తనలో తానే సంతోషించారు. ఆ తరువాత నరకాసురుని విగ్రహంచేసి అంతా దీపావళినాడు తగులబెట్టే నరకాసురుడు మా వాడని చెప్పి మేము రామకృష్ణులను తగులబెట్తామని బొమ్మలు చేయించి తగుల బెట్టి, ఆనందంతో చిందులు వేశారు. దేవుడే లేడన్నవారు దేముని బొమ్మ చేయడం వూరేగించడం ఏమిటో అర్చకులుగా హరిజనులు వుండరాదా అనడమేమిటో ఆ పార్టీ కయినా కనీసం అర్థమయితే బాగుణ్ణు — వోం తత్‌సత్ !

జైలు గదిలో నగ్న చిత్రం !

యు. యస్. ఎ. లోకి వో జైళ్లలోని ఒక ఖయిదీ తనగదిలోతన భార్య నగ్న చిత్రాన్నిపెట్టుకున్నాడని, తీయమంటే తీయనన్నాడట. ఇది కోర్టులో కేసు వేస్తే జడ్జిగారు విచారించి, తన భార్య పోటో నగ్నంగా పెట్టుకోడాని కతనికిహక్కున్నది. ఎవరికైనా చెందిన స్త్రీ కానపుడు తన స్త్రీ పోటోను తన యిష్టారాజంగా పెట్టుకునే హక్కు ప్రతివ్యక్తికీ వుందనీ, అది సివిల్‌రైట్స్‌లో భాగమన్నీ అన్నారట.

నదిలో పడిన బస్సు !

జులై 14 వ తేదీ ఉదయం 44 మంది ప్రయాణికులను, ముగ్గురు బస్సు పనివారలనూ మోసుకు పోతూన్న హిమాచల్ రోడ్ ట్రాన్సు పోర్టువారి బస్సొకటి అత్యుత్సాహంగా సిమ్లానుంచి బాలాఖుడ్ వెళ్తూ కొండమీద గతి తప్పి నట్లు నదిలో పడడంవల్ల మొత్తం 43 మంది మునిగి చనిపోయారట.

కారణం తెలియని ఘాతుకం !

ఇడుక్కి మంగపారకు చెందిన పాతాన్ అనే ఆయన 18 వ తేదీనసొంత యింట్లోకూర్చుని, వున్నట్టుండి, వుగ్రుడై గొడ్డలి తీసుకుని తన ఏడేళ్లకూతురు స్వప్నను, 4ఏళ్ల నిమిషను నరికి చంపి, అడ్డొచ్చిన భార్యను తీవ్రంగా గాయపరచాడట. అతని యీ చర్యకు కారణం తెలియ లేదుట — అనకదే తెలుస్తుంది.

జీవితంపై రోత ! \


తమిళనాడుకు చెందిన కాలియపట్టు అనే గ్రామంలో వెళ్ళయ్యాన్ అనే అతడు తన భార్య కుప్పాయి వుండగా కుప్పాయి అనే మరో అమ్మాయితో రహస్య ప్రేమాయణం పెట్టుకుని హైరాణ పడేవాడట. వోరోజు వీ రిద్దరినీ రైలు కట్టమీద అతి వుల్లాస స్థితిలో చూసిన వెళ్ళయ్యాన్ నిజ భార్య కుప్పాయి ఆ కుప్పాయి కొప్పు పుచ్చుకుని నాలు గిచ్చుకుని "నా మొగుణ్ణి నా నుంచి దూరం చేశావు. నీ నల్లా యిరుప్పియాడీ" అని ఏడిచిందట. వెళ్లయ్యాన్ నిజ భార్యనే మందలించి చక్కాపోయేసరికి జీవితంమీద రోత పుట్టిన కుప్పాయి తన ముగ్గురు పిల్లలను అత్తగారికి వప్ప జెప్పి తాను వురేసుకు చనిపోయిందట.

శాకాహారు లెవరు ?

ఈ అధునాతన జీవిత వలయంలో మేం శాకాహారులమంటూ చంకలు గుద్దుకోడం చాలా కష్టతరమైనదనీ, జరుగదనిదీ కూడా అనీ విజ్ఞుల అభిప్రాయం. ఐస్ క్రీములలో, పంచదారలో, ఛీజులో, కేకులలో ఏదో రకమైన జంతు శరీర సంబంధ పదార్థం కలుస్తూ వున్నదట. ఇంతేగాక, మందుల లోనూ, మాత్రలలోనూ, క్యాప్సూల్స్‌లో కూడా కలుస్తూన్నదట—అందుకే ఎంత శాఖాహారి అయినా తెలిసో, తెలియకో తెలిసి తెలియకో ఏటికి ఏనుగు తలంత మాంసాహారం తింటాడని ఆర్యోక్తి!

స్కూలు పిల్లల్ని బలిగొన్న పిడుగు !

రాయపూర్ దర్గ్‌కు 50 కిలో మీటర్ల దూరంలోని పెంద్రావన్ అనే వూరిలో వో స్కూలుమీద పిడుగు పడడంవల్ల (17 వ తేదీ) ఆ స్కూలు కట్టడం కూలి, అయిదుగురు చిన్న పిల్లలు అక్కడికక్కడే చనిపోయారట. పదిహేనుమందికిపైగా తీవ్రంగా గాయపడ్డారట.



ఫాలాక్షుని డైరీ

నీటికోసం చూస్తే జైలు ప్రాప్తి!

వందవాసికి చెందిన తెల్లూరు అనే వూరిలో వో ఆసామి తన పొలంలోనినూతిలో నీరు అందరూ వాడుకుంటున్నారని, వారి నరి కట్టడానికి నూతిలోకి కరెంటు పెట్టాడట. ఈ సంగతి తెలీని వో వ్యక్తి ఆ నూతిలో స్నానం చేయడానికి పుట్ట గోచీ పెట్టుకుని, ఎగిరి గంతేసి శంభో శంకరా అనుకునే లోగానే నీటిలో పడి, ఆ కరెంటు షాకు తిని చనిపోయాడట. న్యాయమూర్తి ఆ నూతి సొంతదారుని జైలు కస్టడీకి తీసుకోమని ఉత్తరు విచ్చారట.

ఫైనుకి వ ాడింతలైన ఫీజు!

స్వీడను నుంచి ట్రివేండ్రంకు విమానంలో వచ్చి దిగిన మేరియా రిచర్డ్సు అనే ఆమె లగేజిలో 318 గ్రాముల గంజాయి దొరికినందువల్ల కస్టమ్స్ శాఖ ఆమెను నిలేశారట. ఈ సంబంధంగా ఆమె వో లాయర్ని ఏర్పాటు చేసుకుని, అతని ఫీజు వెయ్యి అయిదొందలూ యిచ్చాక, కోర్టులో డిపాజిట్ చేయడానికి మరో మూడు వేలు కావాలనా లాయరు తీసుకున్నారట. తీరా మోసి కేసులో ఆమెకు వెయ్యి రూపాయలు ఫైను పడ్డాక డిపాజిటు మూడు వేలూ యివ్వమంటే ఆ లాయరు ముఖం చాటేశాడట. కోర్టులో విచారిస్తే అలాటి మొత్తం ఏదీ డిపాజిట్ చేయబడ లేదన్నారట. దాంతో ఆమెకు తిక్కరేగి కేరళ ముఖ్యమంత్రికి యీ విషయం విన్నవించుకుని విదేశంనుంచి వచ్చిన తన నీ విధంగా ఆ లాయరు మోసగించాడని చెప్పి, ఆ మూడు వేలూ తనకు వచ్చేలాచేసి "ఇంకా నేను కన్నీరు కార్చి కార్చి నమసిపోయే ముందే నన్ను మా దేశం వెళ్ళడానికి సహాయం చేయండి" అన్నదట. ఈ కేసు ఫిబ్రవరిలో ఆరంభమయినదట. ఆమె అప్పట్నుంచీ ట్రివేండ్రంలో హోటల్లో వుంటోందట.


ప్రాణం తీసిన పసరు!

మెట్టూరుకు చెందిన పొన్నగరంలోని ఆర్ముగం అనే అతని భార్య చిన్నమ్మ కడుపు నొప్పి తన నొదలక, దాన్నొదిలించుకునే మార్గమూ లేక దాంతో వేగనూ లేక ఎవరేం చెప్పినా ఆ వైద్యం చేసి, చివరికి పచ్చటి ఏ ఆకు పసరైనా తాగచ్చని ఎవరో చెప్పిన మాట విని గబ గబ కొన్ని పచ్చటి ఆకులు నూరి పసరు తాగేసిందట. అందులో కొన్ని విషపు ఆకులు కలిసినందువల్ల వాంతులు చేసుకుని, వైద్య సహాయం అందేలోపునే చనిపోయిందట.

ఎవా పిచ్చి వారికి ఆనందం!

మానవులలో ఏకజాతి వారి కలయికను పిచ్చిగా విజ్ఞానం జమకట్టరాదనీ, కామప్రవృత్తిలో అదో విభాగంగా భావించాలనీ డేనిష్ ప్రభుత్వం అధికార ప్రకటనచేస్తూ తమ రాజ్యంలోకల సుమారు 5 లక్షల హోమో సెక్సువల్స్‌కు స్వేచ్ఛ నిచ్చిందట.

నూతన వివాహితులకు పాతకాలపు ఆయిల్-బౌండ్ డిస్టెంపరా?



బ్రిటిష్ పెయింట్స్ వైనల్ తెచ్చుకోండి మీ ఇంటి గోడల చేత ఆశీర్వాదాలు పలికించండి

కుటుంబంలో ఒక కొత్త
పెళ్లికూతురు, నూతన
సంవత్సరం, ఒక నూతన గృహములో—
మీరు క్రొత్తవిగా జరిపించనున్న తరుణంలో పాత సొగసులో వున్న
ఆయిల్ బౌండ్ డిస్టెంపర్ మీకు యిక అవసరం లేదు అనుకుంటారు కదా!
మీ గోడలకు వైనల్‌తో అందాన్ని యివ్వండి—ఆకర్షణీయమైన
అందాలతో తొణికిసలాడే వాటిని చూసి ఆనందించండి!
వైనల్ మీ గోడలకు నున్నటి ఫినిష్ ఇస్తుంది, ఖరీదైనవిగా
కన్పించేలా చేస్తుంది—మును పెన్నడూ లేనంతగా!
వైనల్ వల్ల మరెన్నో ప్రత్యక్ష ప్రయోజనాలు కూడా—
ఏ ఆయిల్-బౌండ్ డిస్టెంపరూ పోటీ పడలేనివి!
ఇవన్నీ అదనపు ఖర్చేమీ లేకుండానే



వైనల్‌ని ఏ ఆయిల్-బౌండ్ డిస్టెంపర్‌తోనైనా పోల్చి చూడండి.
ప్రతి విషయంలోనూ అతి శ్రేష్ఠమైనది వైనల్.

	వైనల్	ఆయిల్-బౌండ్ డిస్టెంపర్
ఫినిష్	చక్కటి, మెత్తటి	[illegible]
ఆరడానికి పట్టే సమయం	4 గంటలు	12 గంటలు
వాసన	ఇంపైనది	భరించలేనిది
కడుక్కోవేందుకు	ఎంతో వీలైనది	వీలుగా వుండదు
రంగు నిలిచి వుండటం	దివ్యం	నిలవాలేదు
మన్నిక	ఎక్కువ	తక్కువ
వెద్యుతం	—భేదం లేదు—	

...అన్నిటికీ మించిన విషయం, 5 కిలోల ఆయిల్-బౌండ్ డిస్టెంపర్ కావలసినచోట్లకి, కేవలం 2 లీటర్ల వైనల్ చాలు!

బ్రిటిష్ పెయింట్స్ వైనల్

ఆనందప్రదమైన తరుణంలో విశిష్టమైన పెయింట్

LINTAS(C)/VNL/68/2317 TL

చెమటతో చెలగాటం

ప్రతికంటి కృష్ణారెడ్డి



ఆమె కూర్చొని ఉంది !

ఇంటి ముందర వరండాలో— అందమైన సోఫాలో !!

కుడికాలిని మడిచి సోఫా మీద పెట్టింది. మదిగిన మోకాలి మీద కుడిచేతిని బార సాచింది. ముంజేతిలో రెండు రాళ్ళ గాజుల మధ్య ఆరు బంగారు గాజులు. కిటికీ నుండి చొచ్చుకొని వచ్చిన సూర్యరశ్మి సోకి మిలమిల మెరుస్తున్నాయి — కలిగినవాడి కన్నుల్లో కాంతిలా !

ఆమె కుడికాలి, కుడిచేతి వైభోగం అట్లావుంటే—ఎడమకాలు, ఎడమచేయి మా కెదురేమంటున్నాయి !

ఎడమకాలిని నిర్లక్ష్యంగా నేలమీదికి ఊనింది.

నా గుండె బాధగా మూలిగింది.

ఎడమచేతిని సోఫా మీద వాలేసింది.

నా నెత్తిమీదనే చేయి పెట్టినట్లనిపించింది.

ఆమె అట్లా కూర్చుని ఉంటే—

ఆమె చూపులు మిల మిలా మెరుస్తున్నాయి ఆత్మస్థైర్యంతో—

ఆమె పెదవులు వంపులుతిరిగి కెంపులు చూస్తున్నాయి చిరునవ్వును చేర్చి పెట్టడంతో !

ఆమె మెడ బిర్రు తన్నింది అహాన్ని అదిమి పట్టడంతో !

ఆమెకు నే నెదురుగా కూర్చుని వుంటే —నా నెత్తి కెక్కినంత తృప్తిగా వుంది.

ఆమె కూర్చున్న వరండా అటు అరడుగులు, ఇటు పన్నెండడుగులు తూర్పు పడమరలుగా వ్యాపించి ఉంది. ఆ యింటికి తూర్పు దిశలో అయిదారడుగుల వెడల్పు సందు. ఉత్తర దక్షిణానికి ఉంది. ఈ సందూ వరండాలు కలిసే చోటనే ఆ యింటి మిద్దె మెట్లు. ఆ మెట్లకింద ఒక అందాల బోను. ఆ బోనులో ఒక బొచ్చుకుక్క కట్టివేసిన గొలుసును పట్టి లాగుతూ, కసికసిగా కొరుకుతూ, 'కుయ్యో ! కయ్యో!' అని అరుస్తూ ఉంది. దానికి వనగూడిన అమరికలు గమనిస్తూ ఉంటే—దాని ముందు యింట్లో తొట్టి బిడ్డ దిగతుడుపు — అనిపిస్తూ ఉంది.

అయినా ఎందుకో అది గుక్కతిప్పకోకుండా అరుస్తూనే ఉంది !

ఇంట్లో ఒకరిద్దరు చిన్నపిల్లలు: దీనికి శ్రుతి కలుపుతున్నారు.

ఇంటి ముందర బాట మీద దూసుక పోతున్న ఒక స్కూటర్ — చెవులు చిల్లులు పడేటట్లు గీపెట్టింది. కొసురుగా ఓ రిక్షా వాడు 'డంగ్ ! డంగ్!' మని గంట కొడుతున్నాడు.

ఆమె ఆలోచనలకి అంతరాయం కలిగినట్లుంది.

"అబ్బబ్బబ్బ!... ఏం విరంపో! ... పాడురంపు!! రగలబడి పోతూంది. ఈ కొంపలో వుండకుండా ఎక్కడికైనా పారి పోదామనిపిస్తూ ఉంది"

ఆమె విసుక్కొనింది !

ఆ విసుగును బొచ్చుకుక్క కూడా పసిగట్టినట్లుంది. అరవడం మాని ఆమెవైపే 'బిక్కు బిక్కు' మని చూస్తూ ఉంది. బొచ్చుకుక్క భయపడేసరికి పాలు త్రాగే పసిపిల్లలు కూడా రాగాల్ని దిగమింగినట్లుంది.

ఆ వరండాలో ఒక్కింత ప్రశాంతత నెలకొనింది

కదలకుండా మెదలకుండా కన్నార్పకుండా చూస్తూ నే నామెకు ఎదురుగా కూర్చుని ఉన్నాను వరండాలో వయ్యారాలు పోతున్న వాతావరణం గుండెల్ని తాకడంలేదు. అయితే ఆమె కూర్చున్న తీరు మాత్రం గుండెల్ని తొలుస్తూ ఉంది.

"ఎంతలో ఎంత మార్పు ?"

గుండెల్ని తొలుస్తున్న మార్పు, గొంతు దాటి బయట పడలేదు.

అంతలో ఓ గుంపు ఆ యింటి ముందు నిలబడింది.

ఒకడికి తల మాసింది. మరొకడికి తలా మొలా రెండూ మాసినాయి. ఒకడికి కండ్లు గుంతలు పడినాయి. ఇంకొక్కడికి కడుపే గుంత పడింది. ఒకడికి తొడుక్కొన్న చొక్కాలో బొక్కలున్నాయి. మరొక్కడికి కట్టుకొన్న పంచెలో మాసికలున్నాయి.

దరిద్రానికి రకరకాలైన ఆకృతులిచ్చి అన్నింటినీ ఒక గుది కట్టినట్లనిపిస్తుంది ఆ గుంపును గమనిస్తే !—

ఆ గుంపు ప్రజలు. ఆమె వాళ్ళ ప్రతినిధి !

ప్రజలు ప్రజా ప్రతినిధికి వంగి నమస్కరించినారు.

ఆమె తల పంకించింది.

ఆ పంకింపులో దర్పము, దర్జా, ఆ వరండాలో కైవారం చేసి కడకు సుడిగాలిలా నన్ను చుట్టుముట్టినాయి. అందులో చిక్కుకొని తికమక పడుతున్నాను.

ఆ గుంపులో ఒక నడితరం మనిషి. గడ్డా గుసురు కాసంత సుద్దంగా వుంది. నోట్లో నాలుక కూడా ఉన్నట్లుంది. అయితే నాలుకను కట్టిపెట్టుకొని సందేహిస్తూ ఆ గుంపు వంక అటు యిటు

ఓ నిజం

మనిషి
నిస్సహాయతతో
ఆడుకుంటుంది
రాజకీయం—
మనసు
దౌర్బల్యాన్ని
వాడుకుంటుంది
సినిమా;
సినిమా
రాజకీయానికి
కార్బన్ కాపీ -
రాజకీయం
సినిమాకు
సరికొత్తకాపీ.

ఇదీ నిజమే

రోజుకో పార్టీ మార్చే
రాజకీయ నాయకుడికి
నటన 'అవసరం'—
పూటకో వేషం వేసే
సినిమా నటుడికి
రాజకీయం 'అవకాశం';
అవసర వాదం
మన్నింపుకు తగినది—
అవకాశ వాదం
విశ్వసింప తగనిది.

- పరాగిత్

చూస్తున్నాడు 'అదేం పెట్టుకోవద్దు' అన్నట్లుగా కొందరు తలలాడించి, మరి కొందరు కనుబొమ లెగురవేసి అతన్ని పురికొల్పుతున్నారు.

నీళ్లు నములుతూ అతడు ముందుకు వచ్చినాడు.

రెండు చేతులో పట్టుకొన్న చేతినంచిని ఒక చేతికి మార్చుకొన్నాడు. ఇంకొకచేత్తో రెండు మూడు రకాల బిస్కెట్టు ప్యాకెట్లు, నాలుగైదు రకాల పండ్లు, ఆ సంచిలోనుండి తీసి వరండాలోని టీపాయ్‌మీద కూటికుండను పెట్టినంత జాగ్రత్తగా పెట్టినాడు.

ఆమె గమనిస్తూనే ఉంది.

అవి పండ్లు, బిస్కెట్లు అని తెలుస్తూనే ఉంది.

అయినా ఆమె కనుబొమ ముడిచి 'ఏఁవిటిదంతా ?' అని కసిరింది.

'నోట్లో నాలుక' మెలికలు తిరిగి పోయింది.

అయినా రెప్పపాట్లో తమాయించు కొనింది.

"మా తృప్తికమ్మా !" అనింది.

ఆ మాటతో ఆమె తృప్తిపడినట్లు తోచింది.

'నోట్లో నాలుక' సర్దుకొనింది.

"వొచ్చినోళ్లల్లో వాళ్లో సేతులు పెట్టుకోని కూచ్చునే ఎదవెవడూ లేడమ్మా ఇూడ. పొద్దు గూట్లో పడేదాక రెక్కలు ముక్కల్జేసు కుంటా వుండాం. అందుకే ఈవదరమాన మూడుపూట్లకొక పూటయినా అంత తిన గలగతా వుండాం అడ్డంగా — జానెడో మూరడో గుడ్డపేలిక దొరకతా వుంది గాబట్టే మానాని కెరవకుండా తిరగతా వుండాం. కానీ తలదాసుకునేదానికే కాసింత సోట్లేదు. సెట్ల సేవలకింద విన్నాళ్లని బతకమంటారు మీరే సెప్పండి."

"ఆయితే నన్నిప్పుడేం చెయ్యమంటారు? నాకేవయినా ఎకరాలకొద్దీ పట్టాభూవు లుండాయనుకొంటున్నారా తలాకాస్త పంచ డానికి !"

ఆమె మాటల్లో అసహనం ఓరగంటి చూపుగా నా మీదికి పారింది.

నోట్లో నాలుక ఒక మూలకు నక్కింది."

ఆమెవైపు, ఆ గుంపు వైపు మార్చి మార్చి చూస్తూ బొచ్చుకుక్కకూడా గొప్పగా

చెమటతో చెలగాటం

అరిచింది — అమ్మగారిని విసిగించకుండా వెళ్లండన్నట్లుగా.

ఆ గుంపు గుటకలు మ్రింగుతూ నిల బడింది.

'నోట్లో నాలుక' ధైర్యం చేసింది.

"సచ్చి మీ కడుపున పుట్టావమ్మా! మాకేవీ మిద్దెలొద్దు, మేళ్లొద్దు. తలా జానెడు గుడిసేసుకుంటే సాలు, కష్టవంటే తెలిసినోళ్లం మీ కష్టం పెట్టుకోవు లేమ్మా !"

విననట్లుగానే ఆమె ప్రతి మాటను చాలా జాగ్రత్తగా వినింది. ఆ కడపటి మాట చెవుల్లో పడినప్పుడు మాత్రం ముఖంలో కళలే మారినాయి. ఒక్కసారిగా దృష్టిని 'నోట్లో నాలుక' వైపు మరల్చింది.

"చూడయ్యా! కష్టమంటే మీకేకాదు తెలిసింది. నాక్కూడా తెలుసు నేనేవీ ఆకాశం నుండి అమాంతం ఊడి పడలేదు. మీ మాదిర నేనూ మామూలు మనిషినే!— నేను చెపుతున్నానుకదా? ఈనాటి నుండి మీ బాధలన్నీ నా బాధలనుకోండి మీరేం పెద్ద పెద్ద బంగళాలు కావాలంటున్నారా? లేదే!— గుడిసె వేసుకోవడానికి కాసంత జాగా. ఒక మినిష్టరింట్లో బాత్‌రూమంత జాగా ఆ మాత్రం సమకూర్చడం ప్రభుత్వం బాధ్యత. ఎట్లా యివ్వరో నేచూస్తాను లేదంటే మీ అందరి తరఫున నేను నిరాహారదీక్షచేస్తాను."

ఆ గుంపు ఆనందంతో ఉక్కిరిబిక్కిరై పోతూ ఉంది.

"రెక్కాడితేగాని డొక్కాడని బతుకులు మీవి. పనిపాట చెరుచుకోని అందరూయిట్లా వస్తే ఎట్లా! రావలసిన పనేలేదు. మీఅందరి తరపున యిదో యితనిని పంపండి చాలు. అదిగూడా అప్పుడప్పుడు జ్ఞాపకం చేయ డానికే!"

మాటల్ని మాత్రం అందర్నీ ఉద్దేశించి అంటున్నట్లున్నా— చూపులు మాత్రం నోట్లో నాలుకవైపు నిలిపింది.

'నోట్లో నాలుక' ఎగిరెగిరి పడింది.

"అంతేగదా మరి? అమ్మగారికిదొకసే పనా? ఎన్ని పన్లూ ఏంకతా?"—తగినట్లుగా తాళంవేస్తూ ఉంది— 'నోట్లో నాలుక.'

ఆమెలో లౌక్యం దర్జాగా లేచింది. నిటారుగా నిలబడి దిక్కులు కలయచూచింది. హుందాగా నామందుకు నడిచింది "నువ్వా ఉన్నావ్? ఎందుకూ? చూచి నేర్చుకో!" అని మూతి మూతి పొడిచింది.

తట్టుకోలేక తల వంచుకొన్నాను

తావు దొరికినట్లు, ఆ తావులో తల కొక్క గుడిసె వేసుకొన్నట్లు, ఆ గుడిసెలో పిల్లాజెల్లాతో చల్లగా బ్రతికినట్టు ఆ గుంపు సంబరపడిపోయింది. వంగివంగి నమస్కారాలు చేసింది.

ఆమె చిరునవ్వు నవ్వింది.

ఆ చిరునవ్వును తలకెత్తి ఆ గుంపు తరలిపోయింది.

ఆ గుంపు తరువాత మరికొంతమంది ఆ కొంతమంది తరువాత ఎవ్వరో ఒక్కరు ఆ ఒక్కరి తరువాత మరొకయిద్దరు ముగ్గురుగా వస్తూనే వున్నారు

వచ్చిన వాళ్ళందరు ఆమెకు నమస్కరిస్తూనే ఉన్నారు.

కొందరు నమస్కరిస్తే ఆమె తల వంకిస్తూ ఉంది

మరి కొందరికి కలుపలేక చేతులు కలుపుతూ ఉంది.

కొందరు కంట పడేసరికి లేచినట్లు లేచి మరలా అట్లానే సర్దుకొని కూర్చొంటూ ఉంది

మరి కొందరు వస్తే లేచి నిలబడి సాదరంగా ఆహ్వానిస్తూ ఉంది.

ఉదయాన ఆరేడు గంటల మధ్య నే నక్కడికి వెళ్ళినాను నేను వచ్చానని తెలిసి ఆమె వరండాలోనికి వచ్చింది. వచ్చి నన్ను చూస్తూ సోఫాలో కూర్చొనింది ఆమె సోఫాలో కూర్చొనిందని నేను ఆమెకు ఎదురుగా కూర్చున్నాను. అప్పుడు ఆరంభ మయింది ఈ కొలువు !

ఆమె ఆ సోఫాలో కొలువుదీరి అష్టావధానం చేసినట్టుగా, అటు వస్తున్నవాళ్లతో యిటు యింట్లో వాళ్లతో, మధ్య మధ్య ఫోనులో— సమస్యలు... సంప్రదింపులు... పరిష్కారాలు చేస్తూనే ఉంది.

నేను ఎదురుగా కూర్చునే ఉన్నాను.

ఆమె ఏ మాత్రం నన్ను గురించి పట్టించుకోవడమే లేదు. ఇంచుమించు నేనూ అంతే!— అయితే ఆమె కూర్చున్నతీరే నన్ను ఏడెనిమిదేళ్ళ వెనక్కులాక్కొనిపోయింది! అప్పుడు—

అప్పుడు కూడా ఒకరికెదురుగా ఒకరు

కూర్చునేవాళ్ళం. అయితే యిక్కడ కాదు. నా ఫ్యాక్టరీ ఆఫీసులో!—

అప్పుడు నాకొక చిన్న ఫ్యాక్టరీ ఉండేది. ఆ ఫ్యాక్టరీలో ఒక నలుగురైదుగురు పనిచేసే వాళ్ళు. రంచనుగా ఎనిమిది గంటలకే ఫ్యాక్టరీ తలుపులు తీసేవాడిని— పనివేళన పట్టింపుతో కాదు. ఆమె వచ్చి బయట నిలబడి చూస్తుందే! అని. తలుపులు తీయడమే తరువాయి మవ్వు ముందా? నేను ముందా? అన్నట్టుగా యిద్దరం ఆఫీసులో జొరబడే వాళ్ళం. అప్పటికి పనివాళ్ళు రాకుండా వుంటే ఆఫీసును శుభ్రంచేసే పని కూడా మాకే తగిలేది. ఒకరు చెత్త ఊడిస్తే యింకొకరు కుర్చీలు, టేబిలు శుభ్రం చేసేవాళ్ళం. ఆ తరువాత ఒకరికెదురుగా ఒకరు కూర్చునే వాళ్ళం!

అట్లా కూర్చుంటే—

ఎవరి కెదురుగా ఎవరు కూర్చున్నారు అన్న భావన ఉండేది కాదు.

ఎంతసేపు కూర్చున్నామో? తెలిసేది కాదు.

అసలు కాలం ఎట్లా గడిచిపోయేదో గుర్తుండేది లేదు.

ఇట్లా ఒక్క దినమా? రెండు దినాలా??

చూస్తూ చూస్తూ వుండగానే ఏడెనిమిది సంవత్సరాలు దొరలి పోయాయి. ఈ యేడెనిమిది సంవత్సరాల్లో—

సాయంకాలం ఆరు గంటలకు అర్ధగంట అటో యిటోగా ఫ్యాక్టరీ మూస్తే ఆమె లేచి వెళ్ళిపోయేది. ఆమె వెళ్ళిన గంటసేపటికి పది నిముషాలు అటో యిటోగా ఆమెను వెతుక్కుంటూ నేను వెళ్ళేవాడిని. అప్పటికే ఆమె నా కోసం ఎదురు చూస్తూ కూర్చుని ఉండేది. వరండాలో కాదు. వరండాలో అప్పుడు సోఫాకూడా లేదు. ఆ యింటి ప్రక్కన బీడు. ఆ బీడులో ఎవరో కట్టి వదలిన కడగాలుపై కూర్చుని ఉండేది. ఆ కడగాలుపై యిద్దరూ కూర్చునే వాళ్ళం. ఎదురెదురుగా కాదు— ప్రక్క ప్రక్కన!—

పరిసరాలతో పట్టింపు లేకుండా, పది మందీ ఆ దారిలో వస్తూ పోతూన్నారన్న స్పృహలేకుండా అర్ధరాత్రి వరకు కూర్చుని ఆలోచించేవాళ్ళం. చర్చించుకునేవాళ్ళం. ఆ కడగాల్లో బ్రతుకులు ఆగిపోకూడదని ఆశలు పెంచుకొనేవాళ్ళం!

ఆ రోజుల్లో బ్రతుకును గురించి ఎంత ఆందోళన? మరెంత ఆవేదన?

ఈ విధంగా కలిసి జీవించిన జీవితంలో ఆమె కూర్చున్న తీరు యింకా నాకు కన్నులకు కట్టినట్లు కన్పిస్తూనే ఉంది.

ఆమె ఆ రోజుల్లో కూర్చుండే వినయ విధేయతలు కొట్టొచ్చినట్లు కనుపించేవి.

ఆ మాట తీరులో మట్టూ మర్యాదలు ఉట్టిపడేవి.

ఆ కన్నుల్లో అమాయకత 'అయ్యో! పాపం!' అనిపించేది.

ఏ మగవాడైనా ఆఫీసులో అడుగు పెడితే ఆమె నిజంగా భారత స్త్రీ అనిపించేది.

ఆమేనా ఈమె?

ఆలోచిస్తున్నాను. ఆత్మీయతకు అవసరానికి ఉన్న వ్యత్యాసం అచ్చుగుద్దినట్లగుపిస్తూంటే— గమనిస్తున్నాను.

కనుపిస్తున్నా కనుపించనట్లు నటించడం ఆత్మవంచన. ఆత్మను వంచించుకోవలసిన అవసరం నాకు లేదు. అందుకే లేవడానికి ప్రయత్నిస్తున్నాను.

"ఇలా రారా బుజ్జీ!"— ఆప్యాయంగా పిలుస్తూ వుంది ఆమె.

ఆ పిలుపు చెవిని పడడంతో అటువైపు తిరిగి చూచినాను. అల్లంత దవ్వులో ఓ గండుపిల్లి. 'మ్యావ్! మ్యావ్!' అని అరుస్తూ ఉంది. ఆమె బ్రతిమాలుతున్నా అది రాకుండా మారాం చేస్తూనే ఉంది.

"నా బుజ్జిగదూ? నా బంగారుగాదూ? పిలుస్తూంటే రావాలి!"

ఆమె మందలింపును మిళితంచేసి మాటల్ని సాగదీస్తూ ఉంది.

"నిన్నెన్నుకొన్నవాళ్ళే నీకు భయపడు తున్నారు. నీవు వచ్చెన్నుకొన్నావు. పెంచుకొంటున్నావు.మరి నేనెందుకుభయపడాలి?'—

అన్నట్లుగా అది అడుగు అటూ యిటూ కదపకుండానిలబడి తీక్షణంగాచూస్తూ ఉంది.

"నీకెంత దిమాకే నా చిట్టితల్లీ!" అని అంటూ ఆమె పైకి లేచింది.

పైకి లేవబోతున్న నేను అట్లానే కుర్చీలో చతికిల పడినాను.


ఆమె లేచింది. రెండడుగులు ముందుకు వేసి ఆ పిల్లిని జవురుకొనింది. వచ్చి యధాస్థానంలో కూర్చుని పిల్లిని ఒడిలో కూర్చో బెట్టుకొనింది. అందల మెక్కినంత తృప్తిగా ఆ పిల్లి నన్ను గర్వంగా చూస్తూ ఉంది.

పిల్లికి జరిగిన మర్యాదల్ని కుక్క భరించలేకపోయింది.

అది— ఎవరో దానబ్బగంటుతిన్నట్లుగా 'కుయ్యో! కయ్యో!' అని అరుస్తూ ఉంది.

"ఒరే బాబూ! ఎవర్రా లోపల?...టామీ అరుస్తూ ఉంది. ఏం కావాలో చూడు."

ఆమె ఆజ్ఞలు జారీ చేసింది. అయినా ఆ బొమ్మకుక్క తృప్తి పడలేదు. కొంపలు మునిగినట్లు అరుస్తూనే ఉంది.



"టామీ! ఊరుకో!- చెప్పాను కదా?... వస్తారూరుకో''!

ఆమె హెచ్చరిస్తూ ఉంది. ఆ కుక్క స్థాయి హెచ్చిస్తూ ఉంది.

కుక్క అరుస్తూంటే పిల్లికి హుషారెక్కినట్లయింది. అది కూడా శక్తివంచన లేకుండా పోటీ పడుతూ ఉంది ఇద్దరు అభ్యర్థుల మధ్య ఎన్నికల ప్రచారం పోటీలాగా ఆరంపు కొనసాగుతూనే ఉంది.

ఆమె టీపాయ్‌మీద ఒక బిస్కట్‌ప్యాకెట్టు నందుకొనింది. విప్పి ఒక బిస్కెట్‌ను చేతికి తీసుకొనింది. అరుస్తున్న పిల్లిని ఊరడించడానికి ప్రయత్నించింది. ఆ పిల్లి బిస్కెట్‌ను వాసన చూచినట్లు చూచి ఒక్క పెట్టు పెట్టింది ఎడమకాలితో!- బిస్కెట్ ముక్కలు ముక్కలై వరండా అంతా చెదరి పడింది.

చెల్లాచెదరైన బిస్కట్ వైపు చేదుగా చూస్తున్నాను. చూస్తూ ఆలోచిస్తున్నాను. పాపం! ఆ దరిద్రపు గుంపుకేం తెలుసు?- తమ బిడ్డలు కనీసం చూడ మోచని బిస్కెట్లు కలవారి యిండ్లల్లో పిల్లులకు కూడా రుచించవని!- ఆ మాత్రం బిస్కెట్లును వాళ్ళ పిల్లల చేతుల్లో పెట్టి వుంటే—ఆకాశంలో చందమామను అరచేతిలో పెట్టినంతగా ఆనంద పడేవాళ్ళేమో?

ఆ యింట్లో పనిపిల్ల ఎప్పుడు గమనించిందోయేమో? వరండాలో చెదరి పడిన బిస్కెట్టు ముక్కల్ని అతి జాగ్రత్తగా ఊడ్చి చేటకెత్తుతూ ఉంది.

ముక్కలయిన నా గుండెనే చేటకెత్తుతున్నట్లనిపించింది.

ఆమె పిల్లిని సముదాయిస్తూ ఉంది.

అయిదునిముషాలకు ముందు ఆమె జారీ చేసిన ఆజ్ఞ అప్పుడు పాటింపబడుతూ ఉంది. ఓ కుర్రవాడు 'టామీ'కి పాలు త్రాగించడానికి యత్నిస్తున్నాడు. అది ఒక రాగాన చెప్పిన మాట వినడంలేదు. ఎడమచేత్తో మూతిమీద పడుతున్న వెంట్రుకల్ని వెనక్కు లోసుకుంటూ, కుడిచేత్తో ఆ కుక్క బొచ్చు నిమురుతూ, పాలు త్రాగమని బుజ్జగిస్తున్నాడు. అది కన్నెత్తి పాలున్న పళ్ళెం వైపు చూడకుండా- ముంగాళ్లెత్తి ఆ కుర్రవాడి ఎదమీద గీకుతూ ఉంది.

"నా బుజ్జివి కదూ ? ... నా చిట్టివి కదూ ? ... పాలు తాగమ్మా !'' అని ఆ

చెమటతో చెలగాటం

కుర్రవాడు కుక్క మూతిలో మూతిపెట్టి బ్రతిమాలుతున్నాడు. అతడట్లా వంగి వుంటే అతని మెడలో బంగారు గొలుసు మిల మిల మెరుస్తూ వ్రేలాడుతూ ఉంది. ఆ కుక్క పాలు తాగడం మరచి ఆ గొలుసుతో ఆడుకొంటూ ఉంది. దానికేం తెలుసు ? — ఈ దేశంలో ఆ మాత్రం పాలు దొరకక ఎంతోమంది పసిపిల్లలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని !.

"అమ్మా ! అంత అన్నం బెట్టండి తల్లీ !''

"పొద్దు కన్నుల్లో పెట్టుకోనొచ్చినావు గదే పోరీ !''

పిల్లిని నిమురుతూ ఆమె మాటల్ని విసిరింది.

సరిహద్దులు

నా దేశానికి
మూడువైపులా కన్నీళ్లు— !
ఒక వైపు
గడ్డ కట్టిన ఆనంద బాష్పాలతో
దేశ ఔన్నత్యాన్ని చాటే
ఎత్తైన పర్వతాలు.

- 'ఉషస్విని'

"మొన్నట్నుండి పస్తు బడి సస్తుండానమ్మా !''

"ఒళ్లు దాచుకొనిట్లా వీధుల మింద పడితే ఏమవుతుందే ? దుక్కలాగుండావ్ ? ...నీకేం చేటుగాలేనా ? వచ్చి యింట్లో పనిచెయ్. తిండి పెడ్తాం !''

ప్రయత్నించి దృష్టిని వీధివైపు త్రిప్పినాను.

ఓ పది పన్నెండేండ్ల పాప. మునక్కాడలా సన్నగా వుంది. చేతిలో మట్టి మూకుడు ఖాళీగా వుంది. ఒంటి మింద చియ్య లేకపోయినా వస్తున్న వయస్సును దాచిపెట్టుకోవడానికి ఆ అమ్మాయి సూదీ దారానికి చాలా పని కల్పించినట్లుంది. ప్రాణం కన్నుల్లోనే వుంది.

"మా యమ్మకు జరవమ్మా ! వారం దినాల్నుండి వదలకుండా కాస్తా వుంది. తాతాగుంటకట్టమింద గుడిసిలో మూసిన కన్నట్లా తెరవకుండా పడుండాది. నేనే పెద్దదాన్ని. నా కన్నా సిన్నోళ్లు ముగ్గురుండారు !''

"ముగ్గురేనా ? యింకా ఒక ముగ్గుర్ని కనమని చెప్పరాదూ నీ యమ్మకు. దేశంలో జనాభా తగ్గిపోతావుండాదని తల్లడిల్లిపోతుండారే !''

"అమ్మకు వొళ్ళు బాగుంటే నాకీ గతి పట్టేది కాదమ్మా ! ... కూలీనాలీ చేసి మాకంత గెంజి పోసేది. నే నెప్పుడూ యిట్లా అడుక్కోవడానికి రాలేదమ్మా ! సూస్తే మారాజుల్లా వుండారు. సెయ్యెత్తి దణ్ణం పెడతాను. అంతన్నం పెట్టించడమ్మా !''

"పొద్దు పుట్టి పుట్టక ముందే వండి వార్చి మీ కోసం ఎదురు చూస్తున్నాం. ఉండమ్మా పెట్టమంటాను.'' పిల్లికి ముద్దు పెడుతూ ముద్దుగా పలికిందామె !

"ముగ్గురు కసుగంతులు. మూన్నాళ్ళయిందమ్మా మెతుకు మొకంచూసి.''

"ఏయ్ ! వాగుడుకాయీ ! నీ క్కాదూ చెప్పేది. పోపో !''

"సచ్చి మీ కడుపున పుట్తానమ్మా !''

"ఎందుకూ? యిద్దోయిట్లా అడక్కచ్చి సాకమనా ?''

చివుక్కుమనింది మనస్సు. గుండె గూటిలో బదుక్కున్న నిగ్రహానికి రెక్కలొచ్చినాయి. అది చెప్పకుండా చెందకుండా ఎగిరిపోయింది.

"అంత పెట్టి పంపరాదూ !''

చొరవచేసుకొన్నాను.

"ఓయబ్బో ! దయారసం మహాగా కారిపోతూందే ! అంతగా వుంటే వెంట పెట్టుకొని వెళ్ళి అంత గాకబోతే 'యింత' పెట్టి పంపండి. ఎవరు వద్దన్నారు ?''

ఆ 'యింత'కు చేతులతో రూపాన్నిస్తూ కులికిందామె.

కలుక్కుమనింది మనస్సు !

మారు మాట్లాడకుండా పైకి లేచినాను.

"రేయ్ ! డ్రైవర్ ! ఎంత చెప్పినా విన్నంటూ ఉంది. ఒక ముంతుడు నీళ్లు దెచ్చి దాని మొగాన క్కొటా !''

వరండా దాటి వంచిన తల ఎత్తకుండా నడుస్తున్న నాకు ఆ మాట చెవుల్లో పడేసరికి మరింత వాలిపోయింది తల !



అమృతాంజన్‌కే తెలుసు తల నొప్పి భాద

అసలు తల నొప్పి అంటేనే భరించలేని భాద. దాన్ని పోగొట్టుకోడానికి సులువైన మార్గము. కొంచెము అమృతాంజన్ తీసుకొని కణతల మీద బాగా గట్టిగా నిమిరి పట్టించండి. వెంటనే తల నొప్పి తగ్గిపోయి హాయిగా వుంటుంది.

అమృతాంజన్ ఇతర మందులువలెగాదు. అమృతాంజన్‌లో చేరివున్న శక్తివంతమైన 10 ఔషధాలు అమోఘంగా పని చేసి రాసిన చోట పై చర్యవల్ల అతి త్వరగా ఇట్టే నొప్పిని నివారిస్తుంది. ఏ అపాయం వుండదు. వికటించదు.

85 సంవత్సరాలకు పై బడిన ప్రసిద్ధి కల అమృతాంజన్ వొంటి నొప్పులకు, బెణుకులకు, జలుబులకు గొంతు నొప్పులకు కూడా చాలా అమోఘంగా పనిచేసి నివారిస్తుంది.

ఎప్పుడూ అమృతాంజన్ చేతికి అందుబాటుగా వుంచుకోటం మంచిది. ఎందుకంటే ఎప్పుడు అవసర మొస్తుందో చెప్పలేము.



అమృతాంజన్

శీఘ్రనివారిణి. నమ్మకమైనది. వికటింపనిది.

ఆ యింటిముందు నుండి కదల్లేక కదిలిన దీనాకృతి నన్ను వీడలా వెన్నాడుతూనే ఉంది.

నేను ముందుకే నడుస్తున్నాను. నా మనస్సు మళ్లీ నాలుగె దేండ్ల వెనక్కు వెళ్లింది.

ఆ రోజుల్లో ఒకానొకరోజు—

అలవాటుప్రకారం ఉదయం ఏనిమిది గంటలకే ఫ్యాక్టరీ తలుపు తీసినాను. నాతో పోటీపడినట్లుగా లోపల జొరబడడానికి ఆమె అక్కడలేదు. అదే ఆలోచిస్తూ ఆఫీసులో అడుగు పెట్టినాను. అట్లానే కాసేపు నిలబడినాను. అంతలో పనివాళ్ళు వచ్చినారు. ఆఫీసు శుభ్రపరచినారు. వాళ్ల వాళ్ల పనులు వాళ్ళు చేసుకొంటున్నారు అంతవరకు ఆమె రాని కారణాన్ని ఊహిస్తూ నేను కుర్చీలో కూలబడినాను. ఆ కొద్దిపాటి ఆలస్యాన్ని భరించలేని తల వాలిపోయింది !

ఆ విధంగా ఏంతోసేపు గడవలేదు.

మెడ నొప్పి పుట్టినట్లనిపించి తల పైకెత్తినాను.

ఎదురుగా ఆమె ! ఎప్పుడు వచ్చిందో వచ్చింది. మాటా మంతీ లేకుండా నిలబడింది. ఆమె వాలకం అవగాహన కాలేదు నవ్వుతూ నవ్విస్తూ సెలయేరులా తుళ్లుతూ తూలుతూ ఎదుటపడే మనిషి—మౌనంగా నిలబడింది కన్నీళ్ల నుప్రయత్నించి ఆపుకొంటున్నట్లుంది.

"ఎందుకట్లున్నావ్ ? యేంజరిగిందని?" ఆతురతగా అడిగినాను.

పరామర్శకు, ఆత్మీయతకు అవినాభావ సంబంధ మున్నట్లుంది.

ఆమె దుఃఖం కట్టలు తెంచుకొనింది.

"ఎందుకట్లా ఏడుస్తున్నారు ? అసలేం జరిగిందో చెప్పండి ?"

"నే నెందుకు బతకాలండీ ? ఎప్పుడో పోయిన పుణ్యాత్ముడు నన్ను కూడా తీసుకొని పొయ్యుంటే యే బాధా వుండేదిగాదు. కన్న బిడ్డల కింత తిండి పెట్టలేనిదాన్ని..."

"ఆఁ !"

"నిన్నటి నుండి పిల్లలు పస్తు !"

ఆ మాటలు చెవిని పడడంతో కడుపులో చ్చియ్యిబెట్టి దేవినట్లయింది.

"మరి నిన్ననే ఎందుకు చెప్పలేదు ?"

ఆమె వంచిన తల ఎత్తలేదు. పెదవి కదపలేదు. కన్నీటి బొట్లు మాత్రం ముత్యాల్లా నేల రాలుతున్నాయి. ఏంచేయాలో

తోచకుండా ఆలోచనలో పడినాను. అసలు ఆలోచనలో పడవలసిన అవసరంలేదు. ఆమె అవసరాన్ని ఆదోకోగలిగిన శక్తి అప్పట్లో నాకుంది. అయితే నా యింటిది ఖజానా తత్త్వం !

ప్రతిరోజా సాయంకాలానికి వందో రెండు వందలో చేతికి వస్తాయి. ఆ డబ్బు యిల్లు చేరిందంటే ఖజానాలో కట్టివేట్లే ! ఖజానాలో కట్టడం సులభం తీయాలంటేనే తొంభైతొమ్మిది నిబంధనలు. అందుకే ఆలోచిస్తున్నాను. అట్లా ఆలోచిస్తూ వుండగానే తపాలా బంట్రోతు వచ్చినాడు. ఉత్తరాలతో కలిపి ఒక రిజిష్టర్డ్ ఉత్తరాన్ని యిచ్చినాడు. విప్పి చూస్తే చెక్కు ! నాలుగు

రూపాలు

కాసుకు
రూపాలు రెండు
బొమ్మ
బొరుసు !
అదిచ్చే
వ్యత్యాసాలు
కూడా రెండే
ఉన్నోళ్లు
లేనోళ్లు ! !

— అమ్జద్

వందలకు చెక్కు ! — ఎదురు చూస్తున్న క్షణంలో ఎదురు చూడని డబ్బు చేతి కందింది. ఆ ఆనందమే వేరు !

ఉరుకులు పరుగులు మీద బ్యాంకుకు వెళ్లినాను. వెళ్లినంత త్వరగా తిరిగివచ్చినాను. ఆమె చేతిలో అందులో సగం డబ్బు పెట్టినాను ఆమె పల పలా కన్నీళ్లు కార్చింది అవి కన్నీళ్లు కావు...

ఆ రోజు...ఆ సమయంలో నిజంగా నా గుండెకు రెక్కలు వచ్చినాయి.

ఈ రోజు ఆ రెక్కలే తెగి ముక్కలు ముక్కలైనాయి.

నేను నోరు కదపకుండా లేచివచ్చివుంటే —ఈ ఆలోచనలకంత ఆస్కారమే ఉండేది కాదు. నడమంతరపు సిరి లక్షణాలే యివి అని సరిపెట్టుకొని వుండవచ్చు. కానీ —

'మూన్నాళ్లయింది మెతుకు కొరికి !' అని అంగలారుస్తున్న అభాగ్యురాలి తరపున వకాల్తా పుచ్చుకొనింది నేను. అంత పెట్టమని అడిగింది నేను. ఆమె సమాధానం చెప్పింది కూడా నాకే ! మహా గొప్పగా చెప్పింది.

అదే తీరులో —

ఆ రోజు 'బిడ్డలు పస్తు' అని అన్నపుడు —"నీ బిడ్డలకేం ? దుక్కల్లాగా వుండారే ? ఏందుకు పస్తుండాలి ? ఫ్యాక్టరీలో పని చెయ్యమనరాదా ?" అని నేను చెప్పలేక పోయాను. అది నా బలహీనత. అందుకే బాధలు పడుతున్నాను

ఆమె అనగలుగుతూ ఉంది.

కాబట్టే బాగుపడింది.

"అదీ ఒక బాగేనంటావా ?" — మనసు ఏదురు తిరిగింది.

"వాళ్లకేం తక్కువయిందని ?"

"మానవత ఒక్కటే"

"ఎట్లా ఈమాట అనగలుగుతున్నావ్ ?"

"వాళ్ళు పరులచెమటతో బతుకుతున్నారు కాబట్టి !"

"పరుల చెమటతోనా?"

"లేకుంటే—వాళ్ళు చెమట తీసి సంపాదిస్తున్నారా ?"

"ఇది ఈర్ష్యతో అంటున్న మాట. వాళ్ల అదృష్టం జరుగుతూ వుంది.

"జరిపించుకొంటున్నారు"

"ఎంతకాలం ?"

"చెమట ఎదురు తిరగనంతకాలం !"

"పరుల చెమటతో చెలగాటం నిప్పుతో చెలగాటం. ఎప్పుడో ఒకప్పుడు ఎదురు తిరిగి దహిస్తుంది "

"నిర్వీర్యమైపోతున్న ఈ జాతికి ఎదురు తిరిగే శక్తి వుందంటావా ?"

"వెనక్కు తిరిగిచూడు. చరిత్ర నడుసు చెబుతుంది "

వెనక్కుతిరిగి చూచినాను.

చరిత్ర నన్ను ముందుకు చూడమనింది.

కనుచూపు మేరలోనే—

పిల్లులు తింటున్న బిస్కట్లు పిల్లలు తింటున్నారు.

కుక్కలు తాగుతున్న పాలు ఏందరో పసి పాపల ప్రాణాల్ని రక్షిస్తున్నాయి.

కారణభూతమైన శ్రమశక్తికి చేయెత్తి నమస్కరించినాను !

దాంపత్య సంగీతం

సీరియల్

శ్రీమతి కళ్యాణీ సోమరాజ్

హాల్లో శారద, సురేంద్ర, నాన్నగారు మాట్లాడు కుంటున్నారు.

"చాలా సేపైందావచ్చి" అన్నాను సురేంద్రను చూస్తు

శారద ఎగతాళి పట్టించటం మానేస్తే బాగుండవిపించింది నీరసంగా సోఫాలో కూలవడ్డాను.

సురేంద్ర "చదువెలా సాగుతోంది" అడిగాడు

"పరీక్షలు అయిపోయాయి" అన్నాను పొడిగా ఆ తరువాత సంభాషణ మెడిసిన్‌మీద పోయింది చాలావరకు సురేంద్రే మాట్లాడాడు మేమంతా శ్రోతలమే అయ్యాం ఫారెన్ కంట్రీస్‌లో సైన్స్‌లో జరుగుతున్న రీసెర్చి మన కంట్రీస్‌లో జరగటం లేదని బాధపడ్డాము. ప్రతివాళ్ళు అవకాశం కలిగి నప్పుడు స్టేట్స్ వెళ్ళి రావటం, విజ్ఞాన సముపార్జన కెంతో మంచిది అంటూ సలహా ఇచ్చాడు మొత్తానికి సురేంద్ర నేను తీసి పారేసేవంత విలువలేని మనిషేమి కాదనిపించింది ఆ అరగంట అతని వాగ్ధాటికి!

అతను మాట్లాడటం ఆపేలా లేదని గ్రహించి "ఇప్పుడే స్నానంచేసి డ్రస్ మార్చుకొని వస్తాను నాన్నగారు!" అంటూ చిన్నగా చెప్పి బయట పడ్డాను ఆ వాతావరణంనుంచి చల్లని నీళ్ళతో షవర్‌బాత్ తీసుకుంటుంటే అంతకుముందు కలిగిన చికాకు, అలసటపోయి హాయిగా అన్పించింది హఠాత్తుగ కుమార్‌ని వదిలించుకొని వచ్చేయటం గుర్తువచ్చింది పాపం నా ప్రవర్తనకి అతనెంతగా బాధపడ్డాడో బాత్‌రూమ్‌లో నాన్నగారు పెట్టించిన ఫోన్ కనెక్షన్‌వుంది వెంటనే అతని ఇంటి ప్రక్క వాళ్ళింటికి డయిల్ చేసాను కుమార్‌కి ఎప్పుడైనా టెలిఫోన్ చేయాలంటే వాళ్ళకే చేసి పిలవమనటం నాకు అలవాటు కుమార్ లైన్‌లో కొచ్చేవరకు ఆగాను

"కుమార్!"

"ఆఁ" అతనిగొంతు చాలా డల్‌గా వుంది.

"ఏమిటలా వున్నావ్! పుట్టినరోజు అబ్బాయిలా లేవే పేరంటం చేసుకోవటంలేదా!" అన్నాను అల్లరిగా.

"సరేలే! ఇంతకీ ఎందుకు ఫోన్ చేసావ్!"

"చాలా కోపంగా వున్నావ్!"

"గమ్మత్తుగా మాట్లాడుతావ్ స్వాతి నేనెవర్ని నీమీద కోపగించుకోటానికి"

"సారీ కుమార్ నేనేమైనా అంటే నన్ను క్షమించు"

"ఎందుకలా దూకేసి వెళ్ళిపోయావ్. ఎంత ప్రమాదం అది నేను మీ ఇంటి కొస్తానని భయ పడ్డావా!"

"ఛ అదేం కాదు నీకర్థంకాదు ఇప్పుడేం చెప్పలేను"

(గత సంచిక తరువాయి)

"నీ మూలంగా ఇంటికొచ్చి నా మనశ్శాంతి పోగొట్టుకున్నాను"

"సారీ చెప్పానుగా! సరే రేపొకసారి బిర్లా టెంపుల్‌కి రాగలవా!"

"ఎందుకు?"

"ఒక విషయంలో నీ సలహా కావాలి."

"నీకు సలహాలిచ్చేటంత అనుభవం వున్న వాడినా!"

"సలహాలివ్వటానికి అనుభవమే వుండక్కర్లే అర్థం చేసుకునే మనసుంటే చాలు" అన్నాను మొండిగా

"అది నాకుందని నువ్వు అనుకుంటే చాలా థాంక్స్ ఇంతకీ నువ్వు బాత్‌రూమ్ నుండి ఫోన్ చేస్తున్నావా?"

"అరే! ఎలా తెలుసుకున్నావ్?"

"ఆ నీళ్ళ చప్పుడు చూడు ముందు పంపు త్రిప్పు నువ్వు మాట్లాడేది అర్థం కావటంలేదు ఇప్పుడు నా కొకటి అనిపిస్తోంది స్వాతి!"

"ఏమిటి?"

"ఈ టెలిఫోన్స్‌కి టెలివిజన్ ఏరేంజ్ చేస్తే నిన్ను" అతని మాటలు పూర్తికాకుండానే రప్పన ఫోన్ పెట్టేసాను గబుక్కున టవల్ అందుకున్నాను

డ్రస్ మార్చుకొని తల తుడుచుకుంటూ వెళ్ళేసరికి సురేంద్ర వెళ్ళటానికి అప్పుడే లేచాడు

"సారీ ఆలస్యం అయింది!" అన్నాను ఎవర్నీ ఉద్దేశించకుండా

"మొత్తానికి ఆడపిల్లననిపించావ్!" సురేంద్ర మొహం ఒక్కసారి ఉత్సాహంగా వికసించటం గమనించాను

"అక్కా! బావగారు నన్ను సినిమాకి రమ్మంటున్నారు మీ ఇద్దరి మధ్య నేనెందుకు చెప్పు"

జరిగిన కథ — 1: కాంట్రాక్టర్ రామనాథంగారి కూతుళ్లు స్వాతి, శారద భార్య గుండెజబ్బుతో మరణిస్తుంది స్వాతి ఎం బి బి యస్ ఆఖరి సంవత్సరం పరీక్షలు రాసింది శారద బి ఎ చదువుతున్నా చదువుకంటే సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తుంది. ఎం ఎస్ పూర్తిచేసిన కుమార్‌తో లోగడ తనకి తెలియనివి చెప్పించుకొనేది స్వాతి ఆ విధంగా వారిద్దరూ దగ్గరవుతారు చదువు పూర్తి చేసుకొని కెనడానుంచి వచ్చిన సురేంద్రతో స్వాతి వివాహం అతను అక్కడికెళ్లెముందే నిర్ణయిస్తారు రామనాథంగారు

"ఇప్పుడు సినిమాకా!" అన్నాను పొద్దున చూసిన సినిమా గుర్తొచ్చి

"ఏఁ ఇంకా టైముంది నువ్వు తీరుబడిగా రెడీకావచ్చు!" సురేంద్ర వాచీ చూసుకుంటూ అన్నాడు

"అది కాదు కొంచెం తలనొప్పిగా వుంది" అన్నాను ఎలా తప్పించుకోవాలో తెలియక

"మరేం ఫరవాలేదు కాఫీతాగు తగ్గి పోతుంది. అతను నీ కోసం చాలాసేపటి నుంచి కూర్చున్నాడు" నాన్నగారి మొహంలో చిరాకు గమనించాను

శారదని బలవంతపెట్టినా రాలేదు 'సంగీతం క్లాసుంది' అంటూ తప్పించుకుంది

"ఏ సినిమా చూద్దాం" అన్నాడు దారిలో సురేంద్ర

"మీ ఇష్టం" అన్నాను విరక్తిగా ఇప్పుడు ఏదైనా ఒకటే గ్రేట్ ఎస్కేప్ ఆడుతున్న సినిమా హాలుముందు కారు ఆపాడు సినిమా మొదలైయ్యే వరకు అతనేదో మాట్లాడుతూనే వున్నాడు మధ్య మధ్య 'ఆఁ ఊఁ' అంటం తప్పించి అంత ఉత్సాహంగా పాల్గొటంలేదు సంభాషణలో!!

"స్వాతీ! నేనంటే నీకెలాటి అభిప్రాయం వుంది" ఆటంబాంబులాంటి ఆ ప్రశ్నకి నా నిద్ర మత్తు వదిలింది

"ఏఁ మాట్లాడవూ చెప్పు పెళ్ళికి ముహూర్తాల కోసం చూస్తున్నారు మన పెద్దవాళ్ళు ఇప్పుడైనా మనం మన అభిప్రాయాలు తెలుసు కోవటం మంచిది"


"అభిప్రాయానికి కొత్తగా ఏముంది" నా సమాధానం నాకే నచ్చలేదు

"అలా అమాయకంగా మాట్లాడకు స్వాతి ఇదే అమెరికాలో అయితే ఒకరికొకరు బాగా పరిచయం అయ్యి, డేటింగ్స్ ఇచ్చుకున్నాకగాని పెళ్ళి వరకు వెళ్ళరు"

"ఇది అమెరికా కాదుగా" ఆవలిస్తూ అన్నాను

"అందుకే అభిప్రాయమే అడిగాను ఇంకేం అడగలేదుగా! నీకు అక్కడుండగా చాలాసార్లు అనుకునేవాడిని ఉత్తరం వ్రాయాలని నువ్వు ఎలా తీసుకుంటావో అనుకొని వ్రాయలేదు అబ్బ నాలుగైదేళ్ళు ఎంత భయంకరంగా గడిపానో నువ్వు గుర్తు వచ్చినప్పుడల్లా ఇండియాలో దూకెయ్యాలని పించేది ఎంతో అందమైన అమ్మాయిల్ని చూసాను కాని వాళ్ళల్లో నీలో వున్న కళాకాంతులు కన్పించేవి కావు చెప్పు స్వాతి నీకు నేనెప్పుడైనా గుర్తు వచ్చానా!" ఆవేశంగా నా చేతులు పట్టుకున్నాడు

"చదువులో పడితే ఈ ప్రపంచమే గుర్తు రాదు నాకు" అన్నాను మెల్లగా నా చేతులు అతని చేతుల్లోంచి చప్పున లాగేసుకొన్నాను



అతను ఆ తరువాత చాలాసేపు సినిమా దీక్షగా చూస్తూ కూర్చున్నాడు 'బతికించాడు' అనుకున్నాను

ఇంట్రవల్ బ్రేక్‌లో అతనే బయటకెళ్ళి, థమ్సప్ తెచ్చి ఇచ్చాడు

"సినిమా ఎలా వుంది ?" మరీ మౌనంగా వుంటే ఏం బాగుండదని నేనే అడిగాను

"ఇటీజ్ ఇంట్రస్టింగ్" అన్నాడు ముభావంగా

"ఆ సైనికులంతా తప్పించుకోగలిగితే బాగుండు కదూ ! ఎంతో కష్టపడి టన్నల్ త్రవ్వుతున్నారు "

"లెటజ్ సీ" అన్నాడు గంభీరంగా

అతనికి నిరాశలాంటిదో, కోపంలాంటిదో కలిగి వుండాలనిపించింది అతని ఆనందం కోసం నేను నటించలేను. ఆ తరువాత సినిమా ముగిసేవరకు ఇద్దరం ఏం మాట్లాడుకోలేదు

అయితే చివరకు నేను ఆశించినట్లు ఆ సైనికులెవ్వరు తప్పించుకోలేదు ఆ టన్నల్ కష్టపడి త్రవ్వినవాడు, వాడి ఫ్రెండ్ మరొకడు తప్పించి అందరూ తలొకరకంగా జర్మన్ సైనికులచేత పట్టుపడతారు

ఇద్దరం కారు దగ్గరకు నడుస్తుండగా "హలో స్వాతీ!" అనటం విన్పించి వెనక్కు తిరిగాము

కుమార్ వాళ్ళ అన్నయ్య వదినలతో సినిమాకి వచ్చినట్లున్నాడు

"పొద్దునే సినిమా చూసి మళ్ళీ చూస్తున్నావ్ ఆశ్చర్యంగా వుంది నీకంత ఓపికెలా వచ్చింది " కుమార్ నా ప్రక్కన సురేంద్రని గమనించలేదు

"ఈయన సురేంద్రని, ఫారెన్ రిటండ్" అంటూ కుమార్‌కి పరిచయం చేసాను వెంటనే

"గ్లాడ్ టూ మీట్ యూ" అంటూ ఇద్దరూ కరచాలనం చేసుకున్నారు

"ఏమ్మా మళ్ళీ మా ఇంటికి రాలేదు " కుమార్ వదిన నన్ను ఆపేక్షగా పలకరించారు

"పరీక్షల హడావిడి అయిపోయింది కదండి వీలు చూసుకొని వస్తాను "

రెండు నిముషాలు అందరిమధ్య మౌనం రాజ్యం చేసింది.

"వస్తాం సార్" అంటూ సురేంద్ర కారు డోర్ తెరిచాడు

కుమార్ వాళ్ళకు సురేంద్ర కారులో లిఫ్టు ఇవ్వాలని అనిపించలేదు నేను మౌనంగా అతనివెనుకే కారులో కూర్చున్నాను.

"మధ్యాహ్నం సినిమాకి వెళ్ళానని చెప్పక పోయావా నీకు ఈ శ్రమ వుండేదికాదు."

". . .."

"అతను నీ క్లాస్‌మేటా !"

"కాదు నాకంటే సీనియర్ !"

"ఓహో ఫ్రెండా !"

"ఊను" నిమరుగా అన్నాను. అతనలా నిలదీయటం చాలా చికాగ్గా అన్పించింది.

కారు ఇంటిముందు ఆగగానే ఏదో పెద్ద



రిలీఫ్ కలిగింది నాలో "థాంక్స్!" అన్నాను కారు దిగుతూ.


"ఆ...ఒక్క నిముషం స్వాతీ ! మన మ్యారేజ్ సెటిల్ అయ్యేముందు నీ అభిప్రాయం స్పష్టంగా కావాలి. మీ నాన్నగారికి కూడ నేను చెబుతాను. నువ్వు ఆలోచించి ఏ విషయం నాకు చెప్పు. గుడ్‌నైట్ !" కారు స్వరున దూసుకుపోయింది.


"ఏమిటీ బెదిరింపు!" అనుకుంటూ 'ఒక్క నిముషం అలాగే స్థాణువులా నిలబడి, లోపలికి అడుగుపెట్టాను.

"సినిమా ఎలా వుందే ?" శారద అడుగుతున్నా విన్పించుకోకుండా నా గదికి వచ్చేసాను.

3

బిర్లామందిర్ సంధ్యాకాలంలో, నిరువెలుగు మేలిముసుగులో దాక్కున్న పెళ్ళికూతురులా వుంది. ఆట్టే జనం లేకపోవటం వలన నిరంతరం నిండే





ప్రశాంతత చెక్కు చెదరలేదు. కారు క్రింద పార్క్ చేసి పైకి వెళ్ళాను. కుమార్ వచ్చినట్లులేదు. పిట్టగోడకు అనుకొని బొమ్మల కొలువులా తీర్చివున్న హైదరాబాద్‌ని చూస్తూ నిలబడ్డాను.

ఒక్కసారి ఆ సాయంకాలపు తీయని ప్రశాంతత నాలో రేగివున్న బాధను, దిగులును క్షణంసేపు మరిపించినా, అది తాత్కాలికమే. ఇంతవరకు నా జీవితం ఎలాటి సమస్యల్లేకుండా హాయిగా గడిచి పోయింది. సురేంద్రవచ్చి అనవసరమైన గొడవలన్నీ లేవతీసాడు. నిజానికి పెళ్ళి చేసుకొనే తలంపు ఇప్పట్లోలేదు. అందులో సురేంద్రను చేసుకొనే తలంపు ఎప్పటికి లేదు. సురేంద్రంటే ఇష్టంలేదని చెప్పినా, తన తండ్రి పట్టించుకునేలాలేదు. పొద్దున నాన్నగారు అన్నమాటలు గుర్తువచ్చాయి.

"స్వాతీ! ఇన్నాళ్ళు నిన్నే విషయంలోను ఆజ్ఞాపించలేదు. ఇప్పుడైనా ఇది ఆజ్ఞాపనకాదు. సురేంద్ర చదువు ముగించుకొని ఇండియా వచ్చాడు. మీ పెళ్ళి ఐదేళ్ళక్రితమే నిశ్చయమైపోయింది. వాళ్ళ వాళ్ళు త్వరగా అతని పెళ్ళి చేయాలన్న తొందర్లోవున్నారు. నీకెలాటి అభ్యంతరం లేదుకదా!" అంటూ తనవంక చూసారు. ఆ చూపులో ఏదో సందేహం. తనేం మాట్లాడలేదు. "ఊ. ఆఁ" అని అప్పటికి తప్పించు కొని వచ్చేసింది.

"ఏమిటంత దీర్ఘంగా క్రిందకుచూస్తున్నావ్!" అంటూ కుమార్ రావటంతో ఆలోచనలు ఆగాయి.

"నీకోసమే వెతుక్కుంటున్నాను!"

"నీవి ఎక్స్-రే కళ్ళు అయితే తప్పించి కనపడను. ఇంతకీ ఎందుకు రమ్మన్నావ్!" పిట్టగోడకు ఆనుకుంటు.

వైట్ బెల్‌బాటమ్స్‌మీద వైట్ గీరలున్న బ్లాక్ షర్ట్‌వేసి టక్‌చేసాడు. షూస్ పాలిష్ పెట్టు కోవటం దగ్గరమంచి జుట్టు నీట్‌గా దువ్వుకోవటం వరకు అతను ఎప్పుడు అశ్రద్ధ చూపించడు. ఎప్పుడు ట్రిమ్‌గా 'గ్యాలియర్ మాన్''లా వుండటం అతని ప్రత్యేకత.

"ఏమిటంత తొందర. ఇంకెవరికైనా ప్రామిస్ చేసావా!" అన్నాను.

"ఔను"నా కళ్ళలోకిసూటిగా చూస్తూఅన్నాడు.

దాంపత్య సంగీతం

"ఎవరో. నేను తెలుసుకోవచ్చా."

"జయంతి. అని ఓ గర్ల్‌ఫ్రెండ్!"

"ఫరవాలేదే. ఏమో అనుకున్నాను."

"అది నా తప్పు కాదుగా!"

"అయితే వెళ్ళు కుమార్. ఇక్కడెందుకు టైమ్ వేస్ట్ చేసుకుంటావ్!"

"అంతలో జెలసీ."

"నాకేం లేదు."

"సరే ఏం సలహా కావాలో చెప్పు."

"అక్కర్లేదు."

"అబ్బబ్బ. వూరికే అన్నాను తల్లీ. అంత సీరియస్‌గా తీసుకుంటావనుకోలేదు. ఏది నీ చెయ్యి ఇవ్వు" అంటూ నా చెయ్యి అతని చేతిలోకి తీసు కుంటూ "ఈ స్వాతి తప్పించి నాకింకే ఆడపిల్లతోను

జెనెటిక్ ఇంజనీరింగ్‌తో మేధావులు జన్మించరు!

జెనెటిక్ ఇంజనీరింగ్, స్పెర్మ్ బ్యాంకులతో మేధావులు జన్మించరని ప్రముఖ పశ్చిమ జర్మనీ శాస్త్రవేత్త మాన్‌ఫ్రెడ్ ఈజెన్ తెలియచేశారు. ఇటీవల పశ్చిమ బెర్లిన్‌లో జరిగిన ఒక పత్రికా సమావేశంలో ఆయన దీనికి అనేక కారణాలు పేర్కొన్నారు. మేధావుల సంతానం తరచూ మేధావులు కావడంలేదని ఆయన అన్నారు. ఇంగ్లీషులో "జీనియస్" "జీన్" అనే మాటలకు దగ్గర సంబంధమున్నట్లు కనిపిస్తుందని తెలుపుతూ, ఆ రెండింటికి గల సంబంధం గురించి సందేహం వ్యక్తం చేశారు. కేంద్ర నాడీ మండల వ్యవస్థ మనిషిని మేధావిగా తీర్చిదిద్దగలదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ వ్యవస్థతో పది బిలియన్ల కణజాలం ఉంటుంది. వీటిని జీన్లతోపాటు అభ్యాసం. అనుభవాలు కూడా అదుపు చేస్తుంటాయని ఆయన పేర్కొన్నారు.

పరిచయం లేదు. ప్రామిస్" అన్నాడు చిత్రంగా నా వంక చూసి నవ్వుతూ.

కాస్సేపు బతిమాలించుకొని నా ప్రాబ్లమ్ అతని ముందు వుంచాను. కొంచెంసేపు అతనేం మాట్లాడలేదు. ఏం ఆలోచిస్తున్నాడో నాకు తెలియలేదు.

"కుమార్! ఏం మాట్లడటంలేదు. నీ అభిప్రాయం ఏమిటి?"

"స్వాతీ! నిజం చెప్పాలంటే నువ్వు మీ నాన్నగారి మాట మన్నించి అతన్ని వివాహం చేసు కోవటం మంచిదంటాను. అతను నీ కన్ని విధాల తగిన యోగ్యుడనిపిస్తోంది. దాని మూలంగా చాలా కలతలు తప్పుతాయి" అన్నాడు చివరకు.

"చాలా థాంక్స్. ఈ విషయం చెప్పటానికి నువ్వే అక్కర్లేదు. ఎవరైనా చెబుతారు. 'స్వాతీ-ఇష్టంలేని పెళ్ళి చేసుకొని ఏం సుఖపడతావ్. నీకు అండగా వుంటాము' అంటావనుకున్నాను."

"............"

"ఏం మాట్లాడవ్?"

"ఏం మాట్లడను. నాకు నువ్వు ఏమం టున్నావో అర్థం కావటంలేదు."

నా మనసులోఒక్కసారి దిగులుగా నిట్టూర్చాను. సుడిగుండంలో జారిపోతున్న నాకు ఎవ్వరూ చెయ్యి అందించేవాళ్ళు లేనట్లుంది నా పరిస్థితి.

"నేను ఇక వెళతాను కుమార్!" అంటూ ముందుకు ఒక అడుగువేసాను.

"అదేం స్వాతి కోపం వచ్చిందా?"

"లేదు. నీ నైజం తెలిసింది. ఇన్నాళ్ళూ నాకో మంచి ఫ్రెండ్ వున్నాడని అనుకున్నాను" అన్నాను కోపంగా.

"ఇప్పటికీ వున్నాడు. కాని అంతకంటే మించి నీకు దగ్గరకు రాలేను. నువ్వు ఎన్నో అంతస్తుల ఎత్తులో వున్నావు. నీకోసం నేను ఎదగలేను. నాకోసం నిన్ను దిగమనలేను. చెప్పు ఏం సహాయం చేయమన్నా చేస్తాను. పోనీ వచ్చి మీ నాన్నగారితో మాట్లాడనా!"

"వద్దు. ఏం సంబంధం పెట్టుకొని మాట్లాడతావ్!"

"... ... ..."

"కుమార్ మనం పెళ్ళి చేసుకుంటే హాపీగా బతకలేమా!" అన్నాను హఠాత్తుగా! అది నా నోటినుండి అనాలోచితంగా వచ్చిందికాదు సురేంద్రను పెళ్ళి చేసుకొనే తలంపు నాకేకోశాన లేనప్పుడు, కుమార్ కంటే మించిన భర్త నాకు దొరకడనిపించింది

"అది నీమీదే ఆధారపడి వుంటుంది ముందర మీ నాన్నగార్ని ఎదిరించాలి తరువాత నీ భోగ భాగ్యాలు వదులుకొని రావాలి"

"నాన్నగారు ఒప్పుకుంటే ?"

"అది కల్లో మాట"

"నీకేం తక్కువ"

"మీ నాన్నగారి దృష్టితో ఆలోచించు"

"ఒకవేళ నేను నీకోసం అన్నీ వదులుకొని వచ్చేస్తే."

కుమార్ ఏం మాట్లాడలేదు ఆకాశంవంక చూస్తూ మౌనంగా వున్నాడు బహుశ నానుంచి ఇలాంటి బదులు ఆశించి వుండలేదేమో, అతను ఆశ్చర్యంనుండి తేరుకొనేసరికి చాలాసేపే పట్టింది.

"స్వాతి! ఇష్టంలేని పెళ్ళి తప్పించుకోటానికి నన్నొక పాచికలాగ వాడుకోటం లేదుకదా!" అన్నాడు.

"ఛ ఎలాంటి వాడవు నువ్వు ఆడపిల్ల నోరు తెరిచి పెళ్ళిచేసుకోమని ప్రాధేయపడుతుంటే, అర్థంలేని అనుమానాలతో నన్ను అవమానిస్తున్నావా!" అన్నాను

"సారీ స్వాతీ నీ మనసు నొప్పించాలనికాదు. అపారమైన సంపద ఒక్కసారి లభిస్తుంటే ఆనందంలో మతిపోయింది ఇది నువ్వు త్వరపడి చేసుకున్న నిర్ణయం కాదుకదా!" అన్నాడు మళ్ళీ ఒకసారి అతని అనుమానం నివృత్తి చేసుకోటానికన్నట్లు

కాదన్నట్లు తల అడ్డంగా ఊపాను

ఆ తరువాత ఇద్దరం చాలాసేపు భవిష్యత్ గురించి కబుర్లు చెప్పుకున్నాం

"ఆ. స్వాతీ! నీకే విషయం చెప్పటం మరిచే పోయాను నేను నా స్వంత ప్రాక్టీస్ వైజాగ్‌లో స్టార్ట్ చేద్దాం అనుకుంటున్నాను"

"అదేమిటి, అంతదూరం"

"అక్కడ నా ఫ్రెండ్స్ ముగ్గురు కలసి పోలీ క్లినిక్ ఆరంభించారు వాళ్ళు స్టార్ట్‌చేసి చాలా ఏళ్ళైంది. అక్కడ వాళ్ళుకాక పెద్ద నర్సింగ్ హోమ్ వుంది మంచి ఎక్విప్‌మెంట్స్‌తో ఆపరేషన్ థియేటర్ అన్ని సదుపాయాలు వున్నాయి నేను అక్కడ ప్రాక్టీస్ స్టార్ట్ చేస్తే ఆపరేషన్ కేసెస్ వాళ్ళ నర్సింగ్‌హోమ్‌కే తీసుకెళ్ళచ్చు ఆ విధంగా నాకు ఆపరేషన్స్ చేసే అవకాశం కలుగుతుంది ఫ్రెండ్స్ అండదండ వుంటుంది ఏం నీకిష్టమేనా? అభ్యంతరం లేదుగా ?"

"ఇందులో నా అభ్యంతరానికేముంది" అన్నాను అతను చెప్పిన విషయాల్ని మళ్ళీ ఆలోచిస్తూ.

"అదేమిటి అలా అంటావ్ ఇకనుంచి నేను వేసే ప్రతి అడుగు నీ అనుమతితోనే వేస్తాను,"

"స్టాప్ అలాంటి నిబంధనలేవి నే పెట్టలేదు"

"స్వాతీ! మళ్ళీ చెబుతున్నాను బాగా ఆలోచించి కాని ఏ నిర్ణయానికి రాకు మనం డబ్బు కోసం కొన్నాళ్ళు ఇబ్బంది పడవచ్చు ఇద్దరం ఉద్యోగస్థులం కాదు కాబట్టి కొత్తల్లో నా ప్రాక్టీస్ కాస్త నిలద్రొక్కుకునే వరకు కొంచెం అడ్జస్ట్ అవ్వాలి బీదరికం అంటే సినిమాల్లో, కథల్లో చూసి వుంటావ్. అనుభవించటం కొంచెం కష్టం ఏది ఎలా వున్నా మన మధ్య ప్రేమ చెడకూడదు ఇవన్నీ ఆలోచించుకో నీ ఆత్మీయుల సలహా అడుగు అప్పుడు కాని మీ నాన్నగారి ముందు పెట్టకు ఈ విషయాన్ని" హెచ్చరిస్తున్నట్లన్నాడు కుమార్

మన చరిత్ర

మొన్న
గుప్తుల పరిపాలనా కాలం
భరతావనిలో స్వర్ణయుగం!

నిన్న
బోస్, గాంధీ వగైరాల తాపత్రయం
స్వతంత్రార్జనకు పోరాట యుగం!!

నేడు
(వి)నాయకుల పరిపాలనం
బొజ్జలు నింపే స్వార్థయుగం!!!

—ఎస్. సంజీవ్

"సరే. నాన్నగారు ఏమన్నది రేపు చెబుతాను ఏది ఏమైన నా నిర్ణయానికి తిరుగుండదు. ఇంతకీ నీ కసలు నేనంటే ఇష్టమేనా నా బలవంతంమీద ఒప్పుకోవటంలేదు కదా!"

"నాకు, నీ మీద కల ప్రేమను, ఇష్టాన్ని మాటల రూపంలో ఎక్స్‌ప్రెస్ చేయలేను పుస్తకంగా వ్రాసి మొదటి రాత్రి నీకు సమర్పిస్తానులే!" అన్నాడు చిలిపిగా చూస్తూ

"సరే రేపు ఇదే టైమ్‌కి ఎదురుచూడు"

ఇద్దరం ఒకళ్ళ - చెయ్యి మరొకళ్ళు పట్టుకొని ఆనంద సోపానాల్లో వున్న ఆ మెట్లను ఒక్కొక్కటి దిగుతూ వచ్చాం

కుమార్ దగ్గర చెప్పినంత ధైర్యంగా నాన్నగారితో నా ఉద్దేశ్యం చెప్పటం సులభం కాదనిపించింది ఆ రాత్రి ఆ విషయం తలుచుకుంటే నిద్ర కూడ పట్టలేదు అశాంతిగా పక్కమీద చాలాసేపు దొర్లాను చిన్నప్పటినుంచి అన్ని విషయాల్లోను నాన్నగారి దగ్గర నాకు, శారదకి చనువెక్కువే మాకు అమ్మ లేకపోవటం వలన ఆ లోటు మాకు తెలియకూడదన్నట్లు జాగ్రత్తగా పెంచారు ఇప్పుడు చెప్పబోయే విషయం నాన్నగార్ని బాధించేది, ఆయన ప్రతిష్టను దెబ్బతీసేది కాకపోతే నాకింత కలవరముండదు 'నాకీ చీర నచ్చలేదు నాన్నగారు' అన్నంత తేలిగ్గా ఈ విషయం చెప్పలేను అలా అని సురేంద్రను వివాహం చేసుకొని రాజీపడలేను "వివాహం ఆడపిల్లలందరికీ ఓ తీయటి కల కావాలి, నాకులా ఒక కలవరపాటు కాకూడదు" అనుకుంటు నిద్రకోసం ప్రయత్నించాను


4


వంట మామ్మగారు అందించిన కాఫీ కప్పు అందుకొని హాల్లోకి నడిచాను నాన్నగారు పేపర్ చదువుతున్నారు. శారద ఎప్పుడు లేచిందో, ఫ్లవర్ వేజ్‌లో పూలు అమరుస్తోంది నాన్నగారితో ఈ విషయం మాట్లాడటానికి అంతకంటే మంచి అవకాశం మరొకటి దొరకదనిపించింది

నేను మెల్లగా వచ్చి నాన్నగారికి కొంచెం దూరంలో కూర్చున్నాను

"నాన్నగారూ!" అన్నాను మెల్లగా

"ఊఁ" పేపర్‌లోంచి తలెత్తకుండానే





సీరియస్‌గా చదివేసుకుంటున్నారు. ఆయన పేపర్ చదివేటప్పుడు మంచి మూడ్‌లో వుంటారు.

"ఏమ్మా! ఎందుకు పిలిచావ్!" అన్నారు పేపరు మడిచి పక్కన పడేస్తూ

"ఏంలేదు మీతో ఒక విషయం చెప్పాలను కుంటున్నాను. కోపం తెచ్చుకోరు కదూ!" అన్నాను తడబడుతు

"అదేమిటి తల్లీ! కొత్తగా మాట్లాడు తున్నావ్ మీ ఇద్దర్నీ నా రెండు కళ్ళల్లా పెంచు కున్నాను. ఎప్పుడైనా మిమ్మల్ని కేకలేసానా!"

"అది కాదండి. నేను చెప్పబోయేది మీకు నచ్చదేమోనని "

"నువ్విలా ముందుకాళ్ళకు బంధంవేస్తూ మాట్లాడకు. అసలు విషయం చెప్పు" అంటు నాన్నగారు నే చెప్పబోయే విషయంకోసం ఆతృతగా ఎదురు చూడసాగారు. ఏది ఎలా దారితీసినా నేను చెప్పటానికే నిశ్చయించుకున్నాను

"నాన్నగారు, నేను సురేంద్రను పెళ్ళి చేసుకోను "

" . . . . ."

"నా కెందుకో అతను నచ్చలేదు."

"నాలుగైదేళ్ళ క్రితం ఈ విషయం తెలియ లేదా స్వాతీ! ఇప్పుడు కొత్తగా ఎందుకు మారింది నీ మనసు "

"అప్పుడు నా కేమి తెలియని వయసులో ఈ పెళ్ళి సెటిల్ చేసారు నా అభిప్రాయం కూడ మీరు అడగలేదు "

"నేను నీకు మంచి చేస్తున్నానన్న నమ్మకంతో చేసాను ఇప్పుడిలా ఎదురు తిరుగుతుందనుకోలేదు అయినా సురేంద్రలో నీకు ఏం నచ్చలేదు అందగాడు కాదా, ఆస్తి లేదా, గుణం లేదా, చదువు లేదా నువ్వు అతన్ని ఎందుకు కాదంటున్నావో

దాంపత్య సంగీతం

అర్థం కావటంలేదు స్వాతీ! అసలు ఇంతకీ పెళ్ళి చేసుకొనే ఉద్దేశ్యం లేదా!"

"చేసుకుంటాను. మీరు అనుమతిస్తే కుమార్ అని నా సీనియర్, ఎం ఎస్ పాసైయ్యాడు ఒకటి రెండుసార్లు మనింటికి కూడా వచ్చాడు మీరు చూసే వుంటారు" అన్నాను

"ఆస్తిలో అంతస్తులో మనకు తగ్గవాడేనా ?"

"అతను ఆస్తి పరుడేం కాదు "

"ఉద్యోగం ?"

"వెతుక్కుంటున్నాడు "

"చూసావా శారదా! మీ అక్క ఎంత చక్కటి పెళ్ళికొడుకును ఎంచుకుందో? ఆస్తిలేదు, అంతస్తు లేదు, కనీసం ఉద్యోగం కూడ లేదు "

శారద ఎప్పుడు వచ్చి మా ఎదురుగా వున్న సోఫాలో కూర్చుందో నేను గమనించలేదు అది కూడ నా వైపు కోపంగా చూసింది

"ఉద్యోగం దొరుకుతుంది అతనీ మధ్యనే ఎం ఎస్. పాసైంది" అన్నాను సౌంతంగా అతను పెట్టబోయే ప్రాక్టీస్ గురించి చెబితే, నాన్నగారు అతన్ని మరింత ఎగతాళి చేస్తారనిపించింది

"ఈ కాలంలో వీధికో పదిమంది డాక్టర్లు ప్రాక్టీసు పెడుతున్నారు ఎంతమందికి మంచి ప్రాక్టీస్ వుండి లక్షలు సంపాదిస్తున్నారంటావ్ ?" అని నాన్నగారు చేయబోయే ఆర్గ్యుమెంటు నే నెరిగిందే!

"అంటే ఉద్యోగాలు వీధుల్లో ఆరబోసి వున్నా యనుకుంటున్నావా ? మన ఫార్‌వర్డ్ కాస్ట్! ఏం చదువులు చదివినా ఉద్యోగాలు రావటం అంత సులభం కాదు ఈ కాలంలో "

నేనేం మాట్లాడలేదు సరైన సమాధానం కోసం వెతుకుతున్నాను.

"ఏం మాట్లాడవేం స్వాతీ! ఏ విషయంలో నీకు సురేంద్రకంటే అధికుడనిపించాడు ప్రేమ ప్రేమ అనుకుంటూ ఏదో ఆవేశంలో ఇలాటి నిర్ణయాలకు వచ్చావనిపిస్తోంది నీకు లోకం సంగతి తెలియదమ్మా. మనిషి డబ్బుకోసం ఎలాటి అఘాయిత్యాలకైనా సిద్ధపడతాడు అతనికి నువ్వు బాగా డబ్బున్న వాళ్ళ అమ్మాయివని తెలిసినట్లుంది ఒక వల విసిరాడు నువ్వు పడ్డావ్!"

"నాన్నగారు. ప్లీజ్ అతనలాటివాడు కాదు "

"నాకంటే నీవు ప్రపంచాన్ని ఎక్కువ చదివావా!"

"అక్కా! ఏమిటే నాన్నగారితో వాదన ఆయన ఏం చేసినా మన శ్రేయస్సుకే—చేస్తారు మాట్లాడకుండా సురేంద్రని పెళ్ళిచేసుకో" శారదక్కూడ నేనేదో మహాపరాధం చేస్తున్నట్లుంది

"స్వాతీ! ఒక్కసారి నువ్వు ఎలా పెరిగావో గుర్తు తెచ్చుకో. మీకే చిన్న కష్టం తెలియకూడదని మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకొని పెంచుకున్నాను మీరు ఏది కోరితే అదల్లా తెచ్చి మీముందు వుంచే వాడిని కాని ఈ ఒక్క విషయంలో నీ కోరిక నేను తీర్చలేను తల్లీ. క్షమించు రేపు అతన్ని పెళ్ళి చేసుకొని ఇరుకు ఇళ్ళల్లో కాపురంచేస్తూ, పైసా పైసాకి వెతుక్కుంటూ, వద్దమ్మా నిన్నలా ఊహించుకుంటేనే నా గుండె పగులుతోంది "

"నాన్నగారు, మీరు ఎప్పుడు అలా ఎందుకండి ఆలోచిస్తారు ఇద్దరం ఉద్యోగం చేసుకుంటుంటే జీవితం హాయిగా గడిచిపోదా నన్ను మీరు తక్కువ చదివించారా" అన్నాను ఆఖరిగా


"స్వాతీ! ఈ విషయంలో నాది చివరి మాట నా అంతస్తుకి హోదాకి తగితే కాని నేను నాకూతుర్నిచ్చి పెళ్ళి చేయను అంతేకాదు సురేంద్రతో నీ పెళ్ళి ఖాయం ఇది ఇప్పుడు కాదు ఐదేళ్ళ క్రితమే అందర్లో మాట ఇచ్చాను నా గౌరవం తీయకు నలుగురిలో" హఠాత్తుగా నాన్నగారి గొంతులోని కర్కశత్వానికి నివ్వెరపోయాను

"శారదా! సురేంద్ర వాళ్ళింటికి డయల్ చేసి టెలిఫోన్ నా కివ్వమ్మా!"

శారద నాన్నగారి మాట తూచ తప్పకుండా చేసింది నాన్నగారు రిసీవర్ అందుకుంటూ "హల్లో! ఎవరూ వెంకట్రామయ్యగారా, నేను రామనాధాన్ని ఆఁ ఆఁ ఆ విషయమే మీతో మాట్లాడాలని ఫోన్ చేసాను ఏమిటి అమ్మాయి అభిప్రాయం అడుగుతున్నాడా ? ఆఁ దాని మొహం కొత్తగా దాని అభిప్రాయానికేమిటి ? ఆ అనుమాన మేమి పెట్టుకోవద్దను సరే త్వరలో ముహూర్తాలు పెట్టుకుందాం ఔను నాకు అదే అనిపిస్తోంది ఎంత త్వరగా వాళ్ళకు ముడి పెట్టేద్దామా అని మంచిది "

నాన్నగారు నా పక్కనే వుండి నా అభిప్రాయానికి ఏ మాత్రం విలువివ్వకుండా అన్నీ సెటిల్ చేసేస్తుంటే ప్రేక్షకురాలిలా చూస్తూ వుండిపోయాను

(ఇంకా వుంది)




choice coconuts in every drop.
Yendelux
coconut oil
ఎన్‌డిలక్స్
కొబ్బరి నూనె
15, 4 కిలో టిన్నులందున:
1 Litre 500, 200 ml
పాలిథీన్ శీసాలయందును లభించును
ము. ము. నాగలింగ నాడార్ సన్స్
ప్రొప్రయిటర్లు: శ్రీ నాగలింగ విలాస్ ఆయిల్ మిల్స్ కొల్లం-కేరళ

ఖండాంతర ఖ్యాతి నార్జించిన ఏటికొప్పాక బొమ్మల పరిశ్రమ



అమెరికాకి ఎగుమతి అవుతున్న 'దస్తా బొమ్మ పెట్టె'

విశాఖ జిల్లా, యలమంచిలి తాలూకా ఏటికొప్పాక గ్రామంలో ఉన్న ఈ బొమ్మల పరిశ్రమ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన ఏకైక గృహ పరిశ్రమ

పిల్లల ఆట బొమ్మలు మొదలుకొని, స్త్రీలు పురుషులు వాడుకొనే వస్తువులు, గృహాలంకరణ వస్తువులు తెల్లపాల అంకుడు కర్రతో తయారుచేస్తారు కర్రని మాడుగులు, అర్జాపురం, కె డి పేట, ఏజన్సీల నుండి తీసుకొని వస్తారు బొమ్మలకు వేసే లక్కను కలకత్తా నుంచి తెప్పిస్తారు

ఈ బొమ్మలు తయారుచేయడానికి 'లేత్ మిషన్' ఉపయోగిస్తారు చేతితో రంగు పూస్తారు. కొన్ని బొమ్మలకి మిషన్ నుండి తయారైన తరువాత చేతితో తుదిమెరుగులు దిద్దుతారు

ఈ బొమ్మలు కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, మద్రాస్, బెంగుళూరు, హైదరాబాద్ మొదలైన నగరాలకి ఎగుమతి చేస్తారు

బొమ్మలు అనేక రకాలుగా ఉంటాయి "దస్తా బొమ్మ పెట్టె" అనే ఈ బొమ్మలు అమెరికాకు ఎగుమతి అవుతాయి ఈ బొమ్మలో ఆరు బొమ్మలు ఒక దానిలో ఒకటి యిమిడి ఉంటాయి. "గ్రుడ్డుస్టాండు" అనే బొమ్మలో ఒకదానిలో ఒకటిగా 12 గ్రుడ్లు ఉంటాయి ఈ బొమ్మలు తయారుచేసిన శ్రీ మన్ని అప్పలాచార్యులుకి రాష్ట్ర ప్రభుత్వం మెరిట్ సర్టిఫికేట్ యిచ్చింది "కొబ్బరిబాక్సు"ను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఆయన మధురలో బహూకరించి ఆమె ప్రశంసలు అందుకున్నారు

1979 జనవరిలో పరిశ్రమశాఖ జాయింట్ డైరక్టర్ ఏటికొప్పాకలోని బొమ్మల పరిశ్రమ పనివారి నందరిని సంఘటిత పరచడానికి 40 వేల రూపాయిలతో ఒక షెడ్డు నిర్మిస్తామని, ఆర్థిక సహాయం అందచేయుటంతోపాటు అవసరమైన సాంకేతిక సహాయ్యాన్ని, సలహాలను అందచేయడానికి ఒక అధికారిని కూడా నియమిస్తున్నట్లు ప్రకటన చేసారు సుమారు మూడు సంవత్సరాలు దాటినా ఇంతవరకు ఎటువంటి సహాయం జరుగలేదు

నాయకుల వాగ్దానాలు, అధికారుల మాటలు ఎలా అమలు జరుగుతాయన్న దానికి ఇదో నిదర్శనం

ఖండాంతర ఖ్యాతి నార్జించిన ఏటికొప్పాక బొమ్మల పరిశ్రమని యింతవరకు ప్రభుత్వం గుర్తించకపోవడము శోచనీయం!

— దీప




న్యూట్రమూల్ 'మొనగాడ'వండి
బలానికి దారాసింగ్ చెప్పే పాఠాలు
గట్టితనం పొందే మార్గంలో న్యూట్రమూల్ మీకు సహాయం చేయనివ్వండి– ఆరోగ్యంగా. మీరు చేసేవన్నీ గొప్పగా కనిపించేలా, గొప్పగా చేసేలా కూడా. న్యూట్రమూల్ మొనగాడవడం అంటే అదేమరి.
daCunha/GCM/69/82/TL
Nutramul
అమూల్ వారి
న్యూట్రమూల్
అమ్మకందారులు:
గుజరాత్ కో–ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఆనంద్, గుజరాత్.

సీరియల్

కాలంకరిబాక

వలివేటి నాగచంద్రావతి

"అదేవిట్రా కేశవా! బెండకాయలా ముదిరి పోతున్నాడే – వాణ్ణి ఒదిలిపెట్టి ముందు దీనికి తలపెట్టావేమిటే పెళ్లి—?" అని తికమక లేకుండానే కేశవరావుగార్ని కరిగించి చూసింది మొదట

సుబ్బాయమ్మ తెలివికలది. ఏ పని ఒంకనో తప్పించుకుపోడానికి వీల్లేకుండా స్థిమితంగా ఏ ఈజీ ఛైర్‌లోనో వాలి విశ్రాంతిగా వున్నప్పుడే అడుగుతూ వుంటుంది ఇలాంటివి

కేశవరావుగారు ఇరుకునబడ్డట్టయినా, "పోతున్నాడు కాదే – ముదిరిపోయాడు కత్తిపీట గ్గూడా ఎదురుతిరుగుతోంటే వులుసుక్కూడా పనికి రాడని ఒదిలేసూరుకున్నాం" అంటో విషయాన్ని నవ్వుతాలుగా తేలగొట్టెయ్యాలని చూశారు నవ్వు మొహం పెట్టి

పట్టు ఒదలలేదు సుబ్బాయమ్మ "పోనీ ఓ నూలుపోగన్నా వెయ్యద్దా?" అంది మళ్లీ

"ఆ శాస్త్రాలన్నీ నీకూ నాకూనే వాణ్ణడుగు— శవాలు కోసేవాడికి ఒడుగేవిటి – ఉపదేశమేమిటి నాన్సెన్స్ అంటాడు – సర్లే – ఈ కబుర్లకేంగానీ నిన్నను తెచ్చిన బియ్యం బావున్నాయా పాతవనిచ్చాడు – దాళవా బియ్యమేమన్నా కలిశా యేమో – ఈ పూట కాసిన్ని వార్చి చూడక పొయ్యావా?" అంటో ప్రసంగాల్ని మరో దారికి మళ్లేసారు

ఆ సంగతెత్తేలిసిపోతున్నా అంతకన్నా ఆయన్ని

(గత సంచిక తరువాయి)

నొక్కి అడగలేకపోయింది సుబ్బాయమ్మ –

ఎందుకంటే కేశవరావుగారి తత్వం స్వతహాగా సౌమ్యమైనదేగానీ ఈమధ్య బి పి ఎక్కువైనప్పటి నించీ కళకళలైపోయింది ఆయన వ్యవహారం మెత్తమెత్తగా మాటాడుతూ మాటాడుతూనే ఉన్నట్టుండి చర్రున కోపం తెచ్చుకు అగ్గిరాము డయిపోతున్నాడు

ఇహ నా సమయంలో మొహమాటం లేకుండా ఎదటివాళ్లు ఎంతటివాళ్లన్నాగానీ, మాటలతో ఎడాపెడా మోదేస్తాడు

ఇప్పుడు తను పదే పదే రెట్టిస్తే ఆ వత్తిడి లోని ఇంగితాన్ని ఏమాత్రం చూచాయగా పసిగట్టినా ఆయన్నించి ఆ రహస్యాలు రాబట్టడం మాట అటుంచి సూదికోసం సోదికిపోతే పాతవేవో బయట పడినాయన్నట్టవుతుంది తన పని "అక్కడ అల్లి వాళ్లింటో అలాగ తంపులు పెట్టి సరదా చూసేవ్– ఇళ్లిక్కడ ఫలాని వాళ్లింటో తగవులుపెట్టి తమాషా చేశేవ్ – ఇక్కడేం నిప్పు రాజేద్దామనీ నీయీ అజఖా ఆరాలూను" అంటో తన పాత పురాణాలు తిరగేసి పరువు తియ్యగలడు ఎందుకొచ్చిన తంటా అని భయపడే మరి ఆయన్ని ఒదిలిపెట్టూరుకున్నది

ఆ తరవాత ఆవిడ తన ప్రయత్నాలు కామేశ్వరమ్మ మీదికి తిప్పింది అయితే కేశవరావుగార్ని అడిగినట్టు కామేశ్వరమ్మనీ నేరుగా అడిగినట్లయితే బి పి లేకుండానే కరవొస్తుంది అంచేత ఆవిణ్ణి ప్రసన్నం చేసుకోను ఎన్నెన్ని శ్రమలకో ఓర్చింది

నడుములు విరిగిపొయ్యేలా, కూర్చున్న మనిషి లేవకుండా వంటి చేతిమీద పెళ్లికి సరిపడా అప్పడాలన్నీ వత్తింది కామేశ్వరమ్మ మిషనుకి పంపించి రుబ్బిస్తానన్నా వినక, "అబ్బే మిల్లు పిండి ఇట్టే పులుస్తుందే – నేలేనూ" అంటో బోలెడు మినప్పప్పు చచ్చేటట్టు రుబ్బి వడియాలు పెట్టింది "ఎందుకే డబ్బు దండగ" అంటో పనివాళ్లని పురమాయించనివ్వకుండా కందిసున్నిలాంటివన్నీ తనే తయారుచేసింది పప్పు ఉప్పులన్నీ బాగుచేసి పోసింది

"అత్త ఇంటో పాదం మోపుతూనే తెడ్డు చేతికి తీసుకున్నావ్ నువ్వు సుఖపడ్డదెప్పుడు? నువ్వు కూర్చో ఈ నాలుగు రోజులన్నా నే చేసి పెట్టింది తిను" అంటో వల్లమాలిన అపేక్ష ఒలకబోసి కామేశ్వరమ్మని ఒక్క పని ముట్టనివ్వ కుండా కోరినవన్నీ వండిపెట్టింది

అంత పాటుపడి కామేశ్వరమ్మ నోటంట, "నువ్వుకాబట్టి ఇంటి మనిషిలా మాకోసం ఇంత కష్టపడుతున్నావ్ వదినా! ఇంకో ఆడబడుచయితే ఎదురుచెయ్యాలిసొచ్చేది" అని నాలుగుసార్లు మెప్పించుకుని అప్పుడెత్తుకున్నది

"అదేమోనే–ఇంతమంది అయినవాళ్లున్నారా – నా కందరిమీదకంటే కేశవుడనంగా నీవనంగా ముందు నించీ అభిమానం ఎక్కువే అమ్మాయ్ అది దాచుకో లేక నీ పిన్నత్త పిల్లలదగ్గరా నీ పెద్దత్త పిల్లల దగ్గరా మీ ఊసెత్తి బయటపడుతుంటాను, 'మీకు వాళ్లంటే పక్షపాతం' అని వాళ్లచేత నిష్ఠూర పడుతూంటాను ఎవరెలా ఏడిస్తే నాకేంగానీ – అసలు వాళ్ల ఏడుపంతా మీరు పచ్చగా వుండిపోయా రనేనే అమ్మాయ్ నాకు తెలుసుగా – అలాంటి కుళ్లుబుద్ధులంటే నాకు చెడ్డ అసహ్యం సుమీ –!" అంటో ఆత్మీయత ప్రదర్శించి,

కామేశ్వరమ్మ "మరే" అన్నట్టుగా తల పంకించడం చూసి మళ్లీ మొదలుపెడ్తూ,

"నువ్వేమన్నా అనుకో ఓర్వలేని మాటలు అనేవాళ్లకి బుద్ధి చెప్పకుండా ఉండలేను నేను మొన్న యశోద మనవడి పెళ్లిలో కొండరమ్మ లక్కలు పేర్లెందుకులే – మన మురళిని గురించి ఎంత అవక తవకగా కూసేరనీ–వినలేక చెవులు గళ్లడినాయనుకో 'వాడు పెద్ద చదువు చదివి పైకొచ్చేడనేగా మీ కుచ్చితమంతా" అని వూరుకోలేక నలుగురికీ నాలుగూపెట్టి నోరు మూయించాననుకో!

అది సరేగానీ నాకు తెలీకడుగుతానూ–ఒకళ్లు మనని ఆక్షేపించే అవకాశం ఎందుకు కల్పించాలి చెప్పు అవ్వాళ ఎదురుగుండా అన్నారు కనక జవాబివ్వగలిగాను కానీ మొహం చాటున మొరిగేవాళ్లని ఆపడం మనతరమా? మురళిగ్గూడా ఆ నాలు గక్షింతలూ వేయించేస్తే ఆ వాగే నోళ్లకి గడియలు వాటంతట అవే పడవూ–" అంటో హితవు చెబుతున్నట్టుగా తీగలాగింది, ఇక డొంక కదలకేం జేస్తుందనే దిలాసాతో

గుట్టు లాగాలని చూసే ఆవిడ పన్నుగడ ఊహించలేనంత అమాయికతా, సులువుగా బుట్టలో పడేంత పసితనమూ లేవు కామేశ్వరమ్మకి

జరిగిన కథ_12 : కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల ఏకైక పుత్రుడు మురళి – రంగనాథం, రాజ్యలక్ష్మమ్మగార్ల ఆఖరి సంతానం మీనాక్షిని మాయమాటలతో మోసపుచ్చి తన కోర్కెను తీర్చుకొంటాడు గర్భం పోగొట్టటానికి చేయించిన నాటు వైద్యం మీనాక్షి ప్రాణాల్ని హరిస్తుంది రంగారావుగారి ఏకైక పుత్రిక హిమబిందు మనసులో స్థానాన్ని సంపాయిస్తాడు మురళి ఫ్రెండ్ రామకృష్ణ స్కూటర్‌మీద ఎక్కి అతన్ని ఆనుకొని కూర్చున్న బిందును చూసిన మురళి ఆమెను తీవ్రంగా విమర్శిస్తాడు ఆ తరువాత వారిద్దరు విడిపోతారు మురళి ఓ పల్లెటూర్లో గవర్నమెంట్ డాక్టర్‌గా పనిచేస్తుంటాడు వయసు తాకిడికి తట్టుకోలేక అక్కడే నర్స్‌గా పనిచేస్తున్న సోఫియాతో కోర్కెలు తీర్చుకుందామనే దురుద్దేశంతో పొత్తు పెట్టుకొంటాడు సోఫియా మరో ఉద్దేశ్యంతో అతనికి తన సర్వస్వాన్ని అర్పించడమే కాకుండా ప్రచారం కూడా చేస్తుంది రౌడీగా చలామణీ అవుతున్న అన్న థామస్‌కు తన పథకం వివరిస్తుంది సోఫియాని వదిలించుకొనే వీలులేక అమ్మ దగ్గరకు పారిపోతున్న మురళిని అడ్డుకొని జరుగవలసిన తతంగమంతా జరిపిస్తాడు థామస్ ఇక చేసేదిలేక ఓ మారుమూల ప్రాంతానికి ఒదిలీ చేయించు కొంటాడు మురళి విషయాలన్నీ కేశవరావ్‌గారి ద్వారా విన్న కామేశ్వరమ్మ లోలోపలే మధన పడుతుంది మురళి చెల్లెలు వసంతలక్ష్మి పెళ్లి ఏర్పాట్లు జరుగుతుంటాయి సుబ్బాయమ్మ మురళి వ్యవహారాన్ని కూపీ లాగటానికి ప్రయత్నిస్తుంటుంది

కానయితే కేశవరావుగారిలా మాటదాటవేయాలని చూడలేదు సుబ్బాయమ్మని అల్లిబిల్లి కబుర్లతో ఏమార్చడం సాధ్యం కాదని తెలుసు నావిడకి

అంచేత ప్రమాదం లేనంతవరకూ వాస్తవాన్ని విప్పిచెప్పి, అ నిజంమాటున మిగతాది మసిపూసి మారేడుకాయ చేసి ఆమెని తృప్తిపరచగలిగితే పరుల అంతరంగ రహస్య సేకరణాదాహంతో తహతహలాడే ఆవిడ మనస్సుకి కొంత ఉపశాంతి కలిగించవచ్చును

ఇంకొక లాభం కూడా వుంది సుబ్బాయమ్మని నమ్మించగలిగితే లోకాన్ని ఒప్పించినట్టే ఖర్చులేని ప్రచార సాధనం సుబ్బాయమ్మ

"నీగ్గాక ఎవరికి చెప్పుకుంటాను ఒదినా నేను తల్లా తోడా నాకు" అంటో మొదలుపెట్టి, మురళి డాక్టరీ చదవటానికి వెళ్ళటమూ, బిందు వల్లో పడటమూ, పెళ్ళిమాటలదాకా వచ్చేక బెడిసికొట్టడం వరకూ కొద్ది కొద్ది మార్పులతో చెప్పుకొచ్చింది

"ఏం చెప్పమంటావ్ ఒదినా ! ఓ సాంప్రదాయం చూడలేదు—డబ్బూ దస్కం ఇవ్వగలవారేనా అనీ చూడలేదు పిల్లాడి మనసుకి నచ్చిన పిల్లగదా చేసేద్దామనే ఉద్దేశంతోనే వెళ్లాం నాకా పిల్లవాటం ముందే నచ్చలేదుస్మీ అబ్బే ఓ వినయంలేదు, వందనంలేదు బొత్తిగా బరితెగించిన పిల్ల కట్టుకో బోయే వాడన్న గౌరవమన్నా లేకుండా మా మురళిని ఎందుకో మా ఎదురుగానే నీలెక్కేమిటన్నట్లు విదిలించి పారేసింది ఇంత చూసినా 'వాడు ఇష్ట పడ్డాడు మనదేం వుంది' అనే అన్నారు మీ తమ్ముడు కానీ మావాడి బుర్రే తిరిగింది ఎర్రగా బుర్రగా వుంటే సరిగాదు కట్టుదిట్టంగా పెరిగిన ఆడపిల్ల యితే తప్ప పెళ్ళాంగా రాణించదన్న సంగతి అప్పటికి మనసున నాటింది గావును, చేసుకోను పొమ్మని మమ్మల్ని తిప్పి పంపేశాడు అప్పట్నించీ పెళ్ళంటే సరి—వేదుతిన్నట్టు పెడతాడు మొహం ఎంత నచ్చ చెప్పినా ఆ పిల్లని మర్చిపోలేకపోతున్నానంటాడు చెప్పీ చెప్పీ ప్రాణం విసిగి వూరుకున్నాం

ప్రేమో పాడో ఈ సుతారపు హొయలన్నీ మనమేనాడన్నా ఎరుగుదుమా పాడా—ఏముహూర్తాన వీడికంట పడ్డదో గానీ ఆ తల్లి పచ్చగా వుండాలిసిన వాడి బతుకుని బంజరు చేసి పెట్టింది

ఇది చాలక మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు ఈ పుకార్లొకటి నిప్పులేకుండానే పొగ పుట్టించేస్తున్నారు ఈ మాయదారి వాళ్ళు నువ్వు నమ్మూ నమ్మకపో వదినా – తింటున్నానేగానీ ఈ వ్యధలతో మనసంతా క్షోభ పడిపోయి తిన్నదంతా నీరయిపోతున్నాదనుకో " అని చెబుతోంటే చివరన సహజంగానే గాద్గదికమైన కామేశ్వరమ్మ కంఠస్వరాన్ని పూర్తిగా బూటకమని కొట్టెయ్య లేకపోయినాగానీ ఎంతో విశేషమున్నదనుకున్నది ఇంత చప్పచప్పగా తేలిపోవటంతో గొప్ప ఆశాభంగంతో పాటు సగం సగం అపనమ్మకం గూడా మిగిలే పోయింది సుబ్బాయమ్మకి

ఆ అపనమ్మకం ఒదలకే సమయం చూసుకుని ఇరుగు పొరుగు వాళ్ళని కూడా విచారించింది

"వచ్చి పోతూనే వుంటాడు మరి మీ మరదలి దంతా గుట్టే అందరూ చెప్పుకునేవేగానీ అంతకన్న ఎక్కువ మాకు తెలీదు" అన్నారు వాళ్ళూను

కొత్త అంశమేమీ దొరకకపోవటంతో ఆకలి తీరని దానిమొస్తరు కొత్త భోగట్టా ఏమన్నా చిక్కుతుందేమోనని మురళి ప్రసక్తి వచ్చినప్పుడల్లా కెలుకుతూనే వుంటోంది

* * *

అభ్యంగనం పూర్తయింది మంగళ చిహ్నంగా వాకిట్లో సన్నాయి సుశ్రావ్యంగా మ్రోగింది

తడి ఆరని కురులు వాలుజడ వేసుకుని, తేట కనులకు వత్తుగా కాటుక దిద్ది, బుగ్గను చుక్క, నుదుట కల్యాణం బొట్టుతో వసంతలక్ష్మి పెళ్లి కూతురయింది

ఆకుపచ్చని పట్టుచీరా అదే రంగు జాకెట్టూ వేసుకుని, మెడకూ చెవులకూ చేతులకూ కెంపుల ఆభరణాలు ధరించి, సిగ్గుతో నిగ్గుతేలిన బుగ్గలూ, పులకరింపులో సన్నగావణికే పెదవులూ ఆభరణాలలోని కెంపుల కాంతితో పోటీ చేస్తూంటే లజ్జాభారంతో



రెప్పలు వాలి నేత్రాలు, నిమీలితాలవుతోండగా పేరంటాళ్ల ఎదట సోఫాలో ఒదిగి కూర్చున వసంత లక్ష్మి సార్థక నామధేయురాలనిపించింది అందరికీ

పసుపు దంచి పాటలు పాడి హారతి ఇచ్చారు ఆ తరవాత ఒక్కరొక్కరుగా ముత్తయిదువలు వసంతలక్ష్మిని ఆశీర్వదిస్తూ అక్షింతలు వేసి కామేశ్వరమ్మ అందించిన తాంబూలం అందుకుని వెళ్లారు

అప్పటికి నాలుగు తడవలు అక్షింతలు వేసి పొమ్మని భర్తని పిలుస్తోంది కామేశ్వరమ్మ

వాకిట్లో షామియానా బిగించేవాళ్లకి సూచన లిస్తూ కేశవరావుగారు ఇదిగో అదిగో అనటమేగానీ ఎంతకీ ఊడిపడలేదు కామేశ్వరమ్మకి చిరాకేసు కొచ్చింది

"రారేమిటండీ మీరు చూస్తే ఏకంగా పెళ్లయాక దీవించేట్టున్నారే" అని వీధి వరండాలోకి వెళ్లి కేకలు పెడుతూ విసుక్కునేసరకి, "వస్తున్నా – వస్తున్నా" అంటో అప్పుడు లోపలికి వచ్చారు

రావటమయితే ఆదరాబాదరా అక్షింతలువేసి అయిందనిపించుకు వెడదామనుకున్నా. పట్టుచీరలో నిండుగా తనంత ఎత్తూ ఎదిగిపోయినట్లు కనిపిస్తున్న కుమార్తెను సంభ్రమంగా చూస్తూ అట్టే నిలబడి పోయారు కేశవరావుగారు

నిన్న మొన్నటి వరకూ భుజాలమీద వూగుతూ గారాబాలు కుడిచిన కూతురు ఒక్కసారిగా పెద్దరిక మబ్బి ఒద్దికగా ఒంగి పాదాలు తాకుతూంటే గుండె నిండిన సంతోషానుభూతితో గొంతు మూగవోయి, "కుమాళ్ల తల్లివై, కుమార్తెల తల్లివై సకలైశ్వర్యాలతో, పసుపు కుంకుమలతో నిండుగా మారేళ్లా వర్థిల్లు తల్లీ" అని మనస్సులోనే దీవించుకున్నారు

మురిసిపోతూ వుండిపోడానికి సమయమేదీ? అయిదు నిమిషాల్లోనే రెండుమార్లు పిలుపులు, "అయ్యగారూ రావాలి" అంటూ

"బావుంది ఎక్కడికి వస్తే అక్కడే పాతుకు పోవటమేనా ..! ఊ – ఊ. కదలండి–కదలండి వాళ్లు కేకలమీద కేకలు పెడుతున్నారు" అంటో కామేశ్వరమ్మ అదిలింపు

కాలం కరిచాక

పరుగెడుతున్నట్టే వెళ్లిపోయారు కేశవ రావుగారు

ఆడపిల్ల పెళ్లంటే మాటలతో వుందా? ఎన్ని ఎనులు! ఎంత చేసినా తరగని పనులు, ఎందరు చేసినా తెమలని పనులు

పెద్ద గుమాస్తాని దగ్గర బంధువుల్ని స్వయంగా ఆహ్వానించడానికి పైవూర్లకి పంపారు చిన్న గుమాస్తాని పెళ్లినాటికి కావాలిసిన అరిటాకులూ, తమలపాకులూ, కూరగాయలూ ధరలు మాట్లాడి బయానా ఇచ్చిరావయ్యా అని ప్రొద్దుటనంగా తోటల దగ్గరికి పంపిస్తే ఇప్పటి వరకూ పత్తాలేదు


ఇలాంటి పన్లకి ఇంటి మనిషి వుంటాడు గదా అని పెత్తండ్రి కొడుకు పార్వతీశంగార్ని పనిమాలా పిలిపిస్తే ఆయన పావుగంట పనిచేస్తే ముప్పావుగంట విశ్రమిస్తున్నాడు

"అమ్మడూ ఓ గ్లాసు మజ్జిగ ఇలా అందుకో" అంటోనో, "ఒరే రాముడూ నా కాళ్లు కాస్సేపు పట్టరా నాయనా" అంటూనో మరిద్దరిని తన చుట్టూరా తిప్పుకుంటున్నాడు, నేరకపోయి పిలిపించేమే అని లెంపలేసుకునేటట్టు

ఒక పక్క షామియానా పని పూర్తికానేలేదు, గాడిపొయ్యి తవ్వడానికి పనివాళ్లు వచ్చేసి మరో పక్క తొందరచేసేరు ఎక్కడ తవ్వాలో ఏమిటో సుబ్బాయమ్మతో సంప్రదించి వాళ్లని ఆవిడకొదిలేసి ఇవతలికి వచ్చేడో లేదో పాత్ర సామాన్లకని వెళ్లిన పనికుర్రాడు "మీరొచ్చి సంతకం పెడ్తేనేగానీ ఆ కొట్టువాళ్ళు ఇవ్వనన్నారండీ" అంటో పుల్లయ్య వేమారం చేసుకొచ్చేడు తప్పేదేమిటని ఆ పని ముగించుకొచ్చేసరికి ఆడిటీనించి ఫోను – ఒకసారి అర్జంటుగావచ్చి వెళ్లమని బయటనించి వచ్చిన అలసటన్నా తీరకుండా అప్పటికప్పుడు మళ్లీ వెళ్లలేక ఒక గంటలో వస్తానని వాళ్లకి సమాధానం చెప్పి ఉస్సురంటూ కూర్చుండిపోయారు కేశవరావుగారు

మూకుమ్మడిగా వస్తున్న పనులతో అష్టావధానం చేస్తున్న ఆయన్ని చూసి అలటకగా నవ్వారు పార్వతీశంగారు

అంతకుముందే అరగజం గ్లాసుతో అరలీటరు



ఐదేళ్ల కఠిన శిక్ష

మనసిచ్చే ముందు మనువాడే ముందు
తెలివిగా వుండాలి ఓ ముద్దు గుమ్మా
రంగులు గుర్తించాలి మురిపాల బొమ్మా

నీ కంటికి నచ్చినట్టే ఆ కథానాయకుడు
నీ మనసు తనవైపు తిప్పేసుకుంటాడు

మూడు ముళ్లూ పడిపోతే వాడే మొగుడైపోతే
అటుపై నీ ఖర్మం వాడి దయ నీ ప్రాప్తం

మొగుడిగా నువ్వతన్ని కోరుకున్న పాపానికి
యావజ్జీవ శిక్ష నువ్వనుభవించాలి

అలాగే ప్రజలారా!

ఎలక్షన్లముందు ఓటు వేసేముందు
తెలివిగా వుండాలి మరిచిపోకండి
రంగులు గుర్తించాలి ఏమరిపోకండి

మీ యింటికి వచ్చినట్టే ఆ ప్రజానాయకుడు
మీ మనసు తనవైపు తిప్పేసుకుంటాడు

ముద్రకాస్తా పడిపోతే అతగాడే నాయకుడైపోతే
అటుపై మీ ఖర్మం వాడి దయ మీ ప్రాప్తం

నాయకుడిగా మీ రతని ఎన్నుకున్న నేరానికి
ఐదేళ్ల కఠిన శిక్ష మీ రనుభవించాలి

— టి. ఎస్. ఎస్. రంగనాథ్

కాఫీ పుచ్చుకుని అరుగుమీద దొర్లుతూ ఆపసోపాలు పడుతున్నారాయన

'మురళి వచ్చుంటే నీకింత హైరానా వుండేది కాదురా అబ్బీ" అన్నాడు "మమ్మ నమ్ముకున్నావ్ నీ ఖర్మ" అన్నట్టు బద్ధకంగా శరీరాన్ని మరో పక్కకి తిప్పుతూ

అప్పటి వరకూ అయిన ఒక్కొక్క ఖర్చు జ్ఞాపకం తెచ్చుకుంటూ లెక్క రాస్తున్న కేశవరావు గారు అసహనంగా ఒకసారి తలెత్తి చూసి తిరిగి వంచుకున్నారు

గుర్తుకు రాకూడదని ఆశపడుతున్నకొద్దీ వీళ్లందరికీ వాడి స్మరణే మాటిమాటికీ

"అవును" అన్నారు ముభావంగా

"కొడుకొచ్చి భారం ఎత్తుకునేటంత అదృష్టమా తనకి? పెట్టి పుట్టాలి దేనికయినా" మనసు వికలమై పనిముందుకు సాగక పుస్తకం మూసి పరధ్యానంగా గతకాలపు పునరావృతాలోచన ల్లోకి వెళ్లిపోయారు కేశవరావుగారు

* * *

ఏడాదిక్రిందట మురళి దగ్గర్నించి పిడుగులాంటి ఉత్తరం, "నన్ను సస్పెన్షన్లో పెట్టారు కొంచెం డబ్బు అవసరమయింది దయచేసి పంపగలరా" అని

"ఆఖరికి వాడి గతి ఈ కాడికి తేలిందా?" కామేశ్వరమ్మ గగ్గోలెత్తిపోయింది

ఒక్క అడుగులో శిఖరాగ్రాన్నధిరోహించే సమయంలో కాలుజారి కొంత కిందకు దిగజారి నందుకే చింతిస్తుంటే, అంతలో కాలికింది రాయి తొలిగి పూర్తిగా అగాధంలోకి పడిపోతున్న వాడిలా వుందామె స్థితి.

"ఎప్పుడో ఉద్ధరిస్తారు. ఏదో ఒరగబెడతారు అని పిల్లలు—పిల్లలని తపించిపోతారు. వాళ్ళు పుట్టి పెరిగేకొద్దీ కష్టాలూ కన్నీళ్లే తప్ప వాళ్లవల్ల ఒక్క పిసరు సుఖంలేదు." 'నిట్టూర్పు ఆగలేదు తనకి.

"అయినా అన్నిటికీ వాళ్లే పూర్తిగా కారకులు అంటానికీ వీల్లేదు. ఇందులో స్వయంకృతాపరాధం మాత్రం లేదా?"

మనియార్డరు చేయబోతే తనని వారించి, "పంపటంకాదు. మీరు వెళ్ళండి. ఈ గ్రహచార మెందుకు పట్టిందో కనుక్కురండి" అన్నది కామేశ్వరమ్మ.

పెద్దనుస్తీపడి లేచిన దానిలా వడలిపోయిన ఆమెనిచూస్తే జాలేసింది.

అసలు మురళి ఆ కులంతక్కువ పిల్లని పెళ్లాడి నప్పటినించే పాపం భార్య అతిశయం ముప్పాతికపాలు తరిగిపోయింది. కొడుకు ప్రసక్తి ఇంట్లో తేడానికే భయపడుతోంది.

"మన అబ్బాయికి..." అనేలోగానే "ఇస్సు—" అంటుంది. ఆమెకే అనేమిటి—తమకూ అదోవిధమైన సంకోచం ఏర్పడిపోయింది. స్వంత కొడుకు విషయం మాటాడుకోవాలెనంటే గోడలకు చెవులుంటాయేమో నన్నట్టు రహస్యంగా గుసగుసలాడుకుంటున్నారు.

కొడుకు మత్రభష్ఠత లోకానికి వెల్లడయితే అది కూతురు జీవితానికి చెరుపు చేస్తుందన్న జడుపే అసంకల్పితంగా తమ గొంతులని నొక్కేస్తోంది.

మొదట్లో మురళి తమ ఇంటికి రావటాన్ని కూడా సహించలేకపోయేది కామేశ్వరమ్మ. అలా అని మొహాన్న "రావద్దు" అనటాని చెప్పనూలేక సతమత మయ్యేది. దగ్గరజేరిన కొడుకుతో ముభావంగా వుండి పోయేది.

మురళి తిప్పలు మురళివి. తల్లీ తండ్రీ ఈ పెళ్లివల్ల తనని ఎక్కడ వెలేసినట్టు ఎడంచేసేస్తారో అని అతని బెంగ. తల్లి ఉదాసీనం అతన్ని మరీ బేజారు చేసేది. ఆదివరకు ఎప్పుడోగానీ రానివాడు ఇప్పుడు తల్లిని ప్రసన్నం చేసుకోను ప్రతీ పండక్కీ పిలవకుండానే హాజరవుతున్నాడు. మధ్య మధ్యలో "చూడాలనిపించింది" అంటూ సెలవుపెట్టి మరీ దిగిపోతున్నాడు.

"వాడు హఠాత్తుగా రావటం మానుకుంటే మాత్రం అందరికీ అనుమానంరాదా ? మామూలు గానే వస్తూ పోతూ వుండనీ—అయినా వాడుమాత్రం ఏంచేస్తాడు—పరిస్థితులలా వచ్చినై మరి—" అంటూ తను నచ్చచెప్పగా చెప్పగా అవుననిపించి కాబోలు సమాధానపడ్డది కొన్నాళ్లకు. అదిన్నీగాక ఎంత కాదనుకొన్నా కడుపు తీపిమాత్రం ఎక్కడకుపోతుంది!

కాగా హెచ్చరించాలిసిన అవుసరం లేకుండానే మురళి కూడా తర్వాత తర్వాత అర్థం చేసుకున్నాడు.

తాను సాంఘికమైన కట్టుబాటును అతిక్ర మించినవాడు. సాంప్రదాయాలూ, పూర్వాచారాలూ



పట్టుకు వేలాడుతున్న పెద్దలు తను చేసిన సమాజ వ్యతిరేకమైన పనిని ఆమోదించరు.

వారి కన్నెర్ర కట్టుబాటుయొక్క చిరిదాటి వచ్చిన తనని ఏమీ చెయ్యలేకపోవచ్చును. కానీ ఇంకా ఆ కట్టడిలోనే మసులుతున్న తన కుటుంబాని కది చేటుతేక మానదు

పరువు ప్రతిష్ఠలమాట అటుంచి ముఖ్యంగా తన మత భ్రష్టత చెల్లెలి వివాహానికి గొప్ప ఆటంక మవుతుందని గ్రహించుకున్నాక మురళి అసలే కృంగి వున్నవాడు మరీ ముడుచుకు పోయాడు

"చేతులు కాలేక విచారించినందువల్ల ప్రయోజనమేముంది ప్రస్తుత కర్తవ్యం ఆలోచించాలి గానీ—" అని తను ఓదార్చినమీదట తెప్పరిల్లుకుని తన జాగ్రత్తలు తను తీసుకున్నాడు

ప్రయత్నించి దూరంగా ఇతర రాష్ట్రానికి బదిలీ చేయించుకున్నాడు తరచూ రావటం తగ్గించేశాడు వచ్చినా తను అపకారం తలపెట్టిన వారితోనే ఉపకారం పొందవలసి వచ్చిన వాడిలా బిడియంగా, పరాయిగా మెదులుతున్నాడు

"పెళ్ళెప్పుడయ్యా" అని అలవాటుగా పరామర్శించే వాండ్లను మజ్నూలా పోజుపెట్టి, "ఈ జన్మకి ఆ కోరికలేదు" అంటో ఓ వెర్రినవ్వు నవ్వి, తాము చెబుతున్న భగ్నప్రేమ తాలూకు కథకు అతికేలా చూసుకుంటున్నాడు

కనీసం ఉత్తరాల్లో కూడా 'నేను క్షేమం' అని రాస్తాడే తప్ప 'మేము క్షేమం' అని రాయడు అతనొచ్చినప్పుడైనా ఇంట్లో వాళ్ళెవరూ వారి సంగతులేమీ కదల్చరు పోనీ నోరు విప్పి 'మేమిలా' అని అతను చెప్పబోడు

పసితనం ఒదలని కుతూహలంతో వసంతలక్ష్మి అప్పుడప్పుడూ రహస్యంగానే అన్నగారికి—తనుచూడని ఒదినగారిని గురించీ, ఇలా వుంటారు—అలా వుంటారు అని మనసులోనే ఊహించుకు సరదాపడుతూండే అన్న పిల్లల గురించీ అడుగుతూంటుంది

కాలం కరిచాక

"నోరు ముయ్యి" అని కూతుర్ని కసిరినా చెవులు రిక్కించి వింటోనే వుండేది కామేశ్వరి — కొడుకు ఏం చెబుతాడో అని

తను ఒకటే కనిపెట్టాడు—నవ్వుతూ నవ్వుతూ ఉన్నవాడు ఒక్కమాటు మంచుగడ్డ తాకించినట్టు బిగుసుకుపోయి సరిగా రాని పాఠాన్ని మధ్య మధ్య ఒకరు అందిస్తుంటే ఎలాగో ఒప్పచెప్పి అయిందనిపించుకున్నట్టు — వసంతలక్ష్మి "అవునా" అంటే, "అవునవును" అంటూనూ, "ఊ — ఊ"లతోనూ, రెండు ముక్కలు చెప్పి ఆగిపోతూనూ చెప్పేవాడు మురళి తనవారి వూసులు

ఆ వాలకం చూస్తే వాడా సంసారంలో సుఖపడటంలేదనిపించేది తనకు

వాడంతట వాడు తన కష్టసుఖాలు చెప్పడు, తామూ అడగరు, ఇకవాడి కాపురమెలా వుండేందీ తమకు తెలిసే ఆస్కారమెక్కడ ?

ఒకే ఒక్కసారి తనతో తప్ప తనవారితోటి అనుబంధం పెంచుకోవటం మాకు నిషిద్ధం అన్న వయినం విస్మరించి, పెద్దకొడుకు పుట్టినప్పుడు, 'అచ్చం నా పోలికేనమ్మా — ఆ కళ్ళూ ముక్కూ ఆ నుదురూ అన్నీ — నన్ను ఫొటో దింపినట్టుగానే వుంటాడు' అంటో పుత్రోత్సాహంతో తల్లికి చెప్పుకుపోతూ, "ఒక్కసారి అమ్మా, మీరూ వచ్చి చూసి పోకూడదా నాన్నగారూ ?" అన్నాడు తనతో తటపటాయిస్తూనే

వంశోద్ధారకుడు ఉద్భవించాడు క్షేత్రం ఏదయినాగానీ అది తన వంశ బీజాంకురమే క్షణం హృదయం స్పందించిన మాట వాస్తవం "చూసి రావాలి" అన్న కోరికతో గుండె గుబగుబలాడటమూ నిజమే

ఆ మాటే పైకన్నాడు "ఏ యాత్ర ఒంకనో ఒకసారి వెడితేనేమి ? ఎవరికి తెలుస్తుందీ ?" అని మనుమడు కలిగాడన్న వార్త ఎంత సంతోషం కలిగిస్తున్నా ఈ సూచనకి మాత్రంససేమిరా అన్నది కామేశ్వరి

"మీరేం మాట్లాడుతున్నారో మీకు తెలుస్తోందా ? పెదవి దాటితే పృథివి దాటుతుందని నోట్లో మాట బైటికి రానివ్వటానికి నేను వెనకాడుతోంటే మీరెంత ధైర్యంగా రాకాపోకా గూడా సాగిస్తానంటున్నారూ ? చాల్చాలు" అని తనని కోప్పడింది

"లోకం సంగతి మీకేం తెలుసనండీ ! మామూలు కళ్ళతో వాళ్ళ పని చూసుకుంటూనే ఎక్సరే కళ్ళతో ఇతరుల్ని కనిబెడుతూంటారు" అని అనుభవంగా హెచ్చరించింది

"ఇంత జాగ్రత్తగా వుంటుంటేనే పూర్తిగా తెలియకపోయినా చూచాయగా ఆనవాలు కడుతున్నారు ఇక మనం కళ్ళు మూసుకుని ఎవరూ చూట్టంలేదనుకుని పాలు తాగితే ఈ తెరచాటు గూడా పోయి బట్టబయలవుతుంది" అని భయపెట్టింది

తన మాటలకి కొడుకు చిన్నమొహం చేసుకుంటే, "ఒరే నాయనా నాకు మాత్రం అపేక్ష లేదనుకున్నావురా — ఇదే నీ పెళ్ళి సరయినదయి, ఆ కోడలేకన్నట్టయితే వూరంతా పంచదార చిలకలు పంచిపెట్టుకునేదాన్ని ఏం చేస్తాం నీ బతుకట్టా బుగ్గయింది నా ఖర్మమిట్లా కాలింది ఇంట్లో ఒకడు భ్రష్టుడయితే ఆ మచ్చ ఆ కుటుంబంలో అందరికీ అంటించడం లోకరివాజు నీ పాపం మాకూ అంటుతుంది నీతోపాటు మేమూ కులం చెడినట్టే అది దాచుకోవాలి తప్పదు ఎందుకంటావేమో — ఇంకా మా ఎదాన ఇది ఒకత్తి వుంది నువ్వు ఎవరిని కట్టుకున్నావో తెలిస్తే దీన్ని కులం గోత్రం వున్న వాడెవడూ చేసుకోడు దీని బతుకూ నీ బతుకులాగే అధ్వాన్నమవుతుంది జీవితాంతం మాకు పడి ఏడుస్తుందది అందుకనిరా నేనింత గట్టిగా మాటాడాలిసి వస్తోందీ" అంటో కళ్ళొత్తు కొంటో సమాధానం చెప్పుకుంది

అంతే మురళి మరెన్నడూ పిలిచేటంత సాహసం చేయలేదు

రెండేళ్ళ తరవాత రెండోవాడు పుట్టాడు ఆ కబురు చెప్పి, "అమ్మా — పెద్దాడు కబుర్లు ఏం కొట్టిపోస్తున్నాడనీ" అంటో ఆశగా తల్లి వంక చూశాడు బింకం బెసకనివ్వలేదు తల్లి


అట్లాంటి కామేశ్వరమ్మ నేటికి ఆ బిగింపంతా సడలించేసి సంధికి ఒప్పుకుంటున్నట్టు వెళ్ళిరమ్మంటున్నది

పరిస్థితుల ప్రభావమంటే ఇదే

బయలుదేరక తప్పిందికాదు. వెళ్ళేది కొడుకింటికయినా ఏదో తప్పుపని చేయబోయేటప్పుడుండే బెరుకు లోపల

ఎవరొచ్చి అడిగినా పనిమీద ఏ వూరో వెళ్ళారని చెప్పమంటోంది కామేశ్వరి కూతురితో — ముందు జాగ్రత్త కోసరం అంత దొంగబతుకయిపోయింది తమది

(ఇంకా వుంది)




కవితాగానం చేసే కళ్లకు...
ఐటెక్స్
అపురూప సౌందర్యంతో పొంగిపోయే
యవ్వనంతో మురిపించే వనితల వదనాలను
ఆకర్షించే అతివల కళ్లను, ఆనందంగా
కొనచూపులతో నటనమాడించేది ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక అందాలు చిందేటి
యువతుల కళ్లను దోషమేమీ చేరనీయక
చల్లగా కాపాడుతుంది...
చూపులనే మాటలుగా మార్చే ఐటెక్స్
ఐటెక్స్ 39 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
EYETEX
REGD.
Eyetex
REGD
అరవింద్ లాబొరేటరీస్ మద్రాసు 600 033
Imageads AL 1293 Tel

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎం. వి. ఎస్ - తణుకు

మీతో నా సమస్యలను పూర్తిగా లెటర్సులో వర్చించాలని ఉంది మీతో స్నేహం దీనివల్ల మీకు.. నా యీ పెన్ ఫ్రెండ్‌షిప్ కోరికను కాదనకండి.

★ బాగుంది నాయనా, నీ కోరిక నేనేం చిన్న పిల్ల ననుకుంటున్నావా కలం లేఖలురాస్తూ కూర్చో డానికి! నేను ముఖ పరిచయం లేనివారికి ఉత్తరం వ్రాయను మీరు ప్రశ్నావళికి వ్రాయండి ప్రత్యేక సమాధానం ఎదురు చూడకండి!

వి. ఎల్ ఎన్ ఎస్ - కొండపల్లి

నీతి నిజాయితి న్యాయం ధర్మం యివన్నీ సమాజంలో నానాటికీ మంట కలిసిపోయాయి. ఏమంటారు?

★ పూర్తిగా కాదు ఎక్కువగా కన్పిస్తాయి దుర్గంధం త్వరగా అంతటా వ్యాపించినట్టుంటుందే గాని సుగంధం సన్నగా ఎక్కడో విస్తరించడానికి పాట్లు పడుతూనే వుంటుంది. అలాగే నైతిక విలువలూ—అంత సులభంగా పూర్తిగా చావవు

వి వి. ఆర్. కె. - తిరుపతి

నవీన నాగరికతా వ్యామోహితులైన కొందరు పెళ్ళికిముందు గాజులు బొట్టు లేకుండానేవుంటారు ఆ స్త్రీకి పెళ్ళయి భర్తపోతే—చిన్నతనంనుంచి వుండే గాజులు బొట్టు ఎందుకు తియ్యం అంటారు ఎందుకు?

★ పెట్టుకోకపోవడం ఇష్టాయిష్టం.

పెట్టుకోరాదనడం — జులుం పరదాకి పెట్టుకోకపోవడానికీ, పెట్టుకో కూడదని శాశించ డానికీ తేడా లేదా?!

వి. యు. ఎమ్. - కాళీబుగ్గ

జీవితంలో అనుకున్నవన్నీ జరిగితే దేవుళ్లని మరిచిపోతారని, అందుకే కొంతకాలం కష్టాలు, కొంతకాలం సుఖాలు అని మా అమ్మ అంటుంది ఇది నిజమా?

★ దేవుడున్నాడా లేదా? ఉంటే ఇలా ఎందుకు చేస్తాడు జరగనిస్తాడు? అన్న మీమాంసలో పడకుండా ఆలోచిస్తే అమ్మగారి మాట — లోకానుభవంతో చెప్పినదే

కృష్ణవేణి - విజయవాడ

జీవితం విలువైనది వృధా చేయకు, కన్నీటి ధారలతో బలి చేయకు అన్నారొక కవిగారు జీవితం బరువైనది అన్నారొక రచయిత ఎవరు కరెక్ట్?

★ ఇద్దరూను కవికీ రచయితకీ ఆట్టే తేడా లేదు ఏడుస్తూ కూర్చోకూడదనీ, కష్టంగా వున్నప్పుడే — గబగబ కదలాలనీ — ఇద్దరి భావమూను

కళ్యాణి - బెండమూర్లంక

నీ లీల పాడెద అనే ఆరుద్రగారి పాట సగం రాసుకున్నాను పూర్తిపాఠం రాసి పంపించరూ, ప్లీజ్

★ సారీ. సినిమా పాటలు, సినిమా చిరునామాలు, సినిమా విశేషాలు చెప్పడానికి — బోలెడు పత్రిక లున్నాయి వాటికి రాయండి సవివరంగా చెప్తారు

వి. వి ఆర్. - నూజివీడు

మనిషిని మనిషి ఎందుకు గౌరవిస్తాడు? దేన్ని చూసి?

★ కొందరు దుస్తులు చూసి, కొందరు జేబులు చూసి గౌరవిస్తారు కాని విజ్ఞులు బుద్ధి చూసి గౌరవిస్తారు

ప్రేమకు అర్థం ఏమిటి?

★ ఏం లేదు, ప్రత్యేకించి ఏ ఒక్కరినో—యీ ప్రపంచపు ఒడిదుడుకులనుంచి ఆదుకోవాలని అనిపించడం

ఎం. వి. ఆర్. - సికింద్రాబాదు

పూర్తిగా చదవకనే బాగులేదు, బాగుంది అనేస్తారు. దీన్ని ఏమనాలి?

★ అందుకే 'సగం' పూర్తయిన పని మూర్ఖులకి చూపెట్టకూడదు

ఎం. ఎస్. ఆర్. - బైపల్లి

ఈ చరిత్ర ఏ సిరాతో వ్రాస్తే?

★ వారి యిష్టాయిష్టాలు, అభిరుచులు నిండివుంటుంది!

ఎమ్. ఆర్. ఆర్. - కొవ్వూరు

ఒక ఆడది సహాయం చేస్తే ఆమె ఋణం ఎలా తీర్చుకోవాలి?

★ ఆడదాని ఋణం ఎవరూ తీర్చలేరు అందుకే మనిషిగ సాటి మనిషిగా చూసి కృతజ్ఞత చూపండి చాలు!

కబీరు - అనంతపురం

పురుషులు స్త్రీలను గౌరవించాలంటే ముందు స్త్రీలు స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలి తాము సెక్సు సాధనాలుగా మాత్రమే స్త్రీలు భావించు కున్నంతకాలం—యిలా పురుషునిచేతి కీలుబొమ్మలుగా, వంచకుల చేతిలో గురి కావలసిందే

★ ఏం? పురుషులంతా సాటి పురుషులని గౌరవంగా చూసేస్తున్నారా? సమానం అనే భావిస్తున్నారా? ఏంలేదు. ఆడదాన్ని మనిషిగా చూడడానికి కష్టపడి అలవాటు చేసుకోవలసిన అవసరం వుంది అలవాట్లు మార్చుకోడం ఎంత కష్టమో మీకు తెలియదా? ఇక సెక్సుసాధనాలుగా మాత్రమే చూస్తున్నారుగాని స్త్రీలలా అనుకోడం లేదు పురుషుణ్నిచూస్తే స్త్రీకి 'సెక్స్' జ్ఞాపకానికి రాదు మరి మగవాని కెందుకలా ఆడదాన్ని చూస్తే అనిపించాలి ఆడది సెక్సు సాధనంగా మాత్రమే భావించడంవల్లకదా! మారవలసిన దృక్పథం మీది

నీలకంఠం - వడకండ్ల

బంధువులుగాని స్నేహితులుగాని కట్నం తీసుకొని చేసుకుంటున్న పెళ్ళికి మిమ్మల్ని ఆహ్వానిస్తే ఏం చేస్తారు?

★ తెలిస్తే—వెళ్లను! కాని కట్నం ప్రస్తుతం చీకట్లో నల్లపిల్లి కదా?! ఎవరు చెప్తారు?

స్త్రీకి స్వతంత్రం వున్నా తప్పకుండా మగవాని రక్షణ కావాలి మీరేమంటారు?

★ రక్షణ యిచ్చాం కదా అని స్వతంత్రం ఎందుకని అడిగే అల్పత్వం వుండకూడదు!







రమణశ్రీ

బొమ్మా-బొరుసు

ప్రభాకర్

నిర్మల నా అనురాగ రాశి, ప్రేమదేవత, హృదయరాజ్ఞి అనుకున్నాను ఒకరోజు. అలా ప్రతి రోజు అనుకోవాలనుకున్నానుగూడా! అన్నట్లు అసలు నిర్మలతో నా పరిచయం చెప్పకుండా మిగిలిన విషయాలు చెబితే అది అసంపూర్తి కథే అవుతుంది.

మేం ఆ వాటాలోకి అద్దెకొచ్చేటప్పటికి ప్రక్క వాటా ఖాళీగానే వుంది. దాదాపు అయిదు నెలల తర్వాతనుకుంటా, ఆ వాటాలోకి ఎవరో వచ్చారు. ఆ రాత్రి భోంచేస్తున్నప్పుడు అమ్మ చెప్పింది 'వాళ్ళూ మనవాళ్ళేరా' అని. ఆవిడకు మడీ ఆచారం ఎక్కువ. ఇరుగు పొరుగు తనవాళ్ళయితే ఆ ఆచారానికి విఘాతం కలగదని ఆవిడ అభిప్రాయం. ఆ తరువాత ఆదివారం తీరిగ్గా యింటివద్ద కూర్చొన్నప్పుడు ప్రక్కవాటాలో ఓ 'మెరుపు' వున్నట్లు పసిగట్టాను. నాముందు తళుక్ తళుక్‌మంటూ రెండుసార్లు మెరిసింది కూడా ఆ మెరుపు.

గదిలో కూర్చొని ఆఫీసులో మిగిలిపోయిన డ్రాఫ్టింగ్ పూర్తి చేసుకుంటున్న సమయంలో ఆకస్మాత్తుగా గదిలోకి దూసుకువచ్చింది మెరుపు. నన్ను చూసి క్షణకాలం నిర్ఘాంతపోయి 'సారీ,

అత్తయ్యగారున్నారనుకున్నాను' అంటూ తళుక్కున మాయమైంది.

మెరుపు మాటలు రసగుల్లాలుకన్న తీయగా వున్నాయి. ఆమె 'అత్తయ్యగారు' అని అన్నది మా అమ్మనే అనుకునేసరికి నా వూహాలు తెలుగు సినిమాలోని కలల సీనులోకి వెళ్ళిపోయాయి.

మరోసారి నేను ఆఫీసునుండి యింటికి వచ్చే టప్పటికి అమ్మతో బాతాఖానీ కొడుతూ కన్పించింది మెరుపు. నన్ను చూడగానే చటుక్కున లేచి నిలబడింది.

"అరె! అలా నిలబడిపోయారేమిటి? కూర్చోండి. ఫర్వాలేదు" ఎక్కడ మాయమైపోతుందోనని కంగారుగా అన్నాను.

కూర్చోలేదు. "అత్తయ్యగారూ, వెళ్ళొస్తానండీ" అంది నేల చూపులు చూస్తూ.

నవ్వాను నేను. "నేను మీ అత్తయ్యగారి అబ్బాయినే నా పేరు ప్రభు" అన్నాను.

చురుగ్గా నా కళ్ళలోకి చూసి చటుక్కున మాయమయిందా మెరుపు.

ఆ మెరుపు పేరు నిర్మల అని తెలుసుకోవడానికి ఎంతోసేపు పట్టలేదు నాకు.

ఆ తరువాత చాలామంది యువతీ యువకులు దగ్గరైనట్లే మేమూ దగ్గరయ్యాము, పుస్తకాల దగ్గర!

మా ఆఫీసులో దాదాపు పదిమంది స్త్రీలు పని చేస్తున్నారు. అందులో ఆరుగురు అవివాహితులే! అయినా నా దృష్టిని నిర్మల ఆకర్షించినంతగా మరెవ్వరూ ఆకర్షించలేదు దానికి నిర్మల అంద చందాలేగాక ఆమె నడక ప్రత్యేక కారణం అని చెప్పకోవచ్చు. అన్ని అవయవాలు సమపాళ్ళలో పోత పోసినట్లుండే నిర్మల నడుస్తుంటే ఏ అప్సరసో శాపవశాత్తూ దివినుండి భువికి వచ్చి వుండవచ్చనిపిస్తుంది

నిర్మల అప్పుడప్పుడే పేరు తెచ్చుకుంటున్న నాట్యకత్తె — భరతనాట్యంలో ప్రవీణురాలేగాక చిన్న స్కూల్ ప్రారంభించి ఓ పదిమంది పిల్లలకు భరత నాట్యం కూడా నేర్పుతోంది.

క్రమేపీ మా అమ్మ లేకపోయినా నిర్మల మా యింటికి వస్తూ పోతూనే వుంది ఆదివారంపూట గంటల తరబడి నవలలమీదా, సినిమాలమీద మాట్లాడుకొనేవాళ్ళం నాకు పెద్దగా పుస్తకాలు చదివే అలవాటు లేకపోయినా నిర్మల కోసం మా ఆఫీసు లైబ్రరీకొచ్చే ప్రతిపుస్తకాన్ని విధిగా పట్టు కొచ్చేవాడిని నిర్మలకూడా వూరుకునేదికాదు తను ప్రదర్శన యిచ్చే ప్రతి కార్యక్రమానికి ఆహ్వానం యిచ్చి విధిగా రమ్మని శాసించేది.

నిర్మలతో పరిచయం వృద్ధి అవుతున్నకొలదీ నా హృదయ స్పందనం పెరగనారంభించింది మదిలో ఆలోచనలు సుళ్ళు తిరగడం ప్రారంభించాయి. చివరకు ఒకరోజు నిర్మల కన్పించకపోతే పిచ్చెత్తి పోయినట్లనిపించే స్థితికి చేరాను. అయితే నిర్మలలో ఆ భావమేమీ వున్నట్లు కన్పించేది కాదు స్వచ్ఛంగా నవ్వేది చిన్నపిల్లలా మాట్లాడేది నేను అర్థంకాని సంక్షోభంలో చిక్కుకున్నాను

పుస్తకాలు యిస్తూ అప్పుడప్పుడు వేళ్ళ్రవేళ్ళు

బొమ్మా – బొరుసు

తగిలించేవాడిని. అయినా నేను ఆశించే 'రియాక్షన్' నిర్మలలో కన్పించేది కాదు ఇక ఉండబట్టలేక పోయాను. ఓ రోజు పుస్తకాలు ఇస్తూ చటుక్కున రెండు చేతులూ పట్టుకున్నాను ఉలిక్కిపడి నా కళ్ళలోకి చూసింది నిర్మల.

"ఐ లవ్ యూ నిర్మలా" అన్నాను ఉద్వేగంగా.

సమాధానం చెప్పకుండా చేతులు విడిపించుకొని మౌనంగా వెళ్ళిపోయింది ఆ క్షణంలో 'ఛ, ఎందుకలా ప్రవర్తించానా' అన్పించింది. ఇక నిర్మలతో అదే చివరి సంభాషణ అనుకున్నాను ప్రతిరోజూ మేం మాట్లాడుకొనే మేడమీదకు వెళ్ళి దిగులుగా కూర్చున్నాను.

ఇంతలో వూహించని మెరుపులా వచ్చింది నిర్మల

"సారీ నిర్మలా, అనుకోకుండా. "సంజాయిషీ చెప్పబోయాను.

నవ్వింది నిర్మల. కలువపూవు నవ్వితే, వెండు జాబిలి నవ్వితే, పండువెన్నెల నవ్వితే ఎలావుంటాయో తెలియదుగానీ, నిర్మల నవ్వితే అవన్నీ గుర్తుకు వస్తాయి.

"ఫర్వాలేదు. అసలు మీ ఉద్దేశ్యమేమిటి?" సూటిగా అడిగింది.

"ఏ విషయంలో?" అడిగాను అయోమయంగా.

"అదే, నా విషయంలో" అంది.

తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాను. "నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను, పెళ్ళి చేసు కుంటాను ప్రామిస్" చేతిలో చేయివేస్తూ చెప్పాను.

మెరుపు'లాంటి నిర్మల కళ్ళలో మరో వింత మెరుపును చూశాను ఆ రోజు.

ఆ తరువాత నిర్మల కాస్త 'నిమ్మా' అయింది పుస్తకాలకోసం నిమ్మా రాకపోకలు ఎక్కువయ్యాయి. మా చనువు కాస్త పెరిగినమాట వాస్తవమే గానీ, కాని పని ఎన్నడూ చేయలేదు మగవాడిగా నా మనసు తొందరపడినా నిర్మల ఎప్పుడూ ఆ అవకాశం యిచ్చేదికాదు. 'తాళిగట్టిన తరువాతే'నని చిరు కోపంతో మందలించేది.

అన్నీ సవ్యంగా జరిగివుంటే ఆరునెలల్లో మా పెళ్ళి జరిగివుండేదే బహుశా అప్పుడు మీకు యీ కథ చెప్పవలసిన అవసరం కూడా వచ్చేదికాదు

ఒకరోజు నేను మేడమీద కెళ్ళేటప్పటికి అక్కడ నిర్మల వుంది రోడ్‌మీద వెళ్తున్న బస్సులో ఎవరికో 'టాటా' చెబుతోంది. బహుశా మిత్రురాలనుకున్నా బస్సెళ్ళిపోయిన తర్వాత యిటు తిరిగి నన్ను చూసిన నిర్మల ఉలిక్కిపడింది 'ఎంతసేపయింది వచ్చి?' అడిగింది తత్తరపాటుగా. 'ఇప్పుడే వచ్చా'నన్నాను ఏమీ తొణక్కుండా ఆ సాయంత్రమంతా ఏమిటో బెరుగ్గా, అన్యమనస్కంగానే మాట్లాడింది

నాకు రాకూడని అనుమానం రానే వచ్చింది తప్పు చేయని మనుషులు ఎప్పుడూ కంగారుపడరు ఆ తరువాత రహస్యంగా నిర్మలను పరిశోధించాను నా అనుమానం నిజమేనని తేలింది బస్‌లో ప్రతి రోజూ వెళుతున్న ఓ యువకుడికి నిర్మల వీడ్కోలు చెబుతోంది. అతగాడు హిందీ సినిమా హీరోలా వుంటాడు ఉన్నమాట చెప్పాలంటే నామీద చాలా బావుంటాడు

నిర్మల మా యింటికి రాకపోకలను బొత్తిగా తగ్గించేసింది ఏదైనా అవసరంవుంటే సరాసరి అమ్మతోనే మాట్లాడుతోంది నా గుండెల్లో బడబాగ్ని రగిలింది, అగ్నిపర్వతాలు ప్రేలాయి నేను చేసిన తప్పేమిటి? ప్రేమించాను. పెళ్ళి చేసుకుంటా నన్నాను అదే నేను చేసిన తప్పా? ఒకవేళ నేనేదైనా తప్పుచేస్తే చెప్పొచ్చుగా? పోనీ నా మీద తనకిష్టం పోయిందని చెప్పొచ్చుగా

మొత్తంమీద స్త్రీ బుద్ధి చంచలం అన్పిం చింది మగవాడికి మనసనేది ఉండదనుకుంటారు.

నిర్మలను ఎంత అసహ్యించుకొందామనుకున్నా అది నా శక్తికి మించిన పనే అవుతోంది. ప్రేమించిన హృదయం ద్వేషించనంటోంది అంతేకాదు, తన ప్రేమను చంపుకోలేనని మారాం చేస్తోంది మనసును చంపుకోలేక నాలుగైదుసార్లు నిర్మలను పలుకరించాను. చాలా ముక్తసరిగా మాట్లాడింది కారణమేమిటని నిగ్గదీసి అడిగాను మాట్లాడకుండా పారిపోయింది. ఇప్పుడు నిర్మల మెరుపులా లేదు వురుములా వుంది.

ఆ రోజు నిర్మల యింట్లో వాళ్ళంతా పెళ్ళికి వెళ్ళారు అదే పెళ్ళికి మా అమ్మగారు కూడా నిర్మల తల్లి బలవంతంమీద వెళ్ళారు ఆ యింట్లో నిర్మల ఒంటరిగావుంది ఈ యింట్లో నేనూ ఒంటరిగానే వున్నాను. ఆ రోజున అటో యిటో తేల్చేద్దామని నిర్మల యింటికి బయలుదేరాను.

గుమ్మం దగ్గరకు వెళ్ళేసరికి ఏవో మాటలు విన్పించాయి నిర్మల గొంతుతోబాటు ఓ మగ గొంతు విన్పిస్తోంది. తలుపు తట్టకుండా వెనక్కు తిరిగి, మళ్ళీ కుతూహలం చంపుకోలేక తలుపు సందులోంచి చూశాను

ఘోరం! ఆ దృశ్యం మీకు చెప్పలేను నిర్మల— అతనూ, ఒకరి కౌగిలిలో ఒకరు ఎన్నో నీతులు నాకు నూరిపోసిన నిర్మల బరితెగించి తన యింటిలోనే పరాయి పురుషునితో

భగవాన్, నా గుండెల్లో ప్రబద్ధలయిన అగ్ని పర్వతాల్లోంచి వుబికివచ్చే లావా కన్నీళ్ళుగా మారి ప్రవహిస్తోంది ఎంతో గాఢంగా ప్రేమించాను ఇప్పుడు ప్రేమించిన పడతిని మరచి బ్రతుక గలనా? చెప్పండి మీరే చెప్పండి?

నిర్మల

కన్నెవయసు పిల్ల తన కాబోయే భర్తలో ఏమేమి వుండాలని కలలు కంటుందో అవన్నీ సమ పాళ్ళలో వున్నాయి ప్రభాకర్‌లో అతనితో అయిదు నిమిషాలు మాట్లాడిన తర్వాత మనసు పారేసు కోకుండా మరలి రావడం ఏ కన్నెపిల్లకూ సాధ్యం కాదని నా అభిప్రాయం! అలాంటి ప్రభాకర్ నా 'ప్రభు' అవుతానని అన్నప్పుడు నేను పొందిన మధురానుభూతి వర్ణనాతీతం ఆ రోజు కోసం క్షణాలు లెక్కబెట్టుకొనేదాన్ని ప్రభు మాటలు, చిలిపి చేష్టలు, తుంటరి తూపులు నన్నెంత అల్లరి పెట్టేవంటే, ఒక్కసారిగా యీ సాంప్రదాయపు కట్టుబాట్లను తెంచుకొని 'చలం మైదానం'లో

ప్రభుతో కాపురం పెట్టేద్దామనిపించేది అయినా అంత సాహసం నా వయసుకువున్నా, మనసుకులేదు

ప్రతి నాణానికి బొమ్మా–బొరుసూవుంటాయి ప్రతి బట్టకు ఉల్టా–సీదా వుంటుంది ప్రతిరోజుకూ పగలు–రేయి వుంటాయి అలాంటప్పుడు 'నిర్మల' జీవితంలోమాత్రం ఎప్పుడూ సౌఖ్యమే ఎందుకుండా లనుకుంది విధి అందుకే నా జీవితాన్ని క్రూరంగా కాటువేసింది

మా భరతనాట్య బృందంలో నాతోబాటు ఇంకా ఆరుగురు అమ్మాయిలున్నారు. అందులో సరళకు నాకూ మంచి స్నేహం ఇటీవలే సరళకు వివాహం కూడా జరిగింది. ఆరోజు ఓ ప్రోగ్రామ్ విషయమై మాట్లాడటానికి అర్జంటుగా సరళ యింటికి వెళ్ళాను తీరా యింటికి వెళ్ళేసరికి సరళ యింట్లో లేదు వాళ్ళ అమ్మమ్మకు సీరియస్‌గా వుందని టెలిగ్రామ్ వస్తే వెళ్ళిందట! సరళ భర్త శ్రీపతి సాదరంగా ఆహ్వానించాడు. ఆ యింట్లో కూర్చోవడం నాకు క్రొత్త కాకపోయినా, సరళ లేకుండా కూర్చోవడం మాత్రం ప్రథమమే!

శ్రీపతి మంచి స్థితిపరుడు. సరళను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు మ్యారేజ్‌లో పరిచయమవ్వడమే గాక ఆ తరువాత కూడా నాలుగైదుసార్లు సరళ యింటికి వెళ్ళినప్పుడు కలసి మాట్లాడిన పరిచయం వుంది.అందుకేఆయనఆహ్వానాన్ని కాదనలేకపోయాను

మేమిద్దరం లోకాభిరామాయణం మాట్లాడు కుంటూండగానే ఉరుములు మెరుపులతో పెద్దవర్షం వచ్చేసింది అకస్మాత్తుగా ప్రారంభించిన వర్షం కుంభవృష్టిగా మారింది నా మనస్సులో ఆందోళన ప్రారంభమయింది ఈ వర్షంలో ఒంటరిగా ఎలా యింటికి చేరడం? భగవంతుడా, ఏమిటీ వైపరీత్యం? నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి

నా పరిస్థితి గమనించిన శ్రీపతి చిన్నగా నవ్వి 'వర్షం తగ్గేలాలేదు మీరేమీ అనుకోకపోతే యీ పూటకు యిక్కడ విశ్రమించండి' అన్నాడు

'లేదండీ వెళ్ళిపోవాలి లేకపోతే యింటిదగ్గర అమ్మ కంగారు పడుతుంది' అన్నాను కంగారుగా.

'మీరు మరీ గాభరా పడకండి వర్షం ఉధృతం కొంచెం తగ్గనివ్వండి. ఏ టాక్సీలోనైనా స్వయంగా మిమ్మల్ని డ్రాప్‌చేసి వస్తాను' అనునయంగా అన్నాడు శ్రీపతి.

నా మీద పగబట్టినట్లుగా వర్షం ఉధృతంగా కురుస్తూనే వుంది. సోఫాలో కూర్చొని మాట్లాడుతూనే నిద్రాదేవి ఒడిలోకి వాలిపోయాను

సమయం ఎంత గడిచిందో తెలియదు. హఠాత్తుగా ఉలిక్కిపడి లేచాను నా ప్రక్కన శ్రీపతి నా మీదకు ఆత్రంగా వంగుతున్నాడు

జరగబోయేదేమిటో తెలుసుకునేటప్పటికి సమయం మించిపోయింది శ్రీపతి పశు బలం ముందు నా ప్రతిఘటన వీగిపోయింది ఆ రాత్రి నా జీవితంలో కాళరాత్రి అయింది

నా జీవితంలా ఆ రోజు తెల్లవారింది. ఇంటికి వచ్చాను. ప్రభు కన్పించాడు చిరునవ్వుతో నిష్కల్మషమైన ఆ నవ్వును చూడగానే నా వంటిపై తేళ్ళు, జెర్రులూ ప్రాకినట్లనిపించింది ఏడవలేక నవ్వుతూ లోపలకు నడిచాను

నా జీవితంలో ఎన్నడూ, ఎవర్నీ ప్రేమించ నంతగా 'ప్రభు'ని ప్రేమించాను అందుకే ప్రభాకర్‌ను మోసం చేయలేననిపించింది ఈ అపవిత్రమైన శరీరంతో ప్రభాకర్‌ను సుఖపెట్టలేను అసలు ప్రభాకర్ మొఖంలోకే సూటిగా చూడలేక పోతున్నాను ఊహూం. లాభంలేదు. ప్రభాకర్‌ను చేబట్టి అతని జీవితం కలుషితం చేయడం నా వల్ల కాదు ఎలాగైనా ప్రభాకర్‌కు దూరం కావాలి ఎలా? ఎలా?

ఆలోచించగా నాకు ఒకే ఒక్క ఉపాయం తట్టింది ప్రభాకర్ తనకు తానుగా నన్ను అసహ్యించుకోవాలి ఆ విధంగానైతేనే అతన్ని పాప పంకిలంలో పడకుండా రక్షించిన దాన్నవుతాను


వెంటనే ప్రణాళికను అమలుజరిపాను నా కోసం అర్రులు చాచే ఓ కుర్రాడిని ఉపయోగించు కున్నాను అయితే అది అతనికి అసహ్యంగాక ఆగ్రహం కలిగించిందని గ్రహించడానికి ఎంతోకాలం పట్టలేదు చివరకు మలినమయిన నా జీవితాన్ని అతనికి బహిర్గత పరచయినా అతనికి నాపై అసహ్యం కల్గించాలని నిర్ణయించుకున్నాను అయితే ఆ పథకం ప్రభాకర్‌పై మరో విధంగా పనిచేసింది ప్రభాకర్ దేవదాసు అయిపోయాడు ఇటు శీలం కోల్పోయి, అటు ప్రియుడి పతనాన్ని కళ్ళారా చూస్తూ యింకా యీ బొందెలో ప్రాణాలెలా నిలచివున్నాయో, ఎందుకు నిలచివున్నాయో అర్థం కావడంలేదు. కనీసం నేను మరణిస్తేనన్నా ప్రభాకర్ ఒకదారికి వస్తాడేమో?


ర చ యి త

ప్రభాకర్, నిర్మల ప్రణయగాధకు చరమాంకం నేను వ్రాయవలసి వస్తుందని కలలో గూడా అనుకోలేదు ప్రతి నాణానికి బొమ్మా–బొరుసూ వుంటాయి ప్రతి బట్టకు వుల్టా–సీదా వుంటాయి ప్రతిరోజుకు పగలూ–రేయి వుంటాయి ఈ క్రియలలో రెండూ కలిస్తేనే సంపూర్ణత్వం అయితే గమ్మత్తేమిటంటే వీటిలో ఏ ఒక్కటీ గూడా రెండవ దానిని దర్శించ లేవు అదే పరిస్థితి ప్రభాకర్–నిర్మలమధ్య ఏర్పడింది ఇరువురూ మనసున్న మనుషులే! అందుకే తమ తమ మనసులను మభ్యపెట్టుకోలేకపోతున్నారు. ప్రభాకర్ తన ప్రేమను నిర్మల గుర్తించలేదని బాధపడితే, అపవిత్రమైన తనను ప్రభాకర్‌కు అర్పించుకోలేక మథనపడుతోంది నిర్మల

అయితే అదృష్టవశాత్తూ యీ ఇరువురూ తమ కథలను నాకు చెప్పినప్పుడు నేనెంతో ఆనందించాను బొమ్మా–బొరుసుల నొకదాని నొకటి దర్శించుకునేలా చేద్దామనుకున్నాను ఉల్టా సీదాలను కలిపేద్దామనుకున్నాను పగలూ రేయిని ఏకంచేసే ప్రముఖుడ్ని అవుదామనుకున్నాను అవును అలా అనుకోవడంలో తప్పేముంది నిర్మల విషయంలో జరిగినదొక పీడకల అందులో నిర్మల ప్రమేయమేమీ లేదు. అయితే ప్రభాకర్‌ను గాఢంగా ప్రేమించడం వలన ఈ విధమైన బాధ ననుభవిస్తోంది అసలు విషయం ప్రభాకర్‌కు తెలిస్తే నిర్మలను తప్పక నిండుహృదయంతో స్వీకరిస్తాడు ప్రభాకర్ ప్రేమలో ఆ త్యాగం వుందని నాకు తెలుసు అందుకే మరుసటి రోజే ప్రభాకర్‌ను పిలచి 'అసలు విషయం' చెబుదామని నిర్ణయించుకొని ఆ రాత్రి గాఢంగా నిద్రపోయాను అయితే బొమ్మా–బొరుసూ ఒకదానినొకటి చూడలేవని తెల్లవారిన తరువాతనే తెలిసింది, కాదు స్పష్టమయింది

అదేరాత్రి ఒకరి కొకరు తెలియకుండానే యిరువురూ స్లీపింగ్ పిల్స్ మ్రింగి అమరలోకాని కెగిరిపోయారు జంటగా!







సినిమా

—జి.వి.జి.

ఇద్దరు హీరోలతో బాపయ్య దర్శకత్వంలో రామానాయుడు ప్రారంభించే కొత్త చిత్రం!

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో శోభన్ బాబు హీరోగా సురేష్ మూవీస్ నిర్మిస్తున్న "దేవత" చిత్రంలోని పాటల సన్నివేశాలను ఇటీవల పత్రికా కర్తలకు నిర్మాత డి. రామానాయుడు చూపెట్టినప్పుడు "ఈ చిత్రం సెప్టెంబర్ మొదటి వారంలో రిలీజ్ అవుతుంది. ఆ నెల చివరి వారంలో కె. బాపయ్య దర్శకత్వంలో ఇంకో చిత్రాన్ని స్టార్ట్ చేస్తాను. ఇందులో కృష్ణ, శోభన్ బాబు హీరోలు... మరో సర్ప్రైజ్! మా సంస్థ సరికొత్త తారాగణంతో ఓ చిత్రాన్ని తయారు చేస్తుంది. వివరాలు త్వరలో తెలియజేస్తాను," అన్నారు.

దాసరి రచన, దర్శకత్వంలో అన్నపూర్ణా స్టూడియోస్ చిత్రం

"జూలై నుంచి అక్టోబర్ వరకు ప్రతి నెలా 21నుంచి నెలాఖరు వరకు షూటింగ్," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో అన్నపూర్ణా స్టూడియోస్‌లో తయారయ్యే చిత్రంలో ఎ. ఎన్. ఆర్. సరసన జయసుధ, సుజాత నాయికలు. ప్రభాకరరెడ్డి, గుమ్మడి, పుష్పలత, సుకుమారి ఇతర పాత్రధారులు. చక్రవర్తి, వి. ఎస్. ఆర్. స్వామి, భాస్కరరాజు, కృష్ణంరాజు ప్రభృత సాంకేతిక బృందం.

అభిమానానికి హద్దుండాలి!

"ఎడతెరపిలేకుండా ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వర్షం కురుస్తోంది. 'జీవితనౌక' ఔట్‌డోర్ షూటింగ్ ముగించుకుని మెయిల్లో వస్తూంటే, ఇటు అటు కూలిపోయిన చెట్లు... అక్కడక్కడ గండ్లుపడ్డ చెరువులు...ఆ తర్వాత కనుచూపు మేరవరకు జలమయం తప్ప మరేమీ కానరావడంలేదు. వాతావరణం ఎంతో భయంకరంగా ఉంది. 'కాషన్ డ్రయివింగ్' వల్ల కామోసు – మెయిల్ బండి మెల్లగా ప్రాకుతోంది. ఇంతలో గూడూరు స్టేషన్ వచ్చేసింది. ఉన్నట్టుండి భూమి దద్దరిల్లేలా ఒక్క ఉరుము వినిపించింది. 'ఎక్కడో పిడుగు పడి ఉంటుంది,' అన్నారెవరో. ఆ తర్వాత మద్రాసుకు వెళ్లే ట్రాక్‌లో చాలాచోట్ల వంతెనలమీద నీళ్ళు ప్రవహిస్తున్నందున మెయిల్ ట్రైన్‌ను రేణిగుంట లైన్‌మీద మళ్ళించారు. కాని, గూడూరు దాటాక వెంకటగిరి వద్ద ట్రెయిన్‌ను ఆపేశారు. ఆ లైన్‌లో కూడా పట్టాలు ధ్వంసమైపోయాయట.

మరువలేని సాయం

బిక్కు బిక్కుమంటూ కంపార్ట్‌మెంట్‌లో కూర్చుండిపోయాను. ఎన్నిరోజులో తెలుసాండీ? మూడురోజులు. వెంకటగిరి చాలా చిన్నస్టేషను. అక్కడికి టౌన్ చాలా దూరంగా ఉందట. వర్షం తగ్గుముఖం పెట్టే సూచనలు లేవు. అంతా అయోమయం. ఇంతలో అక్కడ మెయిల్ ఆగిపోయిన విషయం, అందులో నేనున్నానని వెంకటగిరిలోని నా అభిమానులకు ఎలా తెలిసిందోగాని, కొందరు అంత వర్షంలోనూ యెకాయెకీన ఎలాగో ఆ స్టేషన్‌కు చేరుకున్నారు. మా కంపార్ట్‌మెంట్ వద్దకు వచ్చి, మాకేం కావాలో తెలుసుకుని, కాఫీలు, మీల్స్ పేకెట్లు అన్నీ సరఫరా చేసి, మాకే లోటూ లేకుండా చూసుకున్నారు. మూడు యుగాలుగా గడిచిన ఆ మూడురోజుల్లోనూ వెంకటగిరి అభిమానులు చేసిన సాయాన్ని ఎన్నటికైనా మరువగలనా ?"

అని వివరించాక జయప్రద ఫ్లాష్‌బాక్‌లోంచి తేరుకున్నారు. అప్పుడామె తెల్లటి సల్వార్, కమీజ్ ధరించి, అమృతా ఫిలిమ్స్‌వారి షూటింగ్‌లో పాల్గొనడం కోసం మేకప్ వేయించుకుంటూ, మరో సంఘటన వివరించారు :

కనకవర్షం

"ఇండోర్‌లో 'సర్గమ్' శతదినోత్సవానికి హాజరయ్యాను. మేం కారు దిగి, థియేటర్‌లోని వేదికమీదికి చేరుకున్న తర్వాత కూడా గుమికూడిన జనం ఆనందోద్రేకంతో మా మీద కనకవర్షం కురిపిస్తున్నారు. ఓ వైపున ఆనందం ... కొందరు విసిరేసిన నాణేలు నా నుదుటికి బలంగా తగిలి, బొప్పికట్టింది కూడా. ఏ నాణెం ఎక్కడ కంటికి తగులుతుందోనని మరో వైపున భయం. ఇలా ఆ శతదినోత్సవం వేడుక ముగిసేవరకు అరచేతుల్లో ప్రాణాలుంచుకుని గడిపానంటే నమ్మండి.

"చివరికి నే చెప్పదలచిందేమిటంటే – అభిమానం మితిమీరినా అవస్థే!" అన్నారు జయప్రద. ఇంతలో ఆమె మేకప్ పూర్తయింది.

"మీకిక షూటింగ్‌కు టయిమ్ అయినట్లుంది," అన్నాను లేస్తూ.

"మరేనండి," అంటూ మందహాసంతో ఆమె కూడా లేచి, బయలుదేరడానికి సిద్ధమయ్యారు.

— జి.వి.జి. *




హైదరాబాద్‌లో పద్మాలయా స్టూడియోస్


"వచ్చే సంక్రాంతికిగాని, ఉగాదికిగాని స్టూడియోను ప్రారంభిస్తాం," అన్నారు హీరో కృష్ణ. ఈయన హైదరాబాద్ జూబిలీ హిల్స్‌లో నిర్మించే పద్మాలయా స్టూడియోస్‌కు ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ జూలై 18న శంకుస్థాపన చేశారు.



"ప్రళయ రుద్రుడు"లో కృష్ణంరాజు, రావుగోపాలరావు, సారథి



'మేఘ సందేశం'లో జయసుధ, జయప్రద




'ప్రేమ జ్వాల'లో రాళ్లపల్లి

సినిమా

ఆంధ్రకేసరి జయంతికి "ఆంధ్రకేసరి" చిత్రం విడుదల

''ఆగస్టు 23న విడుదల చేయాలనుకుంటున్నాం. అది టంగుటూరి ప్రకాశం పంతులు గారి జన్మదినం,'' అన్నారు విజయచందర్. ఈయన ప్రధాన పాత్ర ధరిస్తూ, తిరుమలైతో కలిసి దర్శకత్వం వహించే రాధా చిత్ర కంబైన్స్ ''ఆంధ్రకేసరి'' చిత్రానికి ఎస్. చిట్టిబాబు నిర్మాత. బాల ఆంధ్రకేసరిగా మాస్టర్ హరి, హనుమంతరావు నాయుడుగా రమణమూర్తి, ఈయన భార్యగా అన్నపూర్ణ, వీరేశలింగం పంతులుగా మురళీమోహన్, చిలకమర్తిగా శ్రీధర్, సర్దార్ పటేల్‌గా కొమ్మినేని శేషగిరిరావు, సుభాష్‌చంద్రబోస్‌గా 'ఆకాశవాణి' ఆకెళ్ళ సత్యనారాయణమూర్తి, తెన్నేటి విశ్వనాథంగా పి. వి. చలం, రాజేంద్రప్రసాద్‌గా గుమ్మడి, రాజాజీగా కాకరాల, రూథర్‌ఫర్డ్‌గా జగ్గయ్య, చెట్టు కింద ప్లీడర్‌గా సాక్షి రంగారావు, అప్పలవాడుగా పద్మనాభం – ఇంకా, రాజ్‌బాబు, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, నూతన్‌ప్రసాద్, పి. ఎల్. నారాయణ, మమత, శివరంజని, అత్తిలి లక్ష్మి పాత్రధారులు. మోదుకూరి జాన్సన్ సంభాషణలకర్త. శ్రీశ్రీ, ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, జాన్సన్ గీతాలకు సత్యం సంగీతమిచ్చారు. పాచు ఛాయ, దిలీప్‌సింగ్ శిల్పం, ఉమాశంకర్ కూర్పు, రాజా నృత్య దర్శకత్వం నిర్వహించారు.

'రంగులకల'లో బి. నరసింగరావు, అమర్‌మోహన్



బెజవాడ బెబ్బులి


''తండ్రిగా శివాజీగణేశన్, కొడుకులుగా శివాజీ గణేశన్, కృష్ణగార్లు నటిస్తారు,'' అన్నారు డైరెక్టర్ విజయనిర్మల. ఎస్. మోషే సమర్పించే శ్రీ విజయరావ్ పిక్చర్స్ ''బెజవాడ బెబ్బులి'' చిత్రంలో రాధిక, జానకి ఇతర ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, తోట శిల్పం. పుష్పాల గోపీకృష్ణ ఛాయ, విజయబాబు కూర్పు, పద్మనాభం నిర్మాణ సారథ్యం వహిస్తారు. ''తొలి షెడ్యూల్ ఆగస్టు 2 నుంచి 7 వరకు, ఆ తర్వాతి షెడ్యూల్ సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 9 వరకు ఉంటుంది,'' అన్నారు నిర్మాత అట్లూరి తులసీదాస్.

కృష్ణంరాజు పులిరాజు

''జమీందారీ వ్యవస్థపై ఒక వీరుడు చేసిన తిరుగుబాటు – తెలంగాణా పోరాటానికి సంబంధించిన ఇతివృత్తం. సినిమా స్కోప్‌లో తీస్తున్నాం,'' అన్నారు నిర్మాత క్రాంతికుమార్. కృష్ణంరాజు సరసన జయసుధ, చిరంజీవి సరసన రాధిక నాయికలు, ఇంకా రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య ఆదిగా గల వారుంటారు. సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, వెంకట్ తెరవెనుక కృషిచేస్తారు. ''ఆగస్టు 11 నుంచి 25, సెప్టెంబర్ 10 నుంచి 22, అక్టోబర్ 10 నుంచి 22, నవంబర్ 1 నుంచి 7 – నాలుగు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది,'' అన్నారు డైరెక్టర్ ఎ. కోదండరామిరెడ్డి.

ఇంటింటికో చరిత్ర

''జూలై 7తో ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది'' అన్నారు కట్టా సుబ్బారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తాడి సత్యానందం, పుష్పాల ఆదినారాయణ నిర్మించే పై చిత్రంలో చంద్రమోహన్ సరసన శశిపూర్ణిమ అనే కొత్త నటి నాయిక. సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, రాంజీ, అల్లు రామలింగయ్య, రావి కొండలరావు, తులసి, జానకి, రాధాకుమారి, పండరీబాయితోపాటు నిర్మాణ సారథ్యం వహించే ఏడిద గోపాలరావు ఒక కీలకమైన పాత్రలో కనిపిస్తారు. డి. వి. నరసరాజు కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలకు చక్రవర్తి సంగీత దర్శకుడు. రాజారాం ఛాయాగ్రాహకుడు. వీరప్ప సంకలన కర్త.



'ఇల్లాలి కోరికలు'లో కె. విజయ, జయసుధ, నూతన్‌ప్రసాద్

"కలవారి సంసారం"లో కాబోయే దంపతులు

కాలేజీ కారిడార్... "చిన్న ప్రాబ్లమ్... మీరు హెల్ప్ చేయాలి," అంటూ విష్ణుమూర్తి (కృష్ణ) వెంటబడింది సుజాత (శ్రీదేవి).

"నో—నో... నాకు ఫస్ట్ అవర్ ఇంగ్లీష్ క్లాస్ ఉంది. వెళ్లాలి," అన్నాడు విష్ణు.

"ప్లీజ్, సార్! ఫస్ట్ ప్రయిజ్ అయిదొందల రూపాయలు పోతున్నాయండి."

విష్ణు ఆగాడు. "ఏమిటండీ మీ గోల ?"

"పోటీలు పెట్టారండీ — ఫస్ట్ ప్రయిజ్ అయిదొందలు... చూడండి... కొత్తగా ప్రేమించుకున్న ప్రేమికులు... మొట్టమొదటిసారి ప్రేయసి ప్రియుడికి ఎలా లేఖ రాస్తుందో! పది వాక్యములలో వ్రాసి పంపవలెను. పోటీ యువతులకు మాత్రమే."

"నేను యువతిని కాదే!"

"కాదనుకోండి. కాని, నేను రాసినట్టు మీరు రాయాలి."

"మీరు రాసినట్టు నేనెలా రాస్తానండీ ?"

"ఏదో రాయాలి. ఎలా రాయాలో నాకు తెలియటంలేదండి."

"ఇందులో తెలిసేదేముందండీ ? మీరెప్పుడూ ఎవర్నీ ప్రేమించలా ?"

"ఊఁహూఁ"

"మరి... మీరింతకాలం ఏం చేస్తున్నట్లు ?"

"చదువుకొంటున్నానండి."

"పోనీ—ప్రేమించినట్లు ఊహించుకొని ఉత్తరం రాసేయండి... ఇప్పుడు — మీరున్నారా ? నేనున్నానా ? మీరు నన్ను ప్రేమిస్తున్నట్లు ఊహించుకొని ఉత్తరం రాసేయండి."

"ఐడియా! బాగుందండోయ్! ఆఁ... వచ్చేస్తోంది — ఐడియా అండీ... నే చెబుతూ ఉంటాను. మీరు రాసుకోండి," అంటూ సుజాత పేనా ఇచ్చి, డిక్టేట్ చేయసాగింది: "ప్రియతమా! నీ సుందరవదనం — పూర్ణచంద్రబింబం... నీ దరహాసం — పూర్ణచంద్రికా స్నానం... మలయ సమీరం — పూలపరిమళం కలిసిపోయినట్టుగా మనం కలిసిపోదాం. నా హృదయమే నీకు పాటగా, నా ప్రాణమే నీవుగా, నీవే నేనుగా... నేనుగా... నీవుగా... నీవుగా — నేనుగా... నేనేగా... నీవుగా... గా...గా...గా..."

"చాల్చాలు," అన్నాడు విష్ణు రాయడం ఆపి.

"చాలాండీ ? బాగుందాండీ ?"

"ఏమిటి ?"

"నేను రాసిందండి."

"ఓహో... బ్రహ్మాండంగా ఉంది. ఆఁ... ఫస్ట్ ప్రయిజ్ గారంటీగా మీకే వస్తుంది. తీసుకోండి... బెల్ కొట్టారు. క్లాస్ కెళ్లాలి," అంటూ విష్ణు వెళ్లిపోయాడు.


"థాంక్యూ!" అంటూ సుజాత ముత్యాల్లాంటి విష్ణు దస్తూరీకి మురిసిపోయింది.


మాదిరెడ్డి సులోచన "అగ్నిపరీక్ష" నవల ఆధారంగా ఎస్. పి. వెంకన్నబాబు సమర్పణలో దోనేపూడి బ్రహ్మయ్య నిర్మించే మహేశ్వరి కంబైన్స్ "అగ్నిపరీక్ష" చిత్రంలో సుధాకర్, సత్యనారాయణ, గిరిబాబు, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, గీత, శుభ, జయమాలిని, పండరీబాయి, ఝాన్సి, రోహిణి, అత్తిలి లక్ష్మి, పి. ఆర్. వరలక్ష్మి, నిర్మల పాల్గొన్నారు. డి. వి. నరసరాజు సంభాషణలకర్త, మహదేవన్ స్వరకల్పనలో ఆత్రేయ, వేటూరి, నరాల రామారెడ్డి గీతాలు రాశారు. వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, భాస్కరరాజు శిల్పం, వి. జగదీశ్ కూర్పు, వి. ఎస్. నారాయణరాజు సహకార దర్శకత్వంతో కె. ఎస్. రామిరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు. ఆగస్ట్ చివరి వారంలో విడుదల.

'పూల పల్లకి'లో దేవికారాణి



'నటన'లో శ్రీవల్లి






'మామ్మగారి మనవలు'లో సుమలత

థియేటర్ యజమానికి ఖైదు శిక్ష

కోయంబత్తూరులో ''ఖుర్బానీ'' చిత్రం శత దినోత్సవానికి నాయికా నాయకులు జీనత్‌అమన్, ఫిరోజ్‌ఖాన్, నటి అరుణాఇరానీతోపాటు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. ఆర్. విచ్చేస్తారనీ – పెద్ద పెద్ద పోస్టర్లు, బ్యానర్లు, పత్రికా ప్రకటనల ద్వారా భారీ ఎత్తున ప్రచారం చేశారు 'నాజ్' థియేటర్ యజమాని సుబ్రహ్మణ్యం. ఆ విజయోత్సవంనాడు థియేటర్ ప్రవేశ రుసుముగా రూ. 1,000, రూ. 250, రూ. 100 టిక్కెట్లు చొప్పున మొత్తం రూ. 25,355లు వసూలు చేశారట కూడా. తమ అభిమాన తారలను చూసి తరించడానికి ఎంతోమంది ఆ టిక్కెట్లకోసం ఎగబడ్డారు. కాని, వారందరికీ ఎదురైంది నిరాశే!



''మా చిత్రంలో విప్లవాలు, వ్యతిరేక వినాదాలు లేవు- కాస్తంత సెక్సు ఉందని సెన్సారు కావడంలేదంతే!''

ప్రకటించిన ప్రముఖులెవరూ ఆ విజయోత్సవానికి హాజరవలేదు. అలా దగాపడ్డ తమ్ముడు సంబంధం ఆగ్రహంతో ఆ థియేటర్ యజమాని మోసం చేశాడని ఫిర్యాదు చేశాడు. కోయంబత్తూర్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీ శివశంకరన్ విచారణ జరిపారు. నటుడు ఫిరోజ్‌ఖాన్, ఎం. జి. ఆర్. తరఫున ఒక ప్రతినిధి, కోయంబత్తూర్ కలెక్టర్ శివప్రకాశం కోర్టుకు హాజరయ్యారు. చివరికి, నిందితునికి ఏడాదిపాటు కారాగార శిక్ష, పాతికవేల రూపాయల అపరాధం, అపరాధం చెల్లించని పక్షంలో మరో రెండు నెలల కారాగార శిక్ష విధించబడ్డాయి.



'ప్రేమ సంకెళ్ళు'లో మంజుల, గిరిబాబు, త్యాగరాజు

దాసరి నారాయణరావు చిత్రావళి

★ ''కీర్తి సింహాసనం'' రాయపరాజు నిర్మించే హిమ మూవీస్ ''కీర్తి సింహాసనం'' చిత్రంలో ద్విపాత్రాభినయం నిర్వహించే కృష్ణంరాజు సరసన జయసుధ, రాధిక నాయికలు నవంబర్ — జనవరి నెలల మధ్య షూటింగ్ ముగిసిపోతుంది చక్రవర్తి సంగీత దర్శకుడు

★ ''ఓ ఆడది — ఓ మగాడు'' కొసరాజు రాఘవయ్యచౌదరి సమర్పణలో కె భానుప్రసాద్ నిర్మించే కవిరత్నా మూవీస్ ''ఓ ఆడది—ఓ మగాడు'' చిత్రానికి పదిహేనుమందికి పైగా కొత్త పాత్రధారులను ఎన్నిక చేయడం జరిగింది గుంటూరులో ఆగస్టు 1న మొదలైన ఈ చిత్రం నవంబర్ విడుదల

★ వీరరాణి ఎంటర్‌ప్రైసెస్ చిత్రం ''రాగదీపం'' అనంతరం కొడాలి బోసుబాబు వచ్చే సంవత్సరం మొదట్లో ప్రారంభించే చిత్రంలో ఎ ఎన్ ఆర్, జయసుధ నాయకా నాయికలు

★ తారకప్రభు ''ఎం ఎల్ ఎ ఏడుకొండలు'' చిత్రంలో కొత్త నటీనటులతోపాటు దాసరి ఓ కీలక పాత్రను ధరిస్తారు

★ ''ఊరంతా సంక్రాంతి'' ఎ ఎన్ ఆర్, కృష్ణలతో కోటగిరి గోపాలరావు నిర్మించే కోటగిరి పిలిమ్స్ ''ఊరంతా సంక్రాంతి'' చిత్రం తుది మెరుగులు దిద్దుకుంటోంది

★ ''యువరాజు'' శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పణలో వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని నిర్మించే అన్నపూర్ణ స్టూడియోస్ ''యువరాజు'' చిత్రం తొలి షెడ్యూల్ ఆగస్టు 31న ముగిసింది ఇందులో ఎ ఎన్ ఆర్ సరసన జయసుధ, సుజాత నాయికలు

★ ''మేఘ సందేశం'' ఈ ప్రతిష్ఠాత్మకమైన సంగీత నృత్యమయ దృశ్యకావ్యం ఎ ఎన్ ఆర్ జన్మదిన కానుకగా సెప్టెంబర్‌లో విడుదలవుతుంది

★ ''ప్రేమ తపస్య'' రాజేష్‌ఖన్నా నటించిన ''ప్రేమాభిషేకం'' హిందీ పరివర్తనం ''ప్రేమ తపస్య'' అక్టోబర్ విడుదల

అమరకవి 'దేవులపల్లి'కి నివాళి

మంజుల మనోహర మృదు మధుర పదాలతో తెలుగు నుడికి విశిష్టమైన స్థానాన్ని ప్రసాదించిన మహా కావ్య శిల్పి దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి సంస్మరణార్థం 'సంగీత' వారు కేసెట్స్‌గా విడుదల చేసే ఆ మహాకవి గీతాలకు బాణీలు కూర్చి శ్రావ్యంగా గానం చేసిన ప్రముఖ గాయకుడు పి బి శ్రీనివాస్ ''దేవులపల్లివారి ఆత్మీయతనూ, స్నేహ వాత్సల్యాన్నీ అధికంగా చవిచూడగలిగిన అదృష్టవంతుల్లో నేనూ అగ్రగణ్యుడ్నే వారు అప్పుడప్పుడు పాటో, పద్యమో, పల్లవో రాసి ఇచ్చి, 'ఏదీ — అనూ' అంటూ పాడమని అక్షరాలా కోరేవారు కొన్ని సందర్భాలలో నేను కట్టిన మట్లకు అప్పటికప్పుడు తన పదాలలో కొత్త అందాలూ, వన్నెలూ తెచ్చిపెట్టేవారు మహాద్భుతంగా తీయతీయని హాయిగొలిపే వారి రచనలకు వరుసలు కూర్చి పాడగలిగిన నేనూ చాలా ధన్యుడ్నే ఆ కవిచంద్రుని స్మృతికి నూలుపోగుగా ఈ మధుర




'రాముడుకాదు కృష్ణుడు'లో అక్కినేని నాగేశ్వరరావు, జయంతి


సినిమా


గీత సంకలనం 'సంగీత' సంస్థపరంగా నా హార్దిక సమర్పణం,'' అంటూ ఆ పాటలను వినిపించారు పి బి శ్రీనివాస్‌ను అభినందిస్తూ కొంగర జగ్గయ్య ''ఆంగ్ల సాహిత్యంలో టెన్నిసన్‌లాగా మన తెలుగు సాహిత్యంలో కృష్ణశాస్త్రిగారు కవులకు కవి,'' అన్నారు

ఈ సందర్భంలో కృష్ణశాస్త్రిగారి ఏకైక పుత్రుడు 'బుజ్జాయి' ఒక విజ్ఞప్తి చేస్తూ, ''పాలగుమ్మి పద్మరాజు, ఎ ఎస్ రామన్ గార్ల పర్యవేక్షణలో — బాలాంత్రపు నళినీకాంతరావు, బొమ్మకంటి శ్రీనివాసాచార్యుల సంపాదకత్వంలో మా నాన్నగారి అముద్రిత రచనలను ఆరు సంపుటాలుగా 'రాజహంస ప్రచురణలు' వారు త్వరలో వెలువరించనున్నారు శ్రీశ్రీ తొలి పలుకు రాశారు మొత్తం 17 సంపుటాల దాకా ప్రచురించవలసి ఉంది కాని, పాత పత్రికలలో పడిన వ్యాసాలు, 'విలియమ్ బ్లేక్, హౌస్‌మాన్,' 'ఉపనిషద్వాణి,' పద్యాలు, గేయాలు, ప్రసంగ పాఠాలు కొన్ని ఇంకా లభించలేదు ఈ రచనలు భద్రపరచినవారు 'రాజహంస ప్రచురణలు, 9 జగదాంబాళ్ వీధి, మద్రాసు—17' చిరునామాకు పంపి, ఈ ఉద్యమంలో తోడ్పడవలసిందిగా మనవి,'' అని తెలియజేశారు

'నాంపల్లి నాగు'లో షావుకారు జానకి, మోహన్‌బాబు





S.H. మున్నేక సమర్పించు
హేమా ఇంటర్‌నేషనల్
తప్పక చూడండి!
ప్రేమ నక్షత్రం
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకత్వం: P.సాంబశివరావు
నిర్మాతలు: బుజ్జిరెడ్డి సురేంద్రరెడ్డి జనార్ధనరెడ్డి రాధారెడ్డి
సంగీతం: M.S.విశ్వనాథం, కెమెరా: V.S.R.స్వామి
శ్రీఫిలింస్
VEEKAY


THE FILM FOR EVER
ఆనాడు
తెల్లదొరతనాన్ని తరిమేసింది ఆతరం
ఈనాడు దోపిడీదారులు నల్లదొరల్ని
తరిమేద్దాం...రండి...రండి...రండి!
అట్లూరి రామమోహనగాంధీ సమర్పించు
సాయిలక్ష్మీ పిక్చర్స్
ఈ చరిత్ర ఏ సిరాతో...?
స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
వేజెళ్ళ సత్యనారాయణ
నిర్మాతలు
గోగినేని ప్రసాద్, యు.రాజేంద్రప్రసాద్
VAMSEE KRISHNA PUBS.
వంశీకృష్ణ
నైజాం: శ్రీ గీతాలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్


ఆర్.వి.కమల సమర్పించు జి.ఆర్.పి.ఆర్ట్స్
వయ్యారి భామలు
వగలమారి భర్తలు
నిర్మాత: ఆర్.వి.గురుపాదం
దర్శకత్వం: కట్టా సుబ్బారావు
సహనిర్మాత: ఆర్.వి.నరసింహారెడ్డి
సంగీతం: రాజన్-నాగేంద్ర
నైజాం: రామకృష్ణ; సీడెడ్: నవభారత్
THARAKHAPRABHU ADS

సినిమా



'దేవత'లో శోభన్‌బాబు, జయప్రద

అమితాబ్ బచ్చన్ చెప్పిన జోస్యం

బెంగుళూరులో "కూలీ" చిత్రం ఔట్‌డోర్ షూటింగ్‌కు వచ్చిన అమితాబ్‌బచ్చన్ అక్కడ లొకేషన్‌లో నటి పూర్ణిమా జయరాంను అనుకోకుండా కలిశాడట. కాస్సేపు పిచ్చాపాటీ కబుర్లయ్యాక ఆమె అరచెయ్యి చూసి, "మీ గురించి మూడు ముఖ్యమైన విషయాలు చెప్పనా? (1) మిమ్మల్నెవరూ సరిగా అర్థం చేసుకోలేరు. (2) మీ నటనాప్రతిభకు తగ్గ వేషం మీకు దొరకదు. (3) మీకు అప్పుడప్పుడు స్టమక్ ట్రబుల్ వస్తూంటుంది ..." అని చెప్పాడట. పూర్ణిమ కాస్సేపు అవాక్కయిపోయి, "అరే! ఇంత కరెక్ట్‌గా ఎలా చెప్పగలిగారు?" అందట. అమితాబ్ నవ్వుతూ, "మీరిలాగే ఎవరి చెయ్యి అయినా చూసి ఈ మూడు విషయాలూ చెప్పొచ్చు. ఇవి అందరికీ అన్వయిస్తాయి," అన్నాడట. పూర్ణిమ ముక్కుమీద వేలేసుకుంది! "కూలీ" చిత్రం షూటింగప్పుడే అమితాబ్ బెంగుళూరులో తీవ్రంగా గాయపడ్డారు.

రఘురాముడు

"జూలై 26 నుంచి ఆగస్ట్ 25, ఆగస్ట్ 28 నుంచి సెప్టెంబర్ 5, సెప్టెంబర్ 6 నుంచి 30 వరకు — మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు కొమ్మినేని శేషగిరిరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో టి. రాజమౌళి, టి. భద్రయ్య నిర్మించే శాయికృష్ణ ఎంటర్‌ప్రైసెస్ "రఘురాముడు"లో శోభన్‌బాబు, శారద, శరత్‌బాబు, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, సుమలత, పండరీబాయి పాత్రధారులు. భీశెట్టి కథకు మద్దిపట్ల సూరి సంభాషణలకర్త. చక్రవర్తి సంగీతం, చెంగయ్య ఛాయతో రఘురాం నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు.

పేర్ల మార్పు

★ దాసరి రచన, బి.వి. ప్రసాద్ దర్శకత్వంలో అట్లూరి నాగేశ్వరరావు నిర్మించే అనూరాధా సినీ ఎంటర్‌ప్రైసెస్‌వారి "ఎవరు వీరు? ఎవరు వీరు?" చిత్రం పేరు "కురుక్షేత్రంలో సీత"గా మార్చబడింది. ఆగస్ట్ 15కి షూటింగ్ అయిపోతుంది.

★ మాదాల రంగారావు సారథ్యంలో తమ్మా రఘునాథరెడ్డి నిర్మించే భారతీ ఆర్ట్స్ "రైతు బిడ్డలు" చిత్రం పేరును "ఏరువాక"గా మార్చినట్లు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే పి. చంద్రశేఖరరెడ్డి తెలియజేశారు. నవంబర్ 7 నుంచి డిసెంబర్ 5 వరకు నెల్లూరు పరిసర గ్రామాలలో ఏకబిగిన చిత్రీకరణ ముగిసే ఈ చిత్రానికి సెప్టెంబర్ మూడవ వారంలో పాటల ముద్రీకరణ జరుగుతుంది. ఎం. జి. రామారావు సంభాషణలు, చక్రవర్తి సంగీతం, ఆర్. రామారావు ఛాయ, తమ్మా అప్పిరెడ్డి నిర్వహణ బాధ్యతలు వహిస్తారు. తమ్మా రంగారెడ్డి సమర్పణ. ★

ఇరుగు - పొరుగు

★ త్వరలోనే హేమమాలిని డైరెక్టర్స్ జాబితాలో చేరబోతోంది.

★ నటి చంద్రకళ భర్త జబేద్ గడలా తమ్ముడు ఈర్షాన్ గడలా "అందరాత్రి సాక్షి ఇల్లై" అనే తమిళ చిత్రంలో హీరో. అతని పేరు ఉచ్ఛరించడానికి కష్టంగా ఉంటుందని కపిల్‌దేవ్‌గా మార్చేశాడు డైరెక్టర్ సుందరరాజన్.

★ శ్రీధర్ డైరెక్ట్ చేస్తూ నిర్మించే "తెన్నాలే ఎన్నల్లోడు" తమిళ చిత్రంలో దర్శక రచయిత భాగ్యరాజా నటిస్తున్నాడు. "అంతటి గొప్ప డైరెక్టర్ వేషం వేయమని కోరినప్పుడు వీలుపడదని చెప్పడానికి మనసొప్పింది కాదు. అందుకని నేను డైరెక్ట్ చేసే చిత్రాల కాల్‌షీట్లను సర్దుబాటు చేయడానికి నా తల ప్రాణం తోకకు వచ్చినంత పనైంది. అసలు నా 'అంద ఏళు నాడ్గళ్' (రాధాకల్యాణం—తమిళం) చిత్రానికి ప్రేరణ శ్రీధర్‌గారి 'కల్యాణ పరిశు' (పెళ్ళికానుక). ఒక హీరోను ఇద్దరు హీరోయిన్‌లు ప్రేమించడం — దాని ఇన్‌స్పిరేషనే. మనకు పాత చిత్రాల నుంచి ఎన్నో ఐడియాలు దొరుకుతాయి," అన్నారు భాగ్యరాజా.

★ "పసి" తమిళ చిత్రాన్ని హిందీలో తీస్తానంటూ డైరెక్టర్ దొరై చాలాకాలంగా ప్రకటిస్తూ వచ్చాడు. శోభ ధరించిన హీరోయిన్ పాత్రకు ముందు శబ్నా అజ్మి అనుకున్నాడు. ఆ తర్వాత స్మితాపాటిల్, రేఖ, డింపుల్ కపాడియా పేర్లను చెపుతూ వచ్చాడు. ఇప్పుడు పూర్ణిమా జయరాంను నిశ్చయించాడట.


★ మన క్రికెటర్ పటోడీ నవాబ్‌ను సినిమా తార షర్మిలాటాగూర్ వివాహమాడినట్లే సుప్రసిద్ధ పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ సర్‌ఫరాజ్ నవాజ్‌ను పాకిస్థాన్ నటి రాణి ప్రేమించి పెళ్ళి చేసుకుంది.

★ ఆబగా మెక్కడంలో కపూర్ కుటుంబం తర్వాతే ఎవరైనా. ఉదయపు ఫలహారంగా — చికెన్, కోడిగుడ్లు, పరాటాలు, టోస్టు, జున్ను, జామ్, పాలు, పండ్లు — ఎన్నో డైనింగ్ టేబుల్ మీద ఉంటాయట. అందుకే రణధీర్ కపూర్ 16వ ఏటనే హైపర్టెన్షన్, శ్వాసకోశ వ్యాధులతో బాధపడ్డాడట.

★ జంధ్యాల రచన, దర్శకత్వంలో తయారయ్యే "నెలవంక" చిత్రంలో 'శంకరాభరణం' రాజ్యలక్ష్మి తల్లి, అలనాటి మేటి రంగస్థల నటి సభారంజని నటిస్తోంది.

★ కె. విశ్వనాథ్ దర్శకత్వంలో ఏడిద నాగేశ్వరరావు నిర్మించే "సాగర సంగమం" చిత్రంలో నేపథ్యగాయని ఎస్. పి. శైలజ నటిస్తోంది.

★ మోహన్‌బాబు పుత్రుడు (ఏడాది పాప) "ప్రతిజ్ఞ" చిత్రంలో కాంతారావు పుత్రికగా కనిపించాడు.


Bournvita
Bournvita


Money-Saving Refill Pack
Cadbury's
Bournvita
Money-Saving Refill Pack
Bournvita
Bournvita
The Tastier Food Drink
Cadbury's
Bournvita
Bournvita
Bournvita
The Tastier Food Drink

సీరియల్

ధర్మో రక్షతి రక్షితః

ఆకెళ్ళ వెంకట సూర్యనారాయణ

3

(గత సంచిక తరువాయి)

దీక్షితులుగారు నంది సావిడినుంచి కనుచీకటి పడుతుంటే ఇంటి మొహం పట్టారు సరిగ్గా ఆయన సందుమలుపు తిరగబోతుంటే ఎత్తరుగుల ఇంటి అరుగుమీద కూర్చున్న గౌతమ్, సుబ్బరాజు కనిపించారు

పిల్లలు ఆడుకుంటున్నారనుకుని తన దారిన తను నడవబోతున్న దీక్షితులుగారినేదో ఆకర్షించింది పరీక్షగా చూశారు ఆయన వొళ్ళు కంపరమెత్తింది

రెండడుగులు అటు వేశారు

కోపంతో ఆయన ఒళ్ళు వుడుకెత్తిపోయింది అక్కడ గౌతమ్, సుబ్బరాజు కలసి చేగోడీలు తింటున్నారు

''గౌతమా,'' గర్జించేరాయన

గౌతమ్ చేతిలోంచి చేగోడీలు జారిపడ్డాయి

''ఇంటికి రా '' అరిచేరాయన ఆ తర్వాత ఇంటికి నడిచేరు

చరచరా నడుచుకుంటూ ఇంటికొచ్చేరు పిల్లిలా అడుగులేసుకుంటూ తండ్రిని అనుసరించేడు గౌతమ్ అతనికి ఒళ్ళంతా భయంతో వణికిపోతోంది

మండువాలో అడుగు పెట్టిన దీక్షితులుగారి వేగం తగ్గిపోయింది

ఊయల బల్లమీద కూర్చుని వున్నాడు వియ్యంకుడు ధూళిపాళ సోమయాజులు అతని పక్కనే మరొకాయన కూర్చునివున్నాడు సుబ్బలక్ష్మి, లలితాంబ లోపల తలుపువార నిలబడి కుశలప్రశ్నలు వేస్తున్నారు మావగారు రావటంతో సుబ్బలక్ష్మి వంట గదికేసి వెళ్ళిపోయింది

''మీ రెప్పుడొచ్చేరు ?''

''ఇప్పుడే దిగబడ్డాం ''

''కులాసాగా వున్నారా పిల్లలు వాళ్ళు'' అడిగేరు దీక్షితులుగారు ఇదే అదననుకున్న గౌతమ్ లోపలకు చేరుకున్నాడు మండువాలో కాళ్ళు కడుక్కుని వచ్చి కూర్చున్నారు దీక్షితులుగారు

''ఈయన దేవులపల్లి రమణశాస్త్రిగారని మా ఊళ్లో తెలుగు పండితులు , ఈయన మా వియ్యంకులు దీక్షితులుగారు మా అమ్మాయి పెళ్ళిలో చూసేవుంటారు'' అంటూ పరస్పర పరిచయం గావించాడు సోమయాజులు

చూడకేం !''

''అన్నయ్యగారూ మీరూ, ఆయనా లేచి కాళ్లు కడుక్కోండి'' అంది లలితాంబ

''బావగారి సంధ్యావందనాది అనుష్టానాలు కానివ్వండి తొందరేంలేదు'' అన్నాడు సోమయాజులు

''మీరూ లేవండి ఏవేళని బయలుదేరారో ఏమిటో, మీ పని కానిచ్చేస్తే వడ్డిస్తాను'' అంది లలితాంబ

దీక్షితులుగారు లేచి వచ్చినాయనకేసి తిరిగి,

''అయ్యా ! మీరు సంధ్యావందనం అదీ . ఏమైనా చేసుకోవాలంటే ఏర్పాటుచేస్తాను'' అన్నారు

''అక్కరలేదులెండి మీరు కానివ్వండి'' అన్నాడాయన

''బావగారూ నాకుమాత్రం ఒక పంచపాత్ర, ఉద్ధరిణె మీ అగ్నిహోత్రం గదిలో ఏర్పాటు చేయించండి స్నానంచేసి రావడమే '' అంటూ లేచాడు సోమయాజులు

భోజనంచేసి తమలపాకులు వేసుకుంటూ తనొచ్చినపని బయటపెట్టాడు సోమయాజులు

''మా తెలుగుపండితుల కొక్కర్తె కూతురు మన శ్రీరామ్‌కిద్దామనే వుద్దేశంతో వచ్చారు''

దీక్షితులుగారు అలాంటిదేదో ఊహించారు

''మా అబ్బాయి అదేదో పాలిటెక్నిక్‌లో జాయిన్ అయ్యాడు అది మూడేళ్ళ పని అంత వరకూ మిమ్మల్ని ఆగమనటం భావ్యం కాదు '' అన్నారాయన

''అయ్యా నాకా ఒక్కగానొక్క ఆడపిల్ల, తరవాత మొగపిల్లవాడా చిన్నవాడు అంచేత పిల్ల నివ్వాళే పంపాలని మాకూ లేదు అయితే పిల్ల రజస్వల కాకుండా కళ్యాణం జరిపించాలని మా గృహలక్ష్మి కోరిక అందువల్ల వివాహం జరిగినప్పటికీ పిల్ల వ్యక్తురాలై కాపురానికి రావటానికి తగినంత వ్యవధి వుంది '' అన్నాడా తెలుగు పండితుడు

''వివాహం జరిగిపోయిన తరువాత మనవాడు చదువుకి, పిల్ల వాళ్ళింటికి వెళ్ళిపోతుంది కదండి బావగారు ?''

దీక్షితులుగారి కేంచెప్పాలో తోచలేదు

కాస్సేపాగి

''మీరు అన్యథా భావించనంటే ఒక్కమనవి '' అన్నారు

''అయ్యా ! సెలవియ్యండి.''

''మా బావగారికి తెలుసు ఇలాంటి వ్యవహారాల్లో నాకు అనుభవం తక్కువ మా తమ్ముడే వారి అమ్మాయిని అంటే నా కోడల్ని చూసిందీను అంతా నడిపించేది వాడే వాడు కాకినాడలో వుంటున్నాడు అబ్బాయి అక్కడేవుండి చదువు కుంటున్నాడు.''

''అయితే వారిని కలుసుకోమని సెలవా ?''

''అలాకాదు మా రెండోవాడి పెళ్ళి విషయం మేమింకా తలపెట్టలేదు పిల్లాడు వారిదగ్గరుండి చదువుకుంటున్నాడు అందువల్ల తమ్ముడికి రాసి వాడి జవాబు చూసుకుని మీకు తెలియచేస్తాను''

''అలాగే చేయించండి మీ వియ్యంకుడిగార్కి తెలియచేస్తే వారు నాకు కబురు చేస్తారు'' అన్నాడాపండితుడు

మరో గంటవరకూ మాట్లాడుకుంటూవున్న తరువాత అతిధులకు పక్కవేసింది సుబ్బలక్ష్మి

అప్పుడొచ్చేడు పరమేశ్వరుడు మామగారిని పలకరించేడు

''ఇంత పొద్దయిందేంనాయనా?''అన్నాడాయన

''పునస్సొందానం వుందండి రెడ్డిగారింట్లో'' అన్నాడు

''రండి కాళ్ళు కడుక్కుందురుగాని '' అంది సుబ్బలక్ష్మి

ఆరుబయట మంచంవేసుకుని పడుక్కున్నారు దీక్షితులుగారు పూలమొక్కల్లోంచి సన్నజాజివాసన మధురంగా వుంది

గుండెలమీద చేతులేసుకుని ఆకాశంలోకి చూస్తూ ఆలోచిస్తున్నారు దీక్షితులుగారు

రాగిచెంబుతో మంచినీళ్ళు తెచ్చి భర్త దగ్గ రుంచింది లలితాంబ తరువాత దగ్గరలోనున్న అరుగుమీద కూర్చుంది చల్లటిగాలి వీస్తోంది

''అరుగుమీద వేస్తాను లేవండి గాలి హెచ్చుగా వుంది ''

''అక్కర్లేదు ఇక్కడే బాగుంది ''

జరిగిన కథ — 3 యజ్ఞన్న దీక్షితులు సనాతనుడు ఆయన భార్య లలితాంబ. వారి సంతానం పరమేశ్వరశాస్త్రి, శ్రీరాముడు,గౌతమ శాస్త్రి,మీనాక్షిలు పరమేశ్వరశాస్త్రి తండ్రివద్దనే వేదాధ్యయనం చేస్తుంటాడు. శ్రీరాముడు అమలాపురంలో చదువుకొంటానంటాడు దీక్షితులు పెద్దకుమారుడు పరమేశ్వరశాస్త్రికి, ధూళిపాళ సోమయాజులు ప్రథమ పుత్రిక సుబ్బలక్ష్మికి బాల్య వివాహం జరిపిస్తారు. గృహప్రవేశం అనంతరం పనిలో పనిగా గౌతమ శాస్త్రికి ఉపనయనం కూడా జరిపించేస్తారు దీక్షితులుగారు సోమిదేవమ్మ మరణంతో ఓ తరం మారిపోతుంది శ్రీరామ్ ఎస్.ఎస్.ఎల్.సి పాసవడంతో పాలిటెక్నిక్ చదువుతానంటాడు దీక్షితులుగార్కి ఇష్టం లేకపోయినా లలిత నచ్చ చెప్పడంతో అంగీకరిస్తారు.

''వియ్యంకుడితో వచ్చినాయనెవరూ ?'' అడిగింది లలితాంబ

''రెండోవాడికి సంబంధం తెచ్చేడు ఆయన వాళ్ళ ఊళ్ళో తెలుగు పండితుడు వాళ్ళమ్మాయిని మనవాడికివ్వాలని వచ్చేరు.''

లలితాంబ కాస్సేపు ఆలోచించి ''మన మీనాక్షికి మీరు గట్టి ప్రయత్నం చేయడంలేదు పిల్ల రజస్వలయి ఇంట్లో కూర్చుంది ''

''నన్ను మాత్రం ఏం చేయమంటావే ? ప్రయత్నాలు చేస్తూనే వున్నామాయె, పిల్ల పెళ్ళి కుదరటంలేదు అప్పుడే శ్రీరావ్‌కి పెళ్ళి సంబంధం వచ్చేసింది ''

''మరేం చేయదలచుకున్నారు ?''

''చూద్దాం, కృష్ణశాస్త్రికి రాసి, వాడి అభిప్రాయం ఏమిటో తెలుసుకుని, ఆ తర్వాత ఆలోచిద్దాం అన్నట్టు సాయంత్రం గౌతముడు ఏదో బజారు సరుకు తింటున్నాడు. వాడు రోజా రోజుకీ కట్టు తప్పిపోతున్నాడే'' ఆవేదనగా అన్నారాయన

4

వేణుగోపాలస్వామి దర్శనం చేసుకుని, బయటి కొచ్చి ఆలయ మండపంలో కూర్చున్నారు దీక్షితులు గారు.

శివరామయ్య కొడుకు ఆనందరావు గుళ్ళో దర్శనం చేసుకుందుకు వెళ్తూ, దీక్షితులుగారిని చూసి, నమస్కరించి, దర్శనానికి వెళ్ళిపోయాడు దీక్షితులుగారు స్తంభానికి ఆనుకుని కూర్చున్నారు

ఆనందరావు దైవదర్శనం చేసుకుని వచ్చి దీక్షితులుగారి దగ్గర చతికిలపడ్డాడు

''ఏమయ్యా! అమ్మగారు కులాసాగా వున్నారా ?'' పలకరింపుగా అన్నారు దీక్షితులుగారు

''బాగానే వున్నారు మొన్నటితో సంవత్సరీకాల హడావుడి అయిపోయిందండి ఈ ఏడాదంతా యేటి సూతకం కనక ఆలయానికి రాలేదు ఈ వేళ మంచిది కనుక దైవదర్శనం చేద్దామని వచ్చేను''. అన్నాడు ఆనందరావు


శివరామయ్య కాలధర్మం చెంది ఏడాదయింది కొడుకు ఆనందరావు మిల్లు వ్యాపారం చూసు కుంటున్నాడు

''మీ నాన్న బహు ఉత్తముడు ఎన్నోసార్లు నాకెంతో సాయం చేశాడు నేనో మూడు వేలు సుమారింకా ఆయనకు బాకీ వున్నాను. కాలూ చేయీ కూడదీసుకుని ఇచ్చేస్తాను ''

''చిత్తం పద్దుల్లో చూశానండి తమకి అబ్బాయిగారి పెళ్ళికి, వడుగుకి, నాయనమ్మగారి శ్రాద్ధ కర్మలకు దఫదఫాలుగా ఐదు వేలు పద్దు రాసుంది అప్పుడు అప్పుడు మీరు జమ చేసింది పోగా మూడు వేలు వరకూ వుంది అయితే దానికో నోటూ పత్రం లేదు అందువల్ల మీరే నా దగ్గర ప్రస్తావిస్తారని ఊరుకున్నాను '' నెమ్మదిగా అన్నాడు ఆనందరావు

''నేను రాసి ఇస్తానంటే అనేవాణ్ణి, అతను అక్కరలేదన్నాడు ''

''చిత్తం! ఆయనంతా అలాగే నోటిమీదనే జరిపేసేవాడు అందుకే ఆయన హరీ మన్నాక చాలా బాకీలు తిరిగిరాలేదు చాలామంది ఆయనకిచ్చేశా మన్నారు కొంతమంది మాత్రం ఇంటికొచ్చి లెక్కిచ్చి వెళ్ళారు కొన్ని చోట్ల అప్పు తీసుకున్న



'కార్టూనిస్టులకు సూచనలు!'

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే వచ్చిం చేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలాబిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనా పిహారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద ని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

— సం॥

ధర్మో రక్షతి రక్షితః

వాడు పోవటం, కొడుకులు కాదనటం, లావాదేవీలు చాలా వచ్చేశాయి

"అలాగా !"

"అవునండి ఏ అప్పుకైనా, వడ్డీ ఎంతయినా కాగితం, కలం వుండాలి కదండి ? ఆయనలా చేయ లేదు ఇప్పుడు అంతా నెమ్మదిగా పద్ధతిలోకి లాక్కొస్తున్నాను" అన్నాడు ఆనందరావు

దీక్షితులుగారు తలెత్తి అతనికేసి చూశారు ఆనందరావు తలదించుకున్నాడు అతని మనసులోని అంతర్యమేమిటో అద్దంలో చూసినట్లు గమనించే రాయన

"రేపు నువ్వు మిల్లులో వుంటావా ?"

" . "

"నేనూ ఒకకాగితం రాసిస్తే నీకూ నాకూ మంచిదని"

ఆనందరావు తలొంచుకుని నెమ్మదిగా అన్నాడు

"మీలాంటి సత్పురుషుల నోటిమాటే ప్రామిసరీ నోటు మా నాన్నకు మీరంటే ఎంతగురో నాకు తెలుసు అందుకే ఈ అప్పు విషయం నాకుగా నేనెన్నడూ ప్రస్తావించలేదు అయితే మీరు కాదూ కూడదూ రాసి ఇస్తానంటే కానివ్వండి కాని ఈపాటిదానికి మీరు మిల్లు వరకూ రావాల్సిన పని లేదు మా గుమ్మాస్తా మీ ఇంటికొస్తాడు"

"అలాగే చేయి వడ్డీ ఎంత వెయ్యనూ ?"

ఇబ్బందిగా చూశాడు ఆనందరావు

"మీరు నన్ను ఇరకాటంలో పెడుతున్నారు వడ్డీకేం, రూపాయికీ, రూపాయిపావలాకీ సొమ్ము వెళుతోంది అయితే మీదగ్గర అంత వడ్డీ పుచ్చుకో లేను బ్రాహ్మణ ద్రవ్యం ఓ పని చేయండి అర్ధరూపాయి వేయించండి అదే ఈరోజు తారీఖున నోటు రాసిస్తున్నారు కనుక ఈవాళనుంచి చూసుకుంటే సరిపోతుంది"

"బావుంది అలాగే కానీయ్"

"మరి సెలవా ? రేపు గుమ్మాస్తాను పంపిస్తాను" ఆనందరావు సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు

దీక్షితులుగారు అతను వెళ్ళినవైపే చూస్తూ వుండిపోయారు తనకీ, శివరామయ్యకూ చిరకాల స్నేహం. ఏనాడూ తను నోరు తెరచి అడగలేదు తన అవసరాలు గమనిస్తూవచ్చేడు ఇంట్లో ఏ కర్మ, కార్యక్రమం అయినా దగ్గరుండి జరిపేవాడు ఆ ఖర్చు అదీ తనే పెట్టేవాడు తన దగ్గరున్నప్పుడు ఇచ్చేవాడు. ఇప్పుడతను లేడు తను వున్నాడు

ఆనందరావు అన్న మాట నిజమే రెండు రూపాయల వడ్డీకైనా సొమ్ము తిరుగుతోంది అయితే . ఆనందరావు అభిమానముంచి అర్ధ రూపాయి చాలన్నాడు పాత వడ్డీ కట్టద్దన్నాడు ఇప్పటికే ఆ కుటుంబానికి తనెంతో ఋణపడి వున్నాడు.

ఆయన ఆలోచనా ప్రవాహం సాగుతూండగా మాధవాచార్యులు, వ్యాఘ్రేశ్వరశర్మ వచ్చేరు

"నమస్కారమండి" అన్నాడు ఆచారి

"రా కూర్చో. రా శర్మా" అన్నారు యజ్ఞన్న గారు

'యత్రస్తు నపూజ్యన్తే'

మధుమాసం జాడలేదు
ఎలకోయిల పాడలేదు
మయూరాలు ఆడలేదు
పూలగాలి తోడులేదు

మగవాడే పగవాడై
ఆగడాల కెరచేయగ
వరకట్నపు కోరలలో
పడినలిగే వధువు చూసి ॥మధు॥

మానానికి ప్రాణానికి
రక్షలేని రాక్షస భువి
అడుగడుగున అవమానం
సహియించే మహిళ చూసి ॥మధు॥

స్నేహమనే దాహానికి
వలపు పిలుపు శాపానికి
ఆహుతయిన ఆడదాని
ఆత్మహత్య చూడలేక ॥మధు॥

ఈ నాగరి కాటవిలో
పూరెమ్మలు లే గొమ్మలు
విషపు గాలి కొరిగి విరిగి
ఎదఎదను కదిలింపగ ॥మధు॥

—'పైడిపాల'

కాస్సేపు లోకాభిరామాయణం తరువాత, "మీతో ఒక విషయం మనవి చేయాలి" అన్నాడు మాధవాచార్యులు

"ఏమిటదీ ?"

"మా అమ్మాయి నిచ్చింది వేమవరం కదా ఈమధ్య ఆ ఊరు వెళ్ళేను అక్కడ చక్కటి పెళ్ళికొడుకుని చూశాను మన మీనాక్షికి ఈడూజోడూ అవుతాడు"

"ఇంటి పేరు ఏమిటి ?"

"శొంఠివారు కుర్రాడు చాకులా వున్నాడు. కరెంటు ఆఫీసులో బిల్లు కలెక్టరు"

"ఉద్యోగం చేస్తున్నాడా ?"

"ఏం ? వేదం చదువుకున్నవాడికే ఇద్దామనే ఉద్దేశ్యంలోనే వున్నావా ?" అడిగేడు వ్యాఘ్రేశ్వర శర్మ

దీక్షితులుగారు మాట్లాడలేదు

"దీక్షితులుగారూ మన వైదిక ధర్మాలు అడుగంటిపోతున్నాయి ఇదివరకూ ఎన్ని రుద్ర యాగాలూ, పౌండరీకాలు ఎంత వైభవంగా జరిగేవి ? ఏవీ రోజులు మారిపోతున్నాయి మనలోనూ ఉద్యోగాలకి వెళ్తున్నారు మనమింకా నిత్యాగ్నిహోత్రుడికే పిల్లనిచ్చి చేయాలని కూర్చో కూడదు సాంప్రదాయం, వంశ గౌరవం ముఖ్యం" అన్నాడు శర్మ

దీక్షితులుగారు మాట్లాడలేదు ఆలయంలోకి భక్తులు ఎవరో రావడంతో మాధవాచార్యులు లోపలికి వెళ్ళాడు

"దీక్షితులూ ఒక మాట చెప్పనా ?"

''చెప్పవయ్యా.''

''నిత్యాగ్నిహోత్రుడికే ఇచ్చి చేద్దామన్నా. . వ్యక్తురాలైన పిల్లని చేసుకుంటారుటయ్యా ? ఇంత ఖచ్చితంగా మాట్లాడుతున్నానని మరోలా భావించకు ''

''నేనూ పిల్లకు పెళ్ళి వ్యక్తురాలు కాకుండానే చేద్దామనుకున్నాను.''

''నాకు తెలుసు పరమేశ్వరుడి పెళ్ళికి, గౌతముడి ఉపనయనానికి అయిన అప్పు ఇంకా లెక్కలు చూసుకోలేదు పెద్దమ్మ పోవటం. రాబడి తగ్గిపోతోంది అప్పు అలా వుండిపోయిందని ఆలోచిస్తూంటే పిల్ల రజస్వల అయింది నువ్వు మాత్రం ఏం చేస్తావు ?''

దీక్షితులుగారు సాలోచనగా తలూపేరు

''ఇప్పటికైనా మించింది లేదు. ఈ సంబంధం మాడు అప్పో సొప్పో చేసి పిల్లనో అయ్య చేతిలో పెడితే మిగిలినవాళ్ళు మగపిల్లలు వాళ్ళ పెళ్ళిళ్ళు ఎలాగైనా అవుతాయి ''

''నీతో చెప్పటం మరిచాను శ్రీరావ్‌కి పెళ్ళి సంబంధం వచ్చింది వియ్యంకుడి ఊరే ''

''శుభం ఇంకనే ముడెట్టించేయి వాళ్ళిచ్చే కట్నం డబ్బు ఇటు పెళ్ళికొడుక్కిచ్చేశావా ఆ సమస్యా తీరిపోతుంది రెండు పెళ్ళిళ్ళు ఏకకాలంలో చేసినట్లయినా ఖర్చులు కలిసివస్తాయి ''

దీక్షితులుగారు శర్మ చెప్పినదంతా వింటూ వుండిపోయారు

''నువ్వింకా ఏదో సంశయిస్తున్నావు ''

''అప్పుడు మాత్రం పై ఖర్చుకు సొమ్ము కావద్దా ? అయిదు రోజుల పెళ్ళి జరపటమంటే మాటలమీద అయ్యే పనికాదు కదా ''

''అయిదు రోజులూ లేదు అరవై రోజులూ లేదు వివాహం ఒక రోజు పునస్సంధానం ఒక రోజు. మొత్తం మూడు రోజులు అంతే వేయి రూపాయలు వరకూ నేను సర్దుతాను ఆపైన కావాలంటే శివరామయ్య లేకున్నా ఆనందరావు వున్నాడు. నీ మాట కాదనడు '' అన్నాడు శర్మ,

కొద్దిసేపటి క్రితమే ఆనందరావు నోటు రాయమన్న విషయం గుర్తుకొచ్చింది దీక్షితులుగార్కి ''నోటు రాయమన్నంత మాత్రాన అప్పు ఇవ్వడని లేదుగా తనడిగితే కాదనడు కాకుంటే వడ్డీ అంతేగా.'' అనుకున్నారాయన.

''రేపే మాధవాచార్యులని తీసుకునివెళ్ళి వాళ్ళని పెళ్ళిచూపుల కార్యానించు'' అన్నాడు శర్మ

''అలాగే చేస్తాను'' అన్నారు దీక్షితులుగారు

5

''ఎందుకంత అర్జంటుగా రమ్మని రాయించేవన్నయ్యా'' ? అడిగాడు కృష్ణశాస్త్రి వచ్చి కాసేపు సేద తీర్చుకున్న తరువాత. దీక్షితులుగారు రమ్మని రాయించడంతో శ్రీరావ్, కృష్ణశాస్త్రి బయల్దేరి వచ్చేరు.

దీక్షితులుగారు ఊయలమీద పద్మాసనం వేసి కూర్చుని, ''నీకు ముందో వుత్తరం రాయించేను దానికి జవాబులేదు. నీ అభిప్రాయం తెలుపమనిరాస్తే సమాధానం ఇచ్చేవుకావు.''

''నువ్వనేది శ్రీరాముడి పెళ్ళి విషయమేనా ?''

''అవును ''

''దానికిప్పుడు తొందరేముందన్నయ్యా ? వాడు చదువుకుంటున్నాడు. 'స్కాలర్‌షిప్' దొరికింది రెండేళ్ళు కళ్ళు మూసుకుంటే వాడి చదువైపోతుంది ఆ తరువాత వాడి కాళ్ళమీద వాడు నిలబడ్డనాడే చెయ్యొచ్చు పెళ్ళి పరమేశ్వరుడికి అమ్మ పట్టుదలవల్ల చిన్నప్పుడే జరిగిపోయింది ముందు మీనాక్షికి చూడు ''

''దానికి చూడటం అయింది మన పిల్ల వాళ్లకి నచ్చిందిరా అందుకే అన్ని విషయాలూ మాట్లాడ వచ్చని నిన్ను రమ్మంట'' అన్నారు దీక్షితులుగారు

''దగ్గరే వేమవరం .. అబ్బాయికి కరెంటు ఆఫీసులో పనిట బాగానే వున్నాడు సాంప్రదాయికమైన కుటుంబం ''

''నువ్వు ఉద్యోగస్తుడ్ని చేయదలచుకున్నావంటే ఆశ్చర్యమే'' దాచుకోలేని ఆశ్చర్యం ప్రకటించేడు కృష్ణశాస్త్రి.

''దానికలా రాసిపెట్టి వుంది సరే వాళ్ళు అయిదువేలేనా కట్నంగా ఇమ్మని పట్టుబడుతున్నారు మనదగ్గర ఎ్రఅటి ఏగాణీ లేదు ''

కృష్ణశాస్రి మాట్లాడలేదు అన్నగారు చెప్పేది శ్రద్ధగా వింటున్నాడు

దీక్షితులుగారు అందుకున్నారు.

''శ్రీరాముడికి మల్కిపురం మంచి సంబంధం వచ్చిందని రాశానుగా వీడికి పిల్లనివ్వాలని వాళ్లు పట్టుబడుతున్నారు ఆరు వేలైనాసరే ఇవ్వాలని వుంది వాళ్ళకి వియ్యంకుడు ఉత్తరం రాశాడు నేనేం వాళ్ళ నిమ్మని అడగలేదు. ఒక్కగా నొక్క పిల్ల మనతో సంబంధం కలుపుకోవాలని వాళ్ళు ఉత్సాహం పడుతున్నారు ఆ కట్నం ఇటు మీనాక్షికి కట్నంగా ఇచ్చేసినట్లయినా సమస్య వుండదు ఇక పై ఖర్చా నేను చూసుకుంటాను'' చెప్పాల్సినదంతా చెప్పినట్లు నిట్టూర్పు విడిచి తమ్ముడి మొహం మూశారు

కృష్ణశాస్త్రి మొహంలో ఏ భావం కనపడలేదు మౌనంగా వుండిపోయేడు దాంతో మళ్ళా దీక్షితులుగారే అందుకున్నారు –

''భోజనాలయిన తరువాత మల్కిపురం ప్రయాణం. వెళ్ళి పిల్లని చూసి లగ్నాలు పెట్టుకుందాం.''

కృష్ణశాస్త్రి ఆశ్చర్యంగా చూస్తూ వుండిపోయాడు

''ఏరా ! మాట్లాడవు ?''

''నేనేం మాట్లాడను ? చేసుకునేవాడు శ్రీరావ్ ''

''అందుకే వాణ్ణి రమ్మని రాసింది పరమేశ్వరుడి భార్యనయితే మనం చూసొచ్చి తాంబూలాలు పుచ్చుకున్నాము వీడు చదువు వెలగబెడుతున్నాడు కనుక ఒకవేళ పిల్లని చూడాలంటాడేమోనని రమ్మనమన్నాను అందువల్ల కావాలంటే వాణ్ణి రమ్మను ముగ్గురు వెళ్ళటానికి శంక కనక మీ వదినా వస్తుంది'' గడగడా తేల్చి చెప్పేశారు దీక్షితులుగారు

అంతవరకూ తండ్రి వెనకగా, గోడని ఆనుకొని నిలబడి వున్న శ్రీరావ్ తండ్రి ముందు కొచ్చేడు

''నేనిప్పుడే పెళ్ళి చేసుకోను'' అన్నాడు నెమ్మదిగా

దీక్షితులుగారు కనుబొమ్మలు ముడేసి,

''ఏం ?'' తీవ్రంగానే ప్రశ్నించారు

''నేనింకా చదవాలనుకుంటున్నాను ''

''చదువు పూర్తయిన తరువాతనే అమ్మాయి కాపురానికొస్తుంది, అందుకే చిన్నపిల్లని చేయటం.''

''పాలిటెక్నిక్ అయిన తరువాతకూడా చదువు కుంటాను ''

''చదువుకి మితంలేదు ఎంతయినా చదవచ్చు ''

''మీరెన్ని చెప్పినా నా నిర్ణయం మారదు ''

''నీ నిర్ణయాలతో పనిలేదు నిర్ణయం తీసుకొనేది మేము, నడిచేది నువ్వు ''


''కాని పెళ్ళి జరిగేది నాకే అందువల్ల చెప్తున్నాను నేనీ పెళ్ళి చేసుకోను '

''ఒరేయ్ ! శ్రీరావ్ !'' కంగారుగా అన్నాడు కృష్ణశాస్త్రి

''నువ్వుండ్రా; వీడికి మరీ పొగరు బలిసింది '' అన్నారు దీక్షితులుగారు

''మీరు నా పెళ్ళి ప్రయత్నాలు వదిలేసి మీనాక్షి సంగతి చూడండి ముందు '' అంటూ గబగబా అడుగులు వేస్తూ బయటకు నడిచాడు శ్రీరావ్

మండువాలో ప్రేక్షకుల్లా వున్న లలితాంబ, సుబ్బలక్ష్మి, మీనాక్షి, పరమేశ్వరుడు, గౌతమశాస్త్రి కొయ్యబొమ్మల్లా నిలబడిపోయారు



శ్రీరామ్ విసురుగా బయటకు నడిచి తిన్నగా చెరువు దగ్గరకు వెళ్ళేడు.

ఒకళ్ళిద్దరు పలకరించేరు కాని అతను ఆగలేదు. తిన్నగా వచ్చి గట్టుమీద కూర్చున్నాడు. అతని మనసంతా చికాకుగా వుంది "తను తండ్రిని ఎదిరించి గట్టిగా మాట్లాడేడా? దీంట్లో ముడిపెట్టబడిన చెల్లెలు భవిష్యత్తునికూడా లెక్కచేయకుండా తప్పుగా మాట్లాడేడా? తను చదువుకోవాలంటే ఎవరూ గ్రహించరే.. మీనాక్షి కేం వయసు మీరిపోలేదు ఎందుకు వాళ్ళకి కంగారు? తను ఉద్యోగంచేసి చెల్లెలుపెళ్ళి ఇంతకంటే ఘనంగా చేస్తాడు. ఇప్పుడా పిల్ల పెళ్ళికి తన భవిష్యత్తుని బద్దలుకొట్టి సోపానాలువేయటం మూర్ఖత్వం తండ్రి ఆ విషయం గ్రహించడే? ఎంతసేపూ తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళంటాడు "రాయితీసి చెరువులోకి విసిరేడు. అల్లకల్లోలమయింది చెరువు. అలలు అలలుగా విడింది నీరు—అతని ఆలోచనలాగే.

"గొప్ప ధైర్యంగా చెప్పేవురా. నాన్నకు" అన్నాడు గౌతమ్‌వచ్చి అన్నగారి పక్కన కూర్చుంటూ

"నువ్వెందు కొచ్చేవు?" కోపంగా అడిగేడు శ్రీరామ్

గౌతమ్ భయంగాలేచేడు వెళ్ళబోతూ రోడ్డు కేసి చూస్తూ అదుగో పెద్దన్న వస్తున్నాడు అంటూ పరుగెత్తాడు.

పరమేశ్వరుడు యజ్ఞోపవీతం రాసుకుంటూ వచ్చేడు.

"ఏరా! ఇక్కడ కూర్చున్నావు?"

"ఊరికేనే" ..ముఖం చిట్లించేడు శ్రీరామ్

"నువ్వు చేసింది ఏం బాగోలేదురా. తండ్రి నెదిరించి"

"చూడు ఒరేయి. నీ నీతి వాక్యాలు నా కక్కర్లేదు షటప్ అండ్ గెటవుట్." అన్నాడు చికాకుగా శ్రీరామ్

"షటప్ అండ్ గెట్ అయిటా? అంటే?" అమాయికంగా అడిగేడు పరమేశ్వరుడు నవ్వుతూ తమ్ముడి నోట్లోంచి వచ్చే ఇంగ్లీషు అతనికి ఎంతో గొప్పగా అనిపించింది "దానర్థం నిన్ను నోరు మూసుకుని వెళ్ళమని వెళ్ళు." తీసిపారేశాడు శ్రీరామ్

పరమేశ్వరుడి మొహంలో రక్తం ఇంకిపోయింది

ధర్మో రక్షతి రక్షితః

మొహం తెల్లబడింది తలొంచుకుని, తలను చేత్తో రాసుకుంటూ అక్కడినుంచి కదలబోయాడు.

శ్రీరామ్ మొహం తిప్పుకున్నాడు, క్షణం తర్వాత చూశాడు పరమేశ్వరుడు తలొంచుకుని చేత్తో రాసుకుంటూ దెబ్బతిన్న మనిషిలా వెళ్ళిపోతున్నాడు

శ్రీరామ్ గుండె కలచివేసింది సిగ్గుపడ్డాడు

"ఒరేయ్." పిలిచేడు

"ఏరా..." తలెత్తి చూశాడు పరమేశ్వరుడు

"ఇలారా.." చెయ్యెత్తి పిలిచేడు.

తిరిగి వచ్చేడు పరమేశ్వరుడు

"దానర్థం అది కాదురా ఇప్పుడా విషయాలన్నీ ఎందుకు? అని అర్థం" నవ్వుతూ అన్నాడు.

తెచ్చి పెట్టుకుని నవ్విన నవ్వు శ్రీరామ్‌కే ఇబ్బందిగా తోచింది. మోసం చేస్తున్న గిల్టీ ఫీలింగ్ కనిపించింది.

"అదా దానర్థం?.. భలేవాడివే. భలే తమాషా చేశావు" అమాయకంగా నవ్వేడు పరమేశ్వరుడు.

"నేను వచ్చిన తరువాత నాన్నగారేదైనా తిట్టేరా నన్ను?" అడిగేడు శ్రీరామ్ పరమేశ్వర శాస్త్రి బాధగా తలొంచుకుని –

"వీడి పెళ్ళితో ముడెట్టకుండా నా కూతురి పెళ్ళి చేయలేవా?" అంటూ కోపంగా రంకెలేసి బయటికెళ్ళారు" అన్నాడు.

కోపంగా రంకెలేసి బయల్దేరిన దీక్షితులుగారు తిన్నగా శివరామయ్య మిల్లుకొచ్చి ఆనందరావుని కలిసేరు ఆయన చెప్పినదంతా విని –

"ఎనిమిదివేలే?" అన్నాడతను

"అవునయ్యా. కుమార్తె వివాహం కోసం"

"మంచిదే.. బ్రాహ్మలింట్లో శుభకార్యానికి ఇవ్వటం మాకు జయమే కాని డబ్బు రొటేషన్‌లో వుండిపోయిందే – ఒకటా.. రెండా? ఎనిమిది వేలు! పాత బాకీ అలాగే వుండగా. మరో ఎనిమిది వేలు" గుద్దు తిప్పుతూ అన్నాడు ఆనందరావు

దీక్షితులుగారి ఆత్మాభిమానం దెబ్బతింది ఇన్నేళ్ళ జీవితంలో ఆయనెన్నడూ, ఎవర్నీ నోరు తెరిచి అడగలేదు అడిగిన మొదటిసారి ఆతనలా అనడం తలకొట్టేసినట్లయింది కంఠంలో అశక్తత చోటు చేసుకుంది.

"వడ్డీ ఎంతయినా సరే. ఎక్కడైనా ఏర్పాటు చేయించు" నెమ్మదిగా అన్నారాయన

"ఎవరిస్తారండీ. నా సొమ్మంటే మీదే. అలాగే ఇద్దును. కాని పైవాళ్ళిస్తారా? హామీ అడుగుతారు హామీ ఏముంది? ఆ ఇల్లు అదీ ఆ విలువ చేస్తుందో లేదో? పైగా అది మీదీ, కృష్ణశాస్త్రిగారిదీను జాయింటు చాలా లుకలుకలున్నాయి." నెమ్మదిగా తేల్చిచెప్పేడు ఆనందరావు

దీక్షితులుగారికి కాళ్ళక్రింద నేల క్రుంగిపోతే, అందులో తలదాచుకోవాలనిపించింది తలొంచుకున్నారు ఇన్నేళ్ళ తర్వాత తలొంచుకుని లేచారు నెమ్మదిగా పైనున్న శాలువా జారిపడిపోతూంటే గుమ్మంకేసి కదిలేరు

తండ్రి చెప్పిన ఆఖరి మాటలు ఆనందరావుకి గుర్తొచ్చాయి 'ఒకప్పుడు యజ్ఞన్న దీక్షితులుగారిచ్చిన మూడు వేలతోటే ఈ మిల్లు కొన్నాను ఆ చల్లని చేత్తోనే ఆశీర్వదించేరు డబ్బయితే తిరిగి ఇచ్చేనుకాని బ్రతుకుబాట చూపిన ఆ వంశం ఋణం తీర్చుకోలేను దీక్షితులుగారిస్తే డబ్బు తీసుకో అవసరమైన డబ్బు ఇవ్వు' ఆఖరి మాటలు గుర్తొచ్చిన తరువాత ఉండబట్టలేకపోయాడు ఆనందరావు


"అవసరంగా వుంటే ఓ ఐదు వందలిస్తాను పట్టుకెళ్ళండి" అన్నాడు ఆనందరావు


దీక్షితులుగారి చెవిని ఆ మాట పడిందో లేదో? అవనత వదనుడై పైనున్న శాలువా గాలికెగురుతుంటే గబగబా నడుస్తున్నారాయన

చేత్తో బ్యాగ్ పుచ్చుకుని రోడ్డు ఎక్కి వెళ్ళిపోతున్నాడు శ్రీరామ్

కొడుకుని చూసి మళ్ళీ తల దించుకున్నారు ఆ క్షణంలో ఆయనకు చేతినున్న కడియాలూ, చెవులకున్న కుండలాలూ పైనున్న శాలువా అన్నీ బరువనిపించేయి తలొంచుకుని ఆయన నడుస్తూనే వున్నారు

(ఇంకా వుంది)





ప్రతి వయసులోనూ మీకు తోడు.



అమ్మకి, నాన్నకి, పసివాళ్ళకి, అమ్మమ్మకి, తాతయ్యకి. హార్లిక్స్ అందరికీ ఎంతో మంచిది.


హార్లిక్స్ అంటే శాశ్వత ఆరోగ్యం.

అందువల్లనే కోట్లాది మంది 100కు పైగా సంవత్సరాల నుంచి హార్లిక్స్ మంచి గుణాలను విశ్వసిస్తున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డాక్టర్లంతా ఆరోగ్య సంరక్షణకు హార్లిక్స్ ఆదర్శప్రాయమైనదని శిఫారసు చేశారు. అంటే ఆశ్చర్యం లేదు.


హార్లిక్స్‌లో ఉన్న విలువైన, స్వచ్ఛమైన పోషక పదార్థాలను, వాటి మంచి గుణాలను కాపాడే విధంగా, తేలికగా జీర్ణమయ్యే విధంగా అద్భుతమైన పద్ధతిలో మిశ్రమం చేశారు.

హార్లిక్స్ మీ కుటుంబ జీవితంలో భాగంగా ఉండేట్టు చూచుకోండి. మీ కుటుంబ సభ్యులందరికీ కావలసిన శక్తినంతా సమకూరుస్తుంది.



మంచి పుష్టికరమైనది

HTD-HMM-7535



మనిషి

"మిర్రర్"

అది . .

నేషనల్ హైవే

అందులో విజయవాడ వెళ్ళే మార్గం

అందువల్ల—

ఆ రోడ్డుమీద నిముషానికో బస్సు, రెండు నిముషాలకో లారీ అటో ఇటో దూసుకుపోతున్నాయి.

అలాంటి రోడ్డు ప్రక్కనగల సిటీబస్ స్టాప్‌లో ఎంతకీరాని బస్సుకోసం ఓపికగా ఎదురు చూస్తున్నాను

సమయం పది దాటింది

ఒక ముఖ్యమైన పనిమీదకి ఓ పెద్దమనిషిని కలుసుకోవటానికి మలక్‌పేట కాలనీ వచ్చాను వచ్చిన పని ముగించుకుని బయట పడేసరికి ఆఫీసు టైము దాటిపోయింది

ఎలాగూ లేటు తప్పదు కాబట్టి తాపీగా బస్సు కోసం ఎదురుచూస్తున్నాను

రోడ్డుకి అటువైపున ఓ పెట్రోల్ బంకు వుంది

ఇటుప్రక్కన ఓ పెద్ద చెట్టు

ఆ చెట్టుకింద సిటీ బస్‌స్టాప్

వర్షాకాలం చెరువులో నీటిమట్టం వడివడిగా పెరిగినట్టు, నిముష నిముషానికీ చెట్టుకింద బస్సు కోసం రద్దీ ఎక్కువ అయిపోసాగింది

వచ్చిన ఒకటి అరబస్సుకూడా ఈ జనసమ్మర్థం చూసి ఆగకుండా వెళ్ళిపోతున్నాయి.

ఏమిటి కర్తవ్యం అని ఆలోచిస్తుండగా—

చెవులు చిల్లులు పడేలా—

గుండె అదిరిపోయేలా—

ఏదో ప్రళయం సంభవించినంత కంగారు పుట్టించేలా —

కీ — ఈ — ఈ — చు మని శబ్దం చేసుకుంటూ —

వేగంగా దూసుకుపోతున్న ఓ పెద్ద లారీ సడెన్ బ్రేక్‌తో రోడ్డుమీద నిలిచిపోయింది.

అంతే వేగంతో దానివెనక వస్తున్న మరికొన్ని వాహనాలు ఒకదాని తరువాత మరొకటి మరింత భయంకరమైన శబ్దం చేసుకుంటూ ఆగిపోయాయి

ఆగిన మరుక్షణం ఆ లారీ మళ్ళీ కదిలి వెళ్ళిపోయింది.

దీనికంతకూ కారణం ఓ పిచ్చివాడు.

రోడ్డుమీద వాహనాలను గమనించకుండా మతిభ్రమణంలో అటునుంచి రోడ్డుకి అడ్డంగా ఇటువైపుకి పరుగెత్తుకుంటూ వచ్చాడు

ప్రమాదం రెప్పపాటులో తప్పిపోయింది లేకుంటే, ఈపాటికి అతని ప్రాణం పోయివుండేది

ప్రమాదం జరగనందుకు ఆ బస్ స్టాప్‌లో నుంచున్న వారందరి ముఖంలో పెద్ద రిలీఫ్

అయితే ఆ పిచ్చివాడికి జరిగిన సంగతి స్పృహలో లేదు

అతను తన ధోరణిలో తాను పిచ్చిగా పాడుతూ, అరుస్తూ అటూ ఇటూ తిరగసాగాడు

అతను ఎందుకింత రిస్కు తీసుకుంటున్నాడో !

పిచ్చివాళ్ళకు ప్రాణ భయం వుండదా ?

ఏమో !

అనుకోకుండా ఆ పిచ్చివాడిపై నాకు జాలి ఏర్పడసాగింది ఆ జాలిలో అతని వంక మరింత పరిశీలనగా చూసాను

మనిషికి పాతికేళ్ళుంటాయి. గడ్డం పెరిగింది జుట్టు దుమ్ము కొట్టుకునివుంది

వంటిమీద ఓ చిరిగిన పాంటు వుంది తన సైజుకి సరిపోని ఓ చిరిగిన బుష్‌షర్టు వుంది అతని శరీరము బట్టలు అన్ని మురికిగా జిడ్డుగా వున్నాయి

మనిషి బక్కచిక్కిపోయిలేదు కానీ బలంగా కూడా లేడు. ఏదో వెతుకుతున్నట్టుగా దీక్షగా నేలకేసి చూస్తున్నాడు. మళ్ళీ అంతలోనే ఇటునుంచి అటు, అటునుంచి ఇటు గబగబా నడవసాగాడు

లారీ ప్రమాదం నుంచి తప్పించుకున్నప్పటి నుంచీ, బస్‌స్టాప్‌లో జనం అంతా అతన్నే గమనించసాగారు.

అతను వున్నట్టుండి —

ఓ రాజకీయ నాయకుడి వుపన్యాసం అనుకరిస్తూ ఏవో మాట్లాడటం మొదలుపెట్టాడు

బస్సు రాకపోవటంతో అక్కడివారందరికీ అతనో కాలక్షేపం అయ్యాడు

క్షణంసేపు నేను ఆశ్చర్యపోయాను

కారణం —

అతనినుంచి వెలువడుతున్న మాటల్లో ఎక్కడా అశ్లీలం దొర్లటంలేదు. భాష చాలా చక్కగా వుంది చెప్పే విషయంలో కంటిన్యూటీ వుంది అతను పిచ్చివాడు కాబట్టి సరిపోయింది లేదంటె అదొక భావయుక్తమైన ప్రసంగం భావావేశంతో నిండిన పదజాలం

ఆలోచించగా అతను చాలా తెలివైనవాడని తెలుస్తోంది — కాగా జీవితంలో ఏదో కారణంగా పిచ్చివాడూ అయిపోయివుంటాడు

అతను ఇంకా ఉపన్యాసం కొనసాగిస్తున్నాడు

తరువాత—

రోడ్డుమీద పడివున్న ఓ న్యూస్ పేపరు ముక్కను లౌడ్ స్పీకరు గొట్టంలా చుట్టి, దాన్ని తన నోటిముందు వుంచుకుని, ఒక హిందీ సినిమా పాట పాడటం మొదలు పెట్టాడు

పాటలో చరణాలు ఒకదాని కొకటి సంబంధం లేకుండా అర్థరహితంగా వున్నాయి

దాంతో అక్కడి వారికి నవ్వు వచ్చింది.

ముందు ఎవరో ఒకరు నవ్వారు

తరువాత ఒకరి వెనుక మరొకరు హేళనగా నవ్వసాగారు

కానీ నాకు నవ్వు రాలేదు

తోటి మానవుడి అభాగ్యస్థితిని చూసి నవ్వటం అమానుషం ఎదుటివాడు నిస్సహాయస్థితిలో ఇరుక్కోవటం తనకి హాస్యం ఎంతటి దారుణం ఇది

ఎందుకో ! అతని స్థితికి నాకు తెలియకుండానే నాలో ఏదో బాధ మొదలు అయింది

బస్సు ఇంకా రాలేదు

ఇప్పుడు రాని బస్సుకోసం ఎవరూ బాధపడటం లేదు అందరికీ ఆ పిచ్చివాడు వినోదం అయిపోయాడు

పిచ్చివాడు తన హిందీ పాటను ఆపి, నోటి ముందు ఇంతవరకు లౌడ్‌స్పీకరుగా మడిచిన ఆ న్యూస్ పేపరు తెరిచి, అందులోని అంశం చదివి వినిపించసాగాడు

అదొక ఇంగ్లీషు న్యూస్ పేపరు

అతను అచ్చుగా, ఆలిండియా రేడియోలో న్యూస్ బులెటిన్ చదివినట్టు చదువుతున్నాడు

నా సందేహం తీరిపోయింది

నిస్సందేహంగా అతను విద్యావంతుడే !

కానీ విధి వంచించినట్లుంది పిచ్చివాడైపోయాడు ఇంటవద్ద అతనికి ఎవరున్నారో ఏమో !

తిండిలేక, తోడులేక, రోడ్డుప్రక్కన అనుక్షణం పదిమందిలో అవహేళన చేయబడుతూ, జీవచ్ఛవంలా బ్రతకవలసిరావటం ఖర్మ కాకపోతే ఏమిటి ?

అతను న్యూస్‌పేపరు చదువుతూనే ఒక్కొక్కరి ముందునుంచి కదిలిపోసాగాడు

జాలిగుండె కలవారు తమకు తోచిన ధర్మం చేస్తున్నారు అయిదుపైసల బిళ్ళలు, పదిపైసల నాణేలు అన్నీ కలిపితే రూపాయి వుండవచ్చు

బస్సు ఇంకా రాలేదు.

శాస్త్రీయమ్ !

నీటిలో ఉన్న
ప్రతి వస్తువూ కొంత బరువును పోగొట్టుకొంటుందనేది
ఆర్కిమెడిస్ సూత్రము !

పదవిలో ఉన్న
ప్రతి వ్యక్తీ కొంతవరకైనా నీతి నిజాయితీని వదులు కొంటాడనేది
రాజనీతి తంత్రము !

కోల్పోయిన వస్తువు బరువు = పార్లిపోయిన నీటి బరువు
అని 'క్లియర్ కట్ హైపాథిసిస్' !

కోల్పోయిన నీతి నిజాయితీ బరువు = దాచిపెట్టుకొన్న 'బ్లాక్ మనీ' బరువు
అని స్ట్రెయిట్ అనాలిసిస్ !

— డాక్టర్ గుమ్మమారు రమేష్‌బాబు

రోడ్డుమీద వాహనాలు అతివేగంగా దూసుకు పోతున్నాయి

ప్రజలు అతన్నే గమనిస్తున్నారు

కానీ అతను ఎవరూ వూహించనంత త్వరగా, రెప్పపాటు కాలంలో పరుగెత్తుకుంటూ వెళ్ళి నడిరోడ్డుమీద నిలబడ్డాడు

ఈసారి అతనికి చావు తప్పదు అనుకున్నారు అంతా

కానీ —

ఎదురుగా వస్తున్న ఓ లారీని ఆపమన్నట్టు సంకేతం చేస్తూ నడిరోడ్డుమీద అలాగే నిలబడ్డాడు

లారీ అతివేగంగా వస్తోంది ఇతను తొలిగి పోతాడులే అన్న నమ్మకంతో లారీ వ్యాక్యూమ్ హారన్ మోగించుకుంటూ దూసుకువస్తోంది

ఇప్పుడు అతనికి లారీకి కొద్దిపాటి దూరంవుంది

అతను ఇప్పటికైనా ఇవతలికి వచ్చే అవకాశం వుంది

కానీ అతను అలాగే నిలబడి, రోడ్డుమీద ఎదురుగా దూసుకువస్తున్న లారీని ఆపమన్నట్టు సంకేతం చేస్తూనేవున్నాడు

కీచుమని శబ్దం చేసుకుంటూ లారీ ఆగి పోయింది

ఆ పిచ్చివాడు వెంటనే తన ఒంటిమీద వున్న చొక్కా వూడదీసి, లారీ ముందుభాగం తుడవసాగాడు

అక్కడి ప్రజలకు ఇది అనూహ్యమైన విషయం

అతని చర్య అందరికీ నవ్వు తెప్పించింది

చివరికి లారీ కేబిన్‌లో కూర్చున్నవారికి కూడా

కానీ నాకు నవ్వు రాలేదు

ఆశ్చర్యంతో జరుగుతున్న దృశ్యం గమనిస్తున్నాను

అతను ఇప్పుడు నంబరు ప్లేటు వేళ్ళాడే, లారీ బంపరు మీదకి ఎక్కి నుంచుని, తన మురికి చొక్కాతో డ్రైవరు ముందున్న అద్దం తుడవసాగాడు

ఆ లారీ అలా ఆగిపోవటంవల్ల అటూ ఇటూ వాహనాలకూ అవరోధం అయిపోయి, ట్రాఫిక్ జామ్‌కాసాగింది

ఆ పిచ్చివాడి పట్ల జాలి కలిగిందో —

లేక —

ఇతన్ని వదిలించుకునేందుకు మరో మార్గం లేదనో ఏమో —

ఆ లారీ కేబిన్‌లో కూర్చున్న ఓ పెద్దమనిషి తన జేబులోంచి రెండు రూపాయల నోటు తీసి,

మ ని షి

చెయ్యి బయటకు చాపి, ఆ పిచ్చివాడికి అందించాడు

ఆ నోటు అందుకుని, పిచ్చివాడు లారీ దిగిపోయాడు

క్షణంలో ట్రాఫిక్ క్లియర్ అయిపోయింది

ఆ పిచ్చివాడు తిరిగి చెట్టుకిందికి చేరాడు

అతను తన మురికి పాంటు జేబులోకి చెయ్యి పోనిచ్చి, క్షణం తరువాత బయటకు తీసాడు

ఇప్పుడు అతని చేతిలో రూపాయి నోట్ల మడత వుంది

ఆ కట్టలోకి ఈ రెండు రూపాయల నోటు జతపరిచి మొత్తం డబ్బు తిరిగి జేబులో భద్రపరిచాడు

అతని జేబులో అంత డబ్బువుంటుందని ఎవరూ వూహించలేదు కాగా అతను క్షణంలో రెండు రూపాయలు సంపాదించిన తీరు అందరికీ ఆశ్చర్యంతోపాటు అసూయ కూడా కలిగించింది

రోజు అంతా రెక్కలు ముక్కలు చేసుకున్నా రెండు రూపాయలు మిగలని రోజులు ఇవి అలాంటేది ఆ పిచ్చివాడు నిముష మాత్రంలో ఎలాంటి పెట్టుబడి, ఎలాంటి శ్రమలేకుండా డబ్బు సంపాదించటం అక్కడి ప్రజలకు సహింపరాని విషయం అయిపోయింది

సూటు బూటు వేసుకుని నాగరికహోదా ప్రదర్శిస్తున్న అందరికీ అతను అసూయ కలిగించసాగాడు

అంతే!

ఆ అసూయలో తలా ఒకమాట అన్నారు

''ఇలాంటి పిచ్చివాళ్ళు పెద్ద న్యూసెన్సు''

''చూడండి! ట్రాఫిక్ ఎలా జామ్ అయిందో''

''ఇతను లారీకింద పడి చనిపోతే నో ప్రాబ్లెం కానీ ఇతన్ని సేవ్ చేయాలన్న ప్రయత్నంలో వేగంగా వచ్చే లారీలు కంట్రోలు తప్పి ఈ చెట్టుకి గుద్దుకుంటే ముందు మనం ఛస్తాం''

''ఇలాంటి వారివల్ల దమ్మిడీ ప్రయోజనంలేదు సరిగదా, సమాజానికి పెద్ద నష్టం''

''అతన్ని తీసుకువెళ్ళి పిచ్చి ఆసుపత్రిలో చేర్పించాలి''

''కాదు కాదు ముందు పోలీసులకి అప్పగించాలి వాళ్ళు ముందు దేహశుద్ధి చేస్తారు''

''ఆ పనికి పోలీసులుదాకా ఎందుకు?''

''మనమే నాలుగు అంటించితే దారికివస్తాడు''

''పట్టుకోండి''

పా ల న

అంతా సవ్యంగా సాగితే—

స్వాతంత్ర్యం మంచిదే!

పాలకులకు ఆవేశం రానీక

ఏమి చేస్తున్నారని అడగక!

వేళ్ళు లెక్కేస్తూపోతే

ఎన్ని ఏళ్ళయినా లెక్కించవచ్చు

ప్రయోజన శూన్యంగా!!

—ఉత్పల వరదరాజా

తన్నండి''

''మారో—''

ఇంతలో —

సిటీబస్సు వచ్చింది

పిచ్చివాడి విషయం మరిచిపోయి అంతా బస్సు మీద ఎగబడ్డారు

నిముషంలో బస్సు వెళ్ళిపోయింది

నాకెందుకో బస్సు ఎక్కాలనిపించలేదు

ఇప్పుడు చెట్టుకింద నేను, ఆ పిచ్చివాడు!

''చూడు బాబూ! నీవాళ్ళు ఎవరూ లేరా నీకు ఈ పిచ్చి ఎలా వచ్చింది'' అన్నాను నేను

''అంతా వున్నారు కానీ మీరనుకున్నట్టు నాకు పిచ్చిలేదు''

నేను ఆశ్చర్యపోలేదు కారణం పిచ్చివాళ్ళు తమకి పిచ్చి వుందని ఎప్పుడూ వప్పుకోరు

''పిచ్చి లేదంటావు మరి రోడ్డుమీద అలా పరుగెత్తటం పిచ్చివాడి చర్య కాదూ''

''అలా మీకనిపించవచ్చు''

''మరి నీకేమనిపిస్తుంది''

''నాకేమనిపించినా, చూసేవారికి నేను పిచ్చివాడుగా అగుపించటమే నాకు కావలసింది''

''ఎందుకు?''

''పొట్టకూటి కోసం'' అన్నాడు అతను సూటిగా నా కళ్ళల్లోకి చూస్తూ

''అయితే అలా రోడ్డుకి అడ్డంగా నిలబడటం రిస్కు కదూ''

''తప్పదు యం ఏ పాస్ అయ్యాను ఉద్యోగం లేదు నామీద నాలుగు ప్రాణాలు ఆధారపడి వున్నాయి ముసలి తల్లిదండ్రులు ఇంకా పెద్దరికం ఏర్పడని చిన్న తమ్ముళ్ళు ఏదో రకంగా ఇంత సంపాదించి వాళ్ళకి తిండి పెట్టాలి—''

అతను తను చెప్పేది పూర్తి చేయకుండానే గబగబా పరుగెత్తుకెళ్ళి రోడ్డుమీద నిలబడ్డాడు

ఎదుయగా ఓ లారీ దూసుకువస్తోంది

అతను లారీని ఆపమన్నట్టుగా సంకేతం చేస్తున్నాడు


లారీ కీచుమని శబ్దం చేస్తూ ఆగింది

కానీ అతని ముందు కాదు

అతన్ని దాటి పదిగజాల అవతల —

అతను రక్తం మడుగులో వున్నాడు

''నా మీద నాలుగు ప్రాణాయి ఆధారపడి వున్నాయి'' అన్న అతని మాటలు నా చెవిలో గింగురుమంటున్నాయి ●





దేవదాసీ

విన్నకోట సుశీలాదేవి

సంస్కృత పండితులు స్త్రీలను కేవలము మృదూక్తులతో మాత్రం సంతోషపెట్టారు చీకటి గదిలో బంధింపబడిన స్త్రీని ''అసూర్యం పశ్య'' అన్నారు భర్త చనిపోయిన విధవను 'పూర్వ సువాసిని' అన్నారు శరీరాన్ని అమ్ముకొని జీవించే స్త్రీని ''దేవదాసి'' అన్నారు

8వ శతాబ్దం తర్వాత బాగా ప్రజాదరణ పొందిన దురాచారం దేవదాసీలు లేక దేవాలయ కన్యలకు సంబంధించినది శైవ, వైష్ణవ మత విజృంభణముతోపాటు దేవాలయాలలో వ్యభిచారము సర్వసాధారణమైపోయింది. ప్రాచీనకాలంలో సోమ రసాన్ని త్రాగి, మాంసాహారాన్ని తిని, భయంకరంగా తిరిగే, ఇంద్రుడు — అతని అనుచరుల స్థానాలను ఈ ఇద్దరు దేవుళ్ళు ఆక్రమించారు.

ఈ క్రొత్త దేవుళ్ల వినోదాలు వేరు వీరు సుగంధిజల స్నానాలు, ఆభరణాలు, పుష్పములు, హంసతూలికా తల్పాలు, పాలు, పళ్ళు — అన్నిటినీ మించి నాట్య సంగీతాలను ప్రేమిస్తారు ఆ కారణంచే ఆ దేవతల వినోద సంతోషాలకు నాట్య స్త్రీలను దేవాలయాల్లో ప్రవేశపెట్టి వారిచే పాడించి, ఆడించటం మొదలుపెట్టారు మత ప్రవర్తకులు గుప్తుల స్వర్ణయుగంలో కూడా రాజనర్తకులు, దేవాలయ నర్తకులు నియమింప బడినట్లు ఆనాటి సారస్వతం వలన తెలుస్తోంది

ఉజ్జయినీ పట్టణమునందలి మహాకాళీ దేవాలయములో కన్యలు నృత్యం చేస్తున్నారని కాళిదాసు మేఘసందేశంలో వర్ణించారు

దేవదాసీలు నాట్య సంగీతాదులను బాగా అభ్యసించి అభివృద్ధి చేశారని — ఈనాడు దేవదాసీ వ్యవస్థ తొలగింపబడటం వలన ఆ కళలకు సంప్రదాయపు విలువలు పోయాయని కొందరు నేడు విచారిస్తున్నారు కానీ వ్యభిచారానికి ఆలవాలమైన దేవదాసీలకు విముక్తి లభించడం వలన సంఘానికి చాలా మేలు జరిగింది

హుయాన్‌సాంగ్ భారతదేశానికి వచ్చేనాటికి దేవదాసీలు దేశమంతటా వున్నారు భవిష్యపురాణంలో సూర్యలోకాన్ని చేరుకోడానికి వుత్తమమార్గం కొందరు బాలికలను దేవాలయాలకు అంకితం చేయడమే అని వున్నదట

గజినీమహమ్మదు 11 శ. లో ఈ దేశంపై దండయాత్ర చేసేనాటికి సోమనాథ దేవాలయంలో 500 మంది దేవదాసీలున్నట్లు — వారు ఉదయం, సాయంత్రం దేవసన్నిధిలో తమ కళలను ప్రదర్శించి నట్లు చారిత్రికాధారాలున్నాయని అంటున్నారు గుజరాతులో 20 వేలమంది దేవదాసీలు — 4 వేల దేవాలయాలలో వున్నట్లు — దేవునికి అలంకరణ చేస్తున్నప్పుడు, నైవేద్యం పెడుతున్నప్పుడు — పాడేవారని మధ్యయుగంలోని గ్రంథాలనుబట్టి తెలుస్తోంది !

ఋగ్వేద కాలంలో రాజనర్తకులేగాక, వేశ్యలు కూడా వున్నారనడానికి ఆధారాలున్నాయి కాంతివంతమైన సరిగంచు వస్త్రాలు ధరించి, వక్షస్థలాన్ని దిగంబరంగా వుంచుకున్న నర్తకివలె ఉషస్సు వచ్చిందని వర్ణింపబడింది దీనినిబట్టి ఆనాడు నాట్యవృత్తిచే జీవించే స్త్రీలున్నారని వారు సంతలకు, వుత్సవాలకు వెళ్ళి, యువకుల యెడ కపటప్రేమ ప్రదర్శించేవారని వూహించవచ్చు !

ఋగ్వేదకాలంలో గౌరవనీయ కుటుంబాలలోని కన్యలు కూడా నాట్యం, సంగీతం, చిత్రలేఖనం నేర్చుకునేవారు స్త్రీలమీద నిషేధాలు ఏర్పడిన తర్వాత ఈ కళలను దేవదాసీలు నేర్చుకున్నారు వారి వృత్తికి అంటే — పురుషులను ఆకర్షించడానికి నాట్య, సంగీతాలు చాలా సహాయపడ్డాయి కానీ వారికి సంఘంలో గౌరవస్థానం లేదు

శ్రౌతసూత్రాల కాలంలో దేవదాసీలు పెట్టిన భోజనం, సన్యాసులు, బ్రాహ్మణులు తినరాదని నిషేధించారు

బుద్ధుని కాలంలో కూడా వేశ్యావృత్తి వుంది అంబాపాలిక వంటి వేశ్యలు, పతితలు, బౌద్ధ సంఘంలో చేరారు ''థీరగాథ''లను వ్రాసినవారిలో కొందరు వ్యభిచార గృహాలనుండి వచ్చినవారున్నారు జాతకధలలో వేశ్యలను గూర్చిన వర్ణనలున్నాయి ఆ రోజులలో వారికి రాజాదరణ కూడా వున్నది

ఈ కాలంలో కొందరికి భార్యలు, వుంపుడుకత్తెలు వుండేవారు ఉంపుడుగత్తెలకు పుట్టిన బిడ్డలు కూడా చట్టబద్ధంగా పరిగణింపబడ్డారు

చాణక్యుడు వేశ్యలకు చాలా ప్రాముఖ్యమిచ్చాడు వారు అందచందాలతో, హావభావాలతో అలరింప



చేయగలిగిన కళాప్రియులని పొగిడాడు. వారు రాజ దర్బారులో సంగీతం, నృత్యం ప్రదర్శించి రాజుకు మానసోల్లాసాన్ని కలిగించడమేకాక విదేశీయులు వచ్చినప్పుడు వారి మనోగత భావాలను, ఆలోచనలను తేలికగా కనిపెట్టి వెంటనే రాజుగారికి వర్తమానం పంపేవారుట

ఆనాడు ప్రతి పట్టణంలో వేశ్యలున్నారు వారి ఆదాయం బాగుండేదిట, వారి ఆదాయపు లెక్కలను పరీక్షించడానికి చాణక్యుడు అధికారులను నియమించాడు కానీ చాణక్యుడు వేశ్యల వలన ఏదైనా ప్రమాదం వస్తుందేమోనని వారిమీద గూఢచారులను కూడా నియమించాడు

వాత్స్యాయనుడు తన కాలంలోని నాగరికుని జీవితాన్ని ఇలా వర్ణించాడు నాగరికుని చేతినిండా డబ్బు వుంది పనిలేదు జీవితాన్ని విలాసంగా గడిపేవాడు అతనికి ఇద్దరు భార్యలు ఒక భార్య సీతాదేవిని ఆదర్శంగా పెట్టుకుని ఇంట్లోనే వుండి ఆదర్శంగా జీవిస్తూ — దురాచారుడైన భర్త క్షేమానికి ప్రార్థనలు చేసేదిట రెండవ భార్య గణిక, విలాసవతి, ఆమె కళలను అభ్యసించి ఈ సోమరులను సంతోషపెట్టేది

కవులు, గాయకులు, ధనవంతులైన వ్యాపారులు, అత్యున్నతోద్యోగులు వేశ్యల ఇండ్లకు పోయేవారు రాజులు కూడా వేశ్యలకు దాసులే ! కారణం రాజులు కాముకులు కాబట్టే, వాత్స్యాయనుని కామ సూత్రాలలో గణిక (వేశ్య) జీవితం ఆమె అవలంబించవలసిన పద్ధతులు వర్ణింపబడినవి విచిత్రమేమిటంటే గణికలను ఆనాడు సంఘంలో ఎవరూ నిందించేవారుకాదు ఆమె అందరికీ విలాసాన్ని, ఆనందాన్ని పంచిపెట్టే వస్తువు కదా !

ముస్లిము పాలనకు ముందు ధనవంతులైన హిందూ స్త్రీలు పరదా పాటించేవారు ముస్లిము పాలనతో మధ్య తరగతి స్త్రీలు కూడా పరదాలోకి పోయారు పర్దా వలన వేశ్యలు ఎక్కువైనారు వేశ్యలకు పర్దా అక్కరలేదు స్వేచ్ఛను కోరిన స్త్రీలు వేశ్యలైనారు ఈ వేశ్యల సంఖ్య ఎక్కువయి నందువల్ల అల్లావుద్దీన్ ఖిల్జీ ఒక ప్రత్యేక శాసనాన్ని తయారుచేయవలసి వచ్చింది

మొగలు జనానాలోని స్త్రీల వినోదార్థం ''సంత'' అనేదిపెట్టారు ఆ సంతలో అంగడులు పెట్టేందుకు జహంగీరు, షాజహానులు గణికలను ఆహ్వానించేవారుట ! ఔరంగజేబు మాత్రం గణికలను అంతఃపురంలోకి రానిచ్చేవాడు కాదు జహంగీరు షాజహాను ఎక్కువకాలం ఈ నర్తకీమణులతో గడిపేవారుట !

విజయనగర రాజుల కాలంలో దేవదాసీలు ఎక్కువగా వున్నారని చరిత్రకారులు వ్రాశారు ''పియాస్'' అనే చరిత్రకారుడు ఇలా వ్రాశాడు ''హిందువులు దేవుని విగ్రహానికి రోజూ ఆహారం పెడతారు అది ఆయన తింటాడుట ! ఆయన తినేటప్పుడు ఆ దేవాలయానికి చెందిన నాట్యకత్తెలు నాట్యం చేస్తారు, వారికి పుట్టిన బిడ్డలు కూడా దేవాలయానికి చెందినవారే ! శీలం లేని ఈ స్త్రీలు మంచి వీధులలో అతివైభవమైన ఇళ్లల్లో నివసిస్తారు అన్ని పట్టణాలలోనూ ఇంతే ! వారికే

దేవదాసీ

గౌరవం లభిస్తుంది. గౌరవనీయుడైన ఏ పురుషుడైనా వారి ఇంటికి వెళ్లవచ్చు!"

"ఈ వేశ్యల అందం — వారి ఇళ్ల వైభవం వర్ణనాతీతమైనవ"ని వ్రాశాడు అబ్దుల్ రజాక్.

కృష్ణదేవరాయలు — నరసరాజు భోగకాంతయైన నాగాంబిక కుమారుడని కొందరన్నారు. కృష్ణరాయల కీర్తిని రక్షించడానికి కొందరు కాదన్నారు.

కాకతీయుల కాలంనాటి ఓరుగల్లు పట్టణాన్ని గూర్చి వ్రాస్తూ ఒక చరిత్రకారుడు "ఆ కాలంలో అన్ని కులాలయందు వేశ్యలు వేరువేరుగా వున్నారు" అని అన్నాడు. అంటే వేశ్యలయందు వర్ణవ్యవస్థ వున్నదని, వ్యభిచారం కూడా సవర్ణుల మధ్యనే జరిగేదన్నమాట!

18, 19 శ లలో వ్యభిచారం ఎక్కువైంది. ప్రతి పట్టణంలోనూ, వ్యభిచార గృహాలు వెలిశాయి! ధనవంతులు తమ గొప్పదనాన్ని ప్రకటించుకోడానికి భోగం మేళాలు ఏర్పాటు చేసేవారు. దేవాలయాల్లో వుదయం, సాయంత్రం దేవదాసీలు నృత్యం చేసేవారు.

ఉంపుడుకత్తెలను బహిరంగంగా పెట్టుకోడం, వారిని భార్యవలె పోషించడం సామాన్య విషయమై, గొప్పదనానికి చిహ్నంగా, తయారైంది. ఈ వేశ్యలను వుంచుకున్న మగవాళ్లు తమ భార్యలను హింసించేవారు.

ఇంతగా సంఘంలో జీర్ణించిపోయిన వేశ్యావ్యవస్థ ఋగ్వేదకాలంలోనే ఏర్పడిందని చెప్తే చాలామంది ఆశ్చర్యపడవచ్చు! కారణం — ఋగ్వేదార్యులు స్త్రీలను ఎంతో గౌరవించేవారు. కానీ వారే ఈ వ్యవస్థని ఆమోదించారు.

ఋగ్వేదంలో అప్సరసలను, దేవతా స్త్రీలను గూర్చి చెప్పబడింది. అంతేకాదు వారికి సౌందర్యం, ఇతర ఆకర్షణ శక్తులున్నాయని వర్ణింపబడింది.

శతపథ బ్రాహ్మణంలో అప్సరసలు అధిక సౌందర్యాన్ని కలిగి నాట్యము — సంగీతము — పరిహాస నాటకాలు వేయడం నేర్చినట్లు చెప్పబడింది. అప్సరసలకు గంధర్వులు ప్రియులు. దీనిలో ఒక చోట "అప్సరా జారము పసిష్మయమాణా!" అని వుంది. అంటే — అప్సరస తన ప్రియుడైన గంధర్వుని చూచి నవ్వింది అని అర్థం.

ఊర్వశి దేవవేశ్య! ఈమె పురూరవుడు అనే రాజుని ప్రేమించింది. దీనినిబట్టి గంధర్వులతో పాటు మానవులు కూడా అప్సరసల ప్రేమకు పాత్రులైనట్లు తెలుస్తోంది.

క్రీస్తుకు చాలా శతాబ్దులకు ముందు నుండే అప్సరస విగ్రహాలు నగ్నంగానూ, అర్ధనగ్నంగానూ స్థూపాలయందు, దేవాలయ కుడ్యాలయందు, వివిధ భంగిమలలో చెక్కబడినవి. వీరిని సుర సుందరులనేవారు. ఈ దేవ నర్తకుల నుండే తర్వాతి కాలంలో దేవదాసీ వ్యవస్థ ఏర్పడి వుంటుంది.

ఈ వ్యవస్థ ఏర్పడ్డానికి ఇంకో కారణం కూడా వుంది. అనార్యులతోడి యుద్ధాలలో ఆర్యులు గెలిచేవారు. అనార్య పురుషులు చనిపోయినా, ఓడిపోయినా, వారి భార్యలను, బాలికలను బందీలుగా ఆర్యులు తీసుకొచ్చేవారు. వీరిలో వివాహయోగ్యులైన బాలికలను బానిసలుగా తన ఇంటికి తెచ్చుకునేవారు. వీరిని వధువులని పిలిచేవారు. వీరు ఆర్య పురుషునికి ఉంపుడుకత్తెలుగా వుండేవారు.

ఇక బందీలలో వున్న వివాహిత స్త్రీలను — ఈ పురుషులు బానిసలుగా స్వీకరించేవారు కాదు. మరి వారెలా జీవించాలి? అందుకే వారు వేశ్యావృత్తిని స్వీకరించేవారని చెప్పాలి.

ఋగ్వేదంలోని ఊర్వశి పురూరవుల కథ చదివితే ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది. పురూరవుడు ఆర్య చక్రవర్తి. ఆయన ఊర్వశిని గాఢంగా ప్రేమించాడు. కానీ ఊర్వశి పురూరవుని పెళ్లి చేసుకోడానికి ఇష్టపడలేదు. ఒక ఒడంబడిక చేసికొని, అతనితో కొంతకాలం వుండి — అతడిని మోసం చేసి వెళ్లిపోతుంది. రాజు దుఃఖిస్తాడు. అప్పుడు ఊర్వశి అతనితో "ఇలా జరుగుతుందని నాకు ముందే తెలుసు! అందుకే ఆ రోజు నీకు మన ప్రేమ నియమాల్ని గూర్చి చెప్పాను. నువ్వు నా మాట వినలేదు. ఇప్పుడు నువ్వు ఏం చెప్పినా ప్రయోజనం లేదు!" అంటుంది.

ఈ తాత్కాలిక ఊర్వశి, పురూరవుల సంయోగము ఏకత్ర అనురాగంచే ఏర్పడింది. ఊర్వశి కొన్ని షరతులుపెట్టి, కేవలం తన బాహ్య శరీరాన్ని మాత్రమే పురూరవునికి అర్పించింది. ఇక్కడ ఊర్వశి శరీరాన్ని అమ్ముకునే సామాన్య వెలయాలు వలె ప్రవర్తించింది. ఊర్వశి తన భావాలను పురూరవునితో స్పష్టంగా చెప్పింది! "ఓ మూర్ఖుడా! తిరిగి ఇంటికి వెళ్ళిపో! నీవు నన్ను జయించలేవు. స్త్రీలలో శాశ్వత స్నేహం వుండదు. స్త్రీల హృదయాలు చిరుతపులుల హృదయాల వంటివి!" పురూరవుడు ఎంత బ్రతిమాలినా, దుఃఖించినా ఆమె వినలేదు. ఆమె హృదయం కరగలేదు. ఇక్కడ ఆర్యులచే భర్త చంపబడగా నిరాధారయై వేశ్యావృత్తి స్వీకరించిన అనార్యస్త్రీల కోపమూర్తిత హృదయం ప్రతిబింబిస్తోంది!

వేశ్యావర్ణనము మన కావ్యలక్షణాలలో ఒకటి. వేశ్యలను తలుచుకునేటప్పటికి కవులు పులకితులై, శరీరాన్ని మర్చిపోతారు. "విజయనగరంలోని వెలయాండ్రు రంభాదులను కూడా మించిపోతార"ని పెద్దన వర్ణించాడు!

రక్షణ!

కుట్రలతో
కుతంత్రాలతో
కుళ్ళిపోకుండా
కంపుగొట్టకుండా
ఉండటానికే
నా దేశానికి
తల దగ్గర మంచుకొండలూ!
కాళ్ళ దగ్గర ఉప్పసముద్రాలూ!

— కే. కిశోరుబాబు
— కే. అశోకుబాబు

కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదలో "ఉదయవేళలందు జడలనుండి వాడిపోయిన పువ్వులను కృతాభ్యసలైన వేశ్యలు చేతివేళ్లతో తుంపుతుంటే వీణ మీటినట్లుగా వుండి ఆ పూల వాసనకు చేరిన తుమ్మెదల రొద క్రిందపోయే కాముకులకు సంగీత ధ్వనియే మోననే భ్రాంతిని కలిగిస్తోంద"ని వర్ణించాడు!

ఈవిధంగా వేశ్యావృత్తి అప్రతిహతంగా, జీవనది వలె ఋగ్వేదార్యుల కాలంనుండి సాగుచునే వుంది.

1925 సం॥లో కొందరు వేశ్యలు గాంధీ మహాత్ముని కలిశారు. ఆయన ఆ సందర్భంలో వ్రాసిన మాటలు చూడండి —

"పతితలైన స్త్రీలను దేవదాసిలని గానీ, మరి ఏ పేరుతో గానీ పిలవండి! సమస్య ఒక్కటే! శరీరాన్ని అమ్ముకునే స్త్రీలకు 'దేవదాసి'లని అందమైన పేరు పెట్టారు. పురుషుని తుచ్ఛ కామ తృప్తికి చాలామంది స్త్రీలు తమ పవిత్రతను అమ్ముకుంటున్నారనే విషయం తీవ్రమైన సిగ్గును, విచారాన్ని, అవమానాన్ని కలిగిస్తుంది. అంటు రోగాలకు స్థానమైన ఈ ప్రదేశాలకు వెళ్లేవారిలో అధిక సంఖ్యాకులు గృహస్తులు. వీరు రెండు పాపాలు చేస్తున్నారు. 'నాతి చరామి' అని అగ్నిసాక్షిగా ప్రమాణము చేసి వివాహమాడిన భార్యకు అన్యాయం చేస్తున్నారు. తమ చెల్లెళ్ల పవిత్రతను ఎలా కాపాడతారో అంత శ్రద్ధతోనూ ఇతరస్త్రీల పవిత్రతను కాపాడవలసి వుంది. కానీ వారలా చేయక పాపమాచరిస్తున్నారు. భారతదేశంలోని పురుషులమైన మనము ఆత్మగౌరవం కలవారమైతే ఈ పాపకార్యాన్ని ఒక్కరోజులోనే అంతం చేయవచ్చు. పెండ్లి చేసుకున్నా, చేసుకోకపోయినా ప్రతి యువకుడు నేను వ్రాసిన దానియొక్క అంతరార్థాన్ని గ్రహించమని కోరుతున్నాను. ఈ సాంఘిక రోగము— కాదు — ఈ నైతిక కుష్ఠు రోగమును గూర్చి ఎంత రాసినా తరగదు."

ఈ విధంగా — యుగయుగాల నుండి మహాత్ములు పురుషునికి నీతిబోధ చేస్తూనేవున్నారు. కానీ మనిషి మారడంలేదు. ఏ దురాచారమూ పోవడంలేదు.


ఈ వేశ్యావృత్తి ఈ నాగరిక ప్రపంచంలో ఎంతగా వేళ్లు పాతుకుపోయిందో అందరికీ తెలిసిందే!

సినిమాలలో డబ్బుకోసం అర్ధనగ్నంగా, నగ్నంగా నర్తించే స్త్రీలు ఈ వేశ్యావృత్తిని పోగొట్టగలరా? అందాల పోటీల్లోనూ, వివిధ వ్యాపార ప్రకటనలకు అంగాంగాలను ప్రదర్శించే యువతులు స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడగలరా? కాలక్షేపం కోసం, ఫ్యాషన్ కోసం వ్యభిచారం చేసే స్త్రీలున్న ఈ నవనాగరిక ప్రపంచంలో ఈ వేశ్యావృత్తి కూడా ఒక లాభసాటి వ్యాపారమైంది. ఈనాడు ఈ వృత్తి సంగీత నాట్యాలతో పొత్తును వదులుకొంది. శరీరాన్ని అమ్ముకుని ధనం సంపాదించడమే ప్రధానమైపోయింది.

ఈ వేశ్యావృత్తిని తొలగించడం అసాధ్యం! ఈ ప్రపంచంలో స్త్రీ పురుషులు వున్నంతకాలం వుంటుంది. కాలానుగుణంగా పేర్లు మారవచ్చు. కానీ అసలు వ్యవస్థ మారదు! పోదు! ★

అబద్ధం!

కప్పగంతుల మల్లికార్జునరావు



సత్యమూర్తి గారిది మాది వొకే వూరు, వొకే వీధి. ఆయన కుటుంబాన్ని గురించి నాకు బాగా తెల్సు. ఆయన భోగట్టా అడగడానికి రమణమూర్తిగారు పొద్దున్నే స్వయంగా మా యింటికి వచ్చాడు.

ఉద్యోగపు బదిలీల్లో భాగంగా యీవూరు చేరిన ఆరు ఏడేళ్ళుగా రమణమూర్తిగారితో గట్టి పరిచయమే యేర్పడింది. ఆయనకు నేనంటే గొప్ప వాత్సల్యం అభిమానం. నేను ప్రచురించిన వో గ్రంథానికి ఆయన కృతి భర్త—నేను కృతి కర్త!

అంచేత మారు ప్రశ్నలు అడగకుండా సత్యమూర్తిగారిని గురించి నాకు తెల్సిన దంతా చెప్పేను.

సత్యమూర్తిగారంటే నాకు విపరీతమైన గౌరవం. అంత గౌరవానికి గల కారణం ఆయనలోని బలహీనత! సత్యమూర్తిగారి బలహీనత— చచ్చినా అబద్ధం చెప్పక పోవటం! సత్యసంధుడాయన!

“ఈ రోజుల్లో కూడా యింకా అలాంటి సత్యహరిశ్చంద్రులున్నారంటే నేను నమ్మను. మీరు రచయితలు కదా? ఎగ్జాగరేట్ చేస్తున్నారు!”

రమణరావుగారు అలా అంటారని నాకు తెల్సు. వ్యక్తిగా ఆయన పరమ నైష్ఠికుడు, ధర్మిష్ఠి అయినా, వృత్తి ధర్మంగా ఆయన రోజూ ఎన్నో అబద్ధాలాడుతుంటాడు. ఇతరులచేత ఆడిస్తుంటాడు. సత్యాన్నే నమ్ముకొని వుంటే అంత పెద్ద క్రిమినల్ లాయర్ ఎలా అయి వుండేవాడు?

“మీరు నమ్మితే అసహజంగాని నమ్మక పోవటంలో ఆశ్చర్యమేముంది? కాని సత్యం ప్రపంచంలో యింకా చావలేదనటానికి వుదాహరణగా సత్యమూర్తిగారు. అందుకే ఆయనకు ‘వొట్టి అప్రయోజకుడు’ అన్న ముద్ర పడింది ‘చెట్టు క్రింద ప్లీడరు’ అన్న బిరుదు లభించింది. చిన్న చిన్న అబద్ధాలు కూడా ఆడలేక వొక్కగానొక్క ఆడపిల్ల పెళ్ళి చేయలేక అవస్థ పడటం నాకు తెలుసునండీ. నీతి నిజాయితీలకీ, సత్యానికీ బొత్తిగా విలువ లేని కాలం వచ్చింది.ఏమిటో?”

‘ఆ పిల్ల పెళ్లి విషయంగానే నాకు ఉత్తరం రాసేరు— ఆ హరిశ్చంద్రుడుగారు. అందుకే...’’

నాకు అంతా అర్థమయింది.

అయితే పద్మినికింకా పెళ్లి కాలేదన్న మాట? పాపం!

పద్మిని చాలా చాలా ఏళ్ళ క్రితం నా శిష్యురాలు!

“సత్యమూర్తిగారి సత్యసంధాతను గూర్చి మీరు అంత గొప్పగాచెప్పినా మీ కథ చదువుతున్నట్లు వున్నదేకాని నిజం అనిపించటం లేదు ప్రత్యక్ష ప్రమాణం కావాలి నాకు. ఆయనచేత అబద్ధాలు ఆడించి మీ మాటలు కల్పనలని, అతిశయోక్తులని నిరూపిస్తాను నేను.’’

‘అంటే......?’

‘అవసరమైనపుడు మీరు నాతో పెళ్లి చూపులకు రావాలి. అంతే...’

* * *

పోస్ట్‌మేన్ యిచ్చిపోయిన కవరు చించి

పుత్తరం చదువుకొని నీరసంగా కుర్చీలో కూలబడ్డాడు సత్యమూర్తి.

'ఏమిటండీ? రమణమూర్తిగారివద్ద నుంచేనా ఆ వుత్తరం? ఏం రాసేరో చెప్పకుండా ఆ మౌనవ్రతం ఏమిట్సి?'

'మనం అనుకొన్న ఆయనగారి మేనల్లుడికి యీ మధ్యనే వివాహం అయిపోయిందిట!'

'అయ్యోఖర్మ!అయినా పెళ్ళి అయిపోయిన వాడి సంబంధం ఏ తలకిమాసినవాడు చెప్పేడు మీకు? ఎవరో మిమ్మల్ని ఆటలు పట్టించ టానికి యీ సంబంధం చెప్పి వుంటాడు. ఆఖరికి మన పిల్ల పెళ్ళి వూరూరా వారికి ఎగతాళి ఆట అయిందన్నమాట! అసలు— దానికి వివాహ యోగ్యత వుంటే మీ కడుపున ఎందుకు పుడుతుంది? సత్య హరిశ్చంద్రుడిలా అబద్ధమాడనని భీష్మించుకు కూర్చొని వచ్చిన సంబంధాలని చెడగొట్టుకునే తండ్రి నెక్కడైనా చూచామా అని!'

వర్ధనమ్మ కన్నకడుపు ఆక్రోశం అది. ఆమెకి భర్త అంటే అపరిమితమైన గౌరవం.

సత్యమూర్తి ప్లీడరుగా ప్రాక్టీసు పెట్టిన తొలి రోజుల్లో అబద్ధాలు ఆడలేక తీసుకొన్న కేసులన్నీ వోడిపోతున్న భర్తకు నైతికంగా అండగా నిల్చింది కాని ధనాశతో పన్నెత్తు మాట అనలేదు.

'అబద్ధాలాడి, అన్యాయాలుచేసి ఆర్జించిన ధనం మనకు నిజమైన సుఖ సంతోషాల నివ్వదండీ మీ సత్యసంధతే మన కుటుం బానికి తరగిపోని సంపద.'

నిజానికి సత్యమూర్తి సత్యహరిశ్చంద్రుడిలా, గాంధీగారిలా, అబద్ధాలు ఆడనని ఎవరి ముందూ శపథాలు చెయ్యలేదు. కానీ ఎలా అలవాటయిందో సత్యం చెప్పటం చిన్ననాటి నుంచి అలవాటయింది.

కాలక్రమేణా కుటుంబ బాధ్యతలు నెత్తిన పడి, బ్రతుకు బరువు తెల్సివచ్చాక, ఆయనకు అందరిలాగా అబద్ధాలు ఆడైనా సంపా దించాలన్న కోరిక కలుగకపోలేదు. కానీ దుర్గుణంలాగా సద్గుణమూ వో అలవాటే. అబద్ధం ఆడలేక పోయేవాడు. సమయానికి నిజం చెప్పేసేవాడు.

"సత్యమూర్తిగారూ, మీకు 'లా'లో ఎంత పాండిత్యమున్నదో మాకు తెల్సండీ. కానీ తీర్పులు యిచ్చేది ఎవిడెన్సులమీద. సాక్ష్యాలు సృష్టించలేని పాండిత్యం, తెలివితేటలు ఎందుకూ పనికిరావుకదండీ?" జడ్జీలే ఆయనకు చెప్పి చూచారు.

కానీ అవన్నీ ఆయనకు తెలియనివి అవుతేగా?

క్రమంగా ఆయన చెట్టుకింద ప్లీడర్ల లిస్టులో చేరిపోయాడు. అయినా సంసారం గడిచిపోయిందంటే పిత్రార్జితం కరిగిపోక తప్పదు కదా?

పిత్రార్జితం కరిగిపోయిననాటికి పద్మిని పెళ్ళికి ఎదిగి వచ్చింది.

పద్మిని అందవిహీనకాదు. అలాగని అతిలోక సౌందర్యవతి కాదు. ఇంటర్ ఫస్ట్ క్లాస్‌లో పాసయిందంటే తెలివిగలదానికిందే లెక్కకదా?

'మెడిసిన్ చదువుతాను నాన్నా.'

చర్య

వడ్డీకి
తెచ్చిన
ధనం
రుణం!
వడ్డీ
అసల్ని
మించిపోతే
దారుణం!!

- కోనేనాగ వెంకట ఆంజనేయులు

చదివించటానికి సత్యమూర్తికి అభ్యం తరంలేదు కానీ ఆర్థికస్థితి? ఆ వూళ్ళో మెడికల్ కాలేజీ లేదు. మరోవూరు పంపించి మెడిసిన్ చదివించటమే?

'నాకు అంత శక్తి లేదమ్మా. లేనిపోని ఆశలు పెట్టుకోకు. కావాలంటే బియస్సీలో చేరు'

పద్మిని బియస్సీలో చేరలేదు. తండ్రికి అదీ బరువేగదా?

'చదువులెందుకండీ ఆడపిల్లలకి! పెళ్ళి సంబంధాలు చూడగూడదూ?'

ఆ ప్రయత్నంలో మొదట్లోనే చుక్కె ఎదురయింది.

పద్మిని మూలా నక్షత్రాన దుష్ట లగ్నంలో పుట్టింది.

జాతకాన్ని చూచి చాలామంది వెనక్కి పోయారు.

'జాతకం మార్పించి రాయించండి ఎవరు చూడవచ్చారు?'

అబద్ధం... వంచన...

'పోనీ జాతకాలు లేవంటే సరి!'

'ఉంచుకొని లేదనటం మాత్రం అబద్ధం కాదూ?'

'మా అమ్మాయి మూలా నక్షత్రంలో పుట్టింది.' అడగనివాళ్ళకుక్కూడా ముందుగానే చెప్పేసేవాడు సత్యమూర్తి.

అందుకు యిష్టపడి కొందరు పెళ్ళి చూపులకొచ్చారు.

'అమ్మాయి ఇంటర్ ఫస్ట్ క్లాసులో పాసయింది కదా? అంతటితో చదువు ఎందుకు ఆపించారు?'

'చదివించే ఆర్థిక స్తోమత నాకు లేక—'

'మరి చదివించే స్తోమత లేనివాళ్ళు పిల్లకు కట్నం యిచ్చి ఏం పెళ్ళి చేస్తారు? రేపు పెళ్ళయ్యాక అల్లుడికి మర్యాదలేం చేస్తారు?'

మరొకరు—

'మీరు సత్యవ్రతం పట్టేరుకదా? కట్నం కాస్త కూస్త యిస్తామంటున్నారు. కానీ కట్నం యివ్వటం, తీసుకోవటం చట్టరీత్యా నేరం. మరి— రేపు ఖర్మకాలి కట్నంయిచ్చారా అని అడుగుతే ఏంచెప్తారు?' వొకాయనకు అనుమానం వచ్చి అడిగేడు

'కట్నం యిచ్చినప్పుడు యివ్వలేదని అబద్ధం ఎలా చెప్పటం?'

ఆ తర్వాత ఆయనతో సంబంధం అంటేనే మొహం అటు తిప్పుకొని పోసాగేరు జనం.

అప్పుడు వర్ధనమ్మ రంగప్రవేశంచేసింది. అటువాళ్ళని యిటువాళ్లని పోగేసి పిల్ల పెళ్ళి ఎలాగైనా జరిపించమని ప్రాధేయ పడింది

కట్నం క్రింద తలాకాస్త వేసుకొని సాయం చేయటానికి అంతా సిద్ధపడ్డారు. కానీ అసలు సంబంధం కుదరద్దూ? కుదరా లంటే అవసరమైతే చిన్న చిన్న అబ్ధదాలు ఆడక తప్పుతుందా?

వాళ్ళు లౌక్యంగా అబద్ధాలాడటం— సత్య మూర్తి సత్యం చెప్పటం!


సంబంధాలు వెనక్కి పోయాయి. సాయం చేయ వచ్చిన వాళ్లు నవ్వులపాలయ్యారు.

అప్పటి నుంచి వర్ధనమ్మ కడుపులో భయం... ఆక్రోశం!

'రమణమూర్తిగారికి ఒక కొడుకు



ఆంధ్రప్రదేశ్ లో
తయారు చేయబడుతున్న
యూరియా,
రామగుండం యూరియా.
అన్ని పంటలకు, అన్ని కాలములకు
అనువైన ఎరువు
వాడండి
రామగుండం యూరియా,



స్వస్తిక్ బ్రాండ్
యూరియా

FCI

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్
ఆఫ్ ఇండియా లి.
అమ్మకపు విభాగము
6-2-30/C, లకిడి కా పూల్, హైదరాబాదు-500 004

వున్నాడుట. అతనికి వివాహం చేయాలను కొంటున్నారట!' సత్యమూర్తి మెల్లగా అన్నాడు.

'ఏదీ . ఆ వుత్తరం యిలా యివ్వండి ముందు' వర్ధనమ్మ భర్త చేతుల్లో వుత్తరం లాక్కొని చదివింది

'మీ రసలు మతివున్న మనిషేనా అని! అలా దిగాలుపడి కూర్చున్నారు! మనం అడగకుండానే ఆయనంతట ఆయన తన కొడుకును గురించి యిన్ని వివరాలు రాసేడూ అంటే మన సంబంధానికి వాళ్లు సుముఖంగా వున్నారని అర్థం కావటంలేదూ ? పైగా వాళ్లకు జాతకాలు అక్కర్లేదుట!'

'కానీ వాళ్ళబ్బాయి వయసు యిరవై నాలుగు సంవత్సరాలుట! మనమ్మాయి వయసు...'

''వాళ్లబ్బాయికి యిరవై నాలుగు సంవత్సరాలైతే మనమ్మాయికి పద్దెనిమిది సంవత్సరాలే. వెయ్యి అబద్ధాలాడైనా వో పెళ్లి చేయించమన్నారు పెద్దలు. మీరేమో మీ సత్యసంధతతో కన్నకూతురి గొంతు కోస్తున్నారు. యీసారి మీరు నోరెత్తితే నేను గొంతుకు పురిబిగించుకు ఛస్తాను. ఆ వ్యవహారమంతా మా అన్నయ్య, నేను చూచుకొంటాం కానీ మీరు మూగవారిలా నోరు మెదపక కూర్చోండి. తెల్సిందా ?'

* * *

''మీ హరిశ్చంద్రుడు గారినుంచి యివాళ ఉత్తరం వచ్చిందండీ మాస్టరుగారూ'

'మీరేం రాసేరు ? వాళ్లేం రాసేరు ?'

''ఏంరాస్తేనేంలెండి ? మీరు అంతగా పొగిడిన వ్యక్తిని మనం అంతాకల్సే చూడబోతున్నాంగా ? అన్ని విషయాలు పెళ్లిచూపుల్లో తేలిపోతాయిలెండి. యింతకీ పెళ్లిచూపులకి ఎప్పుడు వెళ్దామంటారు ?'

'మీ యిష్టం... కానీ నేను ప్రేక్షకుడినే కాని మధ్యవర్తిని మాత్రం కాను గుర్తుంచుకోండి'

'అంటే ఏం మాట్లాడననేగా మీ తాత్పర్యం. నేను కోరేదీ అదేలెండి.'

* * *

సత్యమూర్తిగారు కూడా అందరితో పాటుగా మమ్మల్ని రిసీవ్ చేసుకొన్నారు. కానీ నన్ను చూచికూడా వొక్క మాట మాట్లాడలేదు. మర్యాదలు, పలకరింపులు అన్నీ ఆయన బావమర్దే చూస్తున్నాడు. బావమర్ది పేరు పురుషోత్తంగారు, కాని పరమ లౌక్యుడులా కన్పించాడు.

సత్యమూర్తిగారు, పద్మినితో తప్ప నాకు వీరితో పరిచయంలేదు.

పద్మినిని రంగంలోకి ప్రవేశపెట్టేరు. ఇంటర్‌లో నా శిష్యురాలుగా వుండగా ఎలా వుందో యిప్పుడూ అలాగేవుంది. కానీ పరిశీలనగా చూస్తే మొహంలో ముదురుతనపు లక్షణాలు గోచరిస్తాయి.

పురుషోత్తంగారే పిల్ల విద్యాబుద్ధులను గురించి పొగుడుతూ మాట్లాడుతున్నాడు. ఆవులిస్తే ప్రేవులు లెక్కపెట్టగల రమణమూర్తిగారు మౌనంగా ఆయన చెప్తున్నది వింటున్నాడేకాని ప్రశ్నలు వెయ్యటంలేదు!

'ఏమిటో అన్నయ్యగారూ! సంప్రదాయాలని పాటించే వంశాలు మనవి. అంచేత చదువులో వెక్కివస్తున్నా పిల్ల చదువు ఆపించి వివాహ ప్రయత్నాలు చేస్తున్నాం' సత్యమూర్తిగారి భార్య కలుగచేసుకొని అంది.

అంతవరకు మౌనంగా కూర్చున్న సత్యమూర్తిగారు హఠాత్తుగా నా వైపు చూచి భార్యతో అన్నారు—

'మనమ్మాయి తెలివితేటలు గురించి మనం ప్రత్యేకించి చెప్పాలటే. అమ్మాయి మాస్టారుగారి శిష్యురాలు కాదూ? బావగారూ! మా అమ్మాయి తెలివితేటల్నిగురించి మేం చెప్పుకొంటె పొగడ్త అవుతుంది. మాస్టారుగారిని అడగండి—కావాలంటే'

నేను మాట్లాడలేదు. కానీ రమణమూర్తిగారు నా వైపు చూచి మొదటిసారిగా వో నవ్వు నవ్వేరు!

ప్రతిపక్షంవారి సాక్షినుంచి వో పాయింటు రాబట్టినపుడు నవ్వే నవ్వు అది! దాని అర్థం నాకు తెల్సు!

పద్మినికి పద్దెనిమిది సంవత్సరాలని వ్రాసేడు సత్యమూర్తి కానీ ఏడేళ్లబట్టే నేను యీ వూళ్లో లేను. కనుక ఏడు సంవత్సరాల క్రిందం ఇంటర్‌లో పద్మిని నా శిష్యురాలని అంగీకరిస్తే ఆమె వయస్సు యిప్పుడు పాతికేళ్ళని అంగీకరించినట్లేగా ?

మరికొన్ని మాటలయ్యాయి

'బావగారూ, మీకు గుర్తుందో లేదో ? మా అమ్మాయికి పద్దెనిమిది సంవత్సరాలే' వున్నట్లుండి అన్నాడు సత్యమూర్తిగారు

ఆయన మాటల్ని పట్టించుకోనట్లు కన్పించాడు కాని రమణమూర్తిగారు నా వైపు చూచి నవ్విన రెండో నవ్వులో విజయగర్వం కన్పించింది నాకు. నేను తలవంచు

కొన్నాను. సత్యమూర్తిగారు డైరెక్టుగా అబద్ధం ఆడేరు!

టిఫిన్ కాఫీలు అయ్యాయి చర్చ లోకాభి రామాయణంలోకి దిగింది. పురుషోత్తం గారికి లోక విషయాలు చాలా తెల్సు. అయినా రమణమూర్తిగారే చర్చను సినిమాల పైకి మళ్లించాడు.

చర్చ సినిమాల పై జరుగుతుండగా అయాచితంగా, అనవసరంగా, మళ్ళీ అన్నాడు సత్యమూర్తిగారు—

'సినిమా స్టారులు వయసు దాచుకొని అబద్ధాలు చెప్తారుట! కానీ సంసార పక్ష స్త్రీలు కూడా వయసు చెప్పటానికి సిగ్గు పడ్తారండీ కానీ మనలాంటి అవసరం లేదు కదా? మా అమ్మాయి వయసు నిజంగా పద్దెనిమిది సంవత్సరాలే.'

రమణమూర్తిగారు యీ సారి నా వైపు చూడలేదు. నేరుగా సత్యమూర్తిగారి వైపే చూచారు.

'అయ్యా బావగారూ మీరు సత్యసంధు లని పేరు. మేము ఆ ప్రసక్తి తేకపోయినా మీ అమ్మాయికి పద్దెనిమిది సంవత్సరాలేనని రెండుమార్లు చెప్పేరు. మేము విన్నాము. మీ ఆతిథ్యానికి కృతజ్ఞతలు. యింటికి వెళ్ళి మళ్ళీ వుత్తరం రాస్తాము — ఏ సంగతీ. శెలవ్'

రమణమూర్తిగారు లేచారు. ఆయనతో బాటు మిగతావారు లేచారు. నేను ఆ సమయంలో సత్యమూర్తి గారివైపు చూచాను. మేము ప్రవేశించినప్పటికన్నా యిప్పుడాయన మొహంలో ఏదో కాంతి కన్పిస్తోంది.

పద్మిని వైపు చూచాను. ఆమె కంటి నుంచి వో కన్నీటి బొట్టు రాలటం కళ్లారా చూచి, రమణమూర్తిగారితోపాటు నేను ఎలా పోగలను?

*   *   *

పెళ్లివాళ్లు వెళ్లిపోగానే యింట్లో వాళ్ళంతా, నేను వున్నానని అయినా గమనించ కుండా సత్యమూర్తిగారి మీదికి విరుచుకు పడ్డారు.

''పిల్లకు పద్దెనిమిదేళ్లని అన్నిసార్లు మిమ్మల్ని ఎవరు చెప్పమన్నారు? నోరు మూసుకు కూర్చోండంటే వినరు కదా? గడపదగ్గరి కొచ్చిన'సంబంధాన్ని'చెడగొట్టేరు. యిలా అవుతే ఆ పిల్లకి పెళ్లి ఎలాఅవుతుంది భగవంతుడా?' వర్ధనమ్మ కడుపు మంట పట్టలేక భర్తను తిట్టింది. ఏడ్చింది.

'చూడండి మాస్టారూ! నిన్నటిదాకా నిజం చెప్పేనని ఆడిపోసుకొంది మీకు తెల్సుగా? యివాళ నేను నిజం చెప్పేనా? పిల్ల వయసు విషయంలో అబద్ధమే చెప్పేను గదా? అబద్ధం చెప్పినా నన్నే అంటోంది ఎందుకండీ నా భార్య? నాకు మాత్రం నా పిల్లకు పెళ్లి కావాలని లేదా? మేస్టారూ. నేనూ నిర్ణయించుకొన్నా, నా పిల్ల పెళ్ళి అయేలాగవుతే నేను వొక్కటికాదు — వెయ్యి అబద్ధాలాడుతా. చూచారుగా? వొక్క అబద్ధాన్ని రెండుసార్లు ఎలా చెప్పేనో? వందసార్లు చెప్తే అబద్ధమయినా నిజమవు తుంది హిట్లరో ఎవడో అన్నాడుకదా మాస్టారూ? అయినా ఆ రమణమూర్తిగారు మా సంబంధాన్ని అంగీకరించాడంటారా?

'నాకుతెల్సు—ఆ సంబంధం ముడిపడదని!' కానీ అలా చెప్తే అసలే నిరాశా నిస్పృహలతో నిండివున్న వాతావరణం మరింత అన్యాయంగా తయారవుతుంది. అంచేత అబద్ధాలు చెప్పినా వారికి ధైర్యాన్ని చెప్పటానికి ప్రయత్నించాను. ఊరట కలిగించే ప్రయత్నం చేసేను.

'మీ రెన్ని చెప్పినా యీ పెళ్ళి కుదర దండీ. మా బావగారు చేసిన తప్పు అనవస రంగా మాట్లాడటం! ప్రతిసారి నిజం చెప్పి సంబంధాలు చెడగొట్టేరు. యీసారి అబద్ధం చెప్పి ఫలం లేకుండా చేసేరు' పురుషోత్తంగారు అన్నారు. అంటూ హఠాత్తుగా ఆగేరు—

'రండి...రండి...'


వచ్చినవారు — రమణమూర్తిగారు. వంటరిగావచ్చారు. వచ్చి నేరుగా సత్యమూర్తి గారి వద్దకెళ్లి ఆయన చేతుల్ని పట్టు కొన్నారు.

'బావగారూ మిమ్మల్నిగురించి మాస్టారు గారు ఏమేమో చెప్తే నమ్మలేదు. అందుకే చిన్న నాటకం ఆడి మిమ్మల్ని అబద్ధం ఆడేలా చేసేను కానీ అబద్ధం ఆడీ మీరు అబద్ధా లాడలేరని నిరూపించుకొన్నారు. ప్రపంచంలో మీ లాంటి సత్యసంధులు కొందరైనా. వుండబట్టే ధర్మం యీ మాత్రంగానైనా వుంది మీ సత్యసంధతకు సరైన గుర్తింపు లేకపోవటం యీజాతి చేసుకొన్న దురదృష్టం. మీ అమ్మాయిని మా మేనల్లుడికి చేసుకోవ టానికి నిర్ణయించుకొన్నాం — మీకు అభ్యం తరం లేకపోతే — మా మేనల్లుడికి పెళ్లయి పోయిందన్న నా అబద్ధాన్ని మీరు మన్నిస్తే—'

ఎవరికీ నోటంట మాట రాలేదు — ఆనందంతో!

'మాస్టారూ మీరే గెలిచారు.'

రమణమూర్తిగారు నా భుజంమీద చెయ్యి వేసి అంటుంటే, నాకు ప్రపంచాన్ని ధర్మం జయించినంత తృప్తి కలిగింది! ★



వారఫలం

27 8 1982 శుక్రవారం మొదలు — 2-9 1982 గురువారం వరకు

★ మేషం :—సర్వవిధాలా మీకు మేలు జరుగుటకు, సకల సౌకర్యములు కలుగుటకు, ధనం సమకూడుటకు, భారీ వ్యాపారం బాగా జరిగిపోవుటకు, కొందరకు ఉద్యోగంలో ఉన్నత స్థితికి అనుకూల వారం. స్త్రీలకు : — అధిక విద్యా సౌకర్యానికి, ఆర్జనకు, కుటుంబానందానికి అనుకూల వారం.

★ వృషభం :— నూతనంగా వ్యాపారం చేయాలనీ, నూతనోద్యోగం లభించాలనీ, కొందరు ప్రయత్నం చేస్తారు. చాలమందికి భావి కార్యానుకూలతకు పునాదులు వేస్తారు. స్త్రీలకు:— ఆనందానికి, సంతానాన్ని గూర్చిన సంతోషానికి, నూతన వస్త్రానుకూలతకు లోపంలేనివారం.

★ మిధునం :— చాల మందికి రాజకీయంగా అనుకూలత ఏర్పడుట, సంఘసేవలో కొందరకు గౌరవం కలుగుట, ఆదాయం అభివృద్ధినందుట, వ్యవసాయం సర్వానుకూలంగా పరిణమించుటకు అనుకూల వారం. స్త్రీలకు :— ధనాదాయానికి, ఉద్యోగానుకూలతకు అనువైన వారం.

★ కర్కాటకం :— కళారంగంలో మీకు ప్రతిష్ఠ రానున్నది. నూతనంగా కొన్ని అవకాశాలు, చిత్రరంగంలో, రంగస్థలిలో సమకూడుటకు అవకాశమున్నది. భారీ వ్యాపారం మీదయితే చాల బాగా సాగిపోయేవారం. స్త్రీలకు : — ప్రయత్నించిన ఉద్యోగ ప్రాప్తి. కొందరకు ఉన్నతోద్యోగావకాశాలు లభ్యం.

★ సింహం :— మీకు సర్వాభీష్టానికి అవకాశం గల వారం. ధనలబ్ధికి అవకాశం గల వారం. కొందరకు రాజకీయరంగంలో పేరు ప్రతిష్ఠలు అతిశయించగలవారం. కొందరకు చిత్రరంగంలో కొంత అనుకూలత చేకూర గల వారం. స్త్రీలకు :— సుఖ సంతోషాలకు, కుటుంబానందానికి లోపం లేని వారం.

★ కన్య : — మీరు బాహాటంగా వ్యాపారం చేసేవారయితే, సర్వానుకూలతకు అవకాశం గల వారం. కళారంగంలో చాల మందికి నూతన అవకాశా లుంటాయి. అందవలసిన ధనం సమయానికి అందటం గమనింపదగిన అంశం. స్త్రీలకు :— ఉన్నతోద్యోగానికి అవకాశం, ఒక వేళ కొందరకు శుభ ప్రస్తావనలు ఉండటం మీరే గమనింప మన్నారు.

★ తుల :— ఆదాయం ఎలాగైనా ఏర్పడే అవకాశం గల వారం. అలా అంటే, కనీసం రావలసిన అప్పులు వసూలు కాగలవని భావం. ఉద్యోగంలో అభివృద్ధి కొందరకు చెప్ప వీలున్నది. స్త్రీలకు :— అభివృద్ధి అన్ని రంగాలలో చెప్పదగిన వారం.

★ వృశ్చికం :— బాగా ఆలోచించే పనులకు అంతరాయం రాదు. సులభంగా ఒకానొక అవకాశం వారాంతంలో సమకూడనున్నది వయసు మీరిన వారు ఆరోగ్య విషయంలో ఎంతో శ్రద్ధ వహించాలి. స్త్రీలకు :— నూతనంగా ఉద్యోగ ప్రయత్నాలుంటే సఫలం కాగలవు.

★ ధనస్సు :— మీ ప్రయత్నాలు వారాంతంలో సఫలం కాగలవు మీకు సహాయంచేసే వారిని ఆదరించి, ఉపకారం పొందండి. వ్యవసాయరంగాన మీ కృషి రాణిస్తుంది. కొందరకు సాహిత్యరంగంలో సదవకాశా లుంటాయి. స్త్రీలకు: సుఖశాంతులకు, ధనలబ్ధికి సంతానమూలక ఆనందానికీ లోపం లేదు.

★ మకరం:— దూర ప్రాంతాలకు ప్రయాణించాలని కొందరు యత్నిస్తారు. కొందరకు దీర్ఘవ్యాధులు మరలా ప్రకోపించటం గమనించటం జరుగుతుంది. స్త్రీలకు:— శుభకార్యానుకూలతకు అవకాశాలు, ముఖ్య బంధువులను కలిసికొనుటకు సదవకాశం కూడా ఏర్పడగలదు.

★ కుంభం : — కళారంగంలో మీ ప్రతిభ రాణిస్తుంది. "ఆకాశవాణి" "దూరదర్శిని"లాంటి సంస్థలయందు కొందరకు సదవకాశాలు లభిస్తాయి. మీ శ్రద్ధాసక్తులు నాలుగు విధాలా విస్తరిస్తాయి. స్త్రీలకు .— అనుకోకుండా ఉద్యోవృత్తులందు ప్రగతి ఏర్పడటం, ఉత్తర ప్రత్యుత్తరాల మూలాన విశేష విషయాలు తెలిసికొనటకు అవకాశం గల వారం.

★ మీనం :— ఇటీవల కొన్ని వారాలుగా జరుగని ఒకానొక వ్యాపార సంబంధ వ్యవహారం పరిష్కరింప బడగలదు. గ్రహించాలి. మీ పై ఆధరాభిమానాలుగలవారు సహాయం చేయనున్నారని గ్రహించి, శ్రమించి, లాభం పొందండి. విషయం గ్రహించుకోండి. స్త్రీలకు : — అప్రయత్న ధనలబ్ధి, ప్రజారంగంలో ప్రతిభ రాణించే అవకాశం గల వారమే.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి *

పరిష్కారం మీరే చెప్పండి!

సిరిసేవ సుందరరామయ్య



ఒకటో నంబరు ప్లాట్ ఫారమ్మీద నుంచి కోరమండల్ మెల్లగా కదిలింది.

రైలు కదలగానే ప్లాట్ ఫారమ్మీదవున్న జనం ఒక్కొక్కరే ఇంటిముఖం పట్టసాగారు. నేను ఇంగ్లీషు నవల ఒకటి కొనుక్కొందామని బుక్‌స్టాల్ దగ్గరకు వెళ్లాను. అక్కడ షో కేసులో పెట్టిన నవలను పరిశీలించసాగాను. అంతలో "ఎక్స్‌క్యూజ్ మి!" అన్న కంఠం విన్పించింది వెనక్కి తిరిగి చూశాను.

పాతికేళ్ల యువతి చేతిలో వేనిటీ బ్యాగ్ వుంది. చామనచాయ అయినా ముఖం ఆకర్షణీయంగా వుంది చెవులకు వ్రేలాడుతున్న రింగులు, నుదిటిమీద మెరుస్తున్న దోస గింజంత బొట్టు, గాలికి అల్లల్లాడే ముంగురులు, కోటేరులాంటి ముక్కు చూపరులను మరింత ఆకర్షిస్తున్నాయి. ఆమె అందాన్ని చూస్తూ అలానే నిలబడి పోయిన నన్ను "ఓ క్షణం యిలా వస్తారా?" అని ప్రక్కకు పిల్చింది. వెళ్లాను.

"నాకో హెల్ప్ చేస్తారా?"

"ఏమిటి?"

"ఓ ప్లాట్‌ఫామ్ టిక్కెట్ తెచ్చి పెడ్తారా?"

"మీరు కోరమండల్‌కే వచ్చారా?"

"అవును!"

"మరి టిక్కెట్ కొనలేదా?"

"ప్లీజ్! వివరాలు తర్వాత చెప్తాను. నాకీ హెల్ప్ చేయండి!"

"ఓ కె"

బయటకువెళ్లి టిక్కెట్ తెచ్చి ఆమె కిచ్చాను.

"థాంక్సండీ!" అంటూ బ్యాగ్ తెరచి డబ్బులివ్వబోయింది అక్కర్లేదన్నాను.

"థాంక్స్!" అంది నావైపు చిత్రంగా చూస్తూ.

"స్టేషను బయటికి దారి చూపిస్తారా?"

"రండి!" అంటూ మెల్లగా అడుగులు వేశాము.

ఆమె నా వెనుకే నడిచింది.

"వైజాగ్ రావటం మీకు కొత్తా?"

"అవునండి! ఇదే ఫస్ట్ టైమ్!"

ప్లాట్ ఫారమ్ టిక్కెట్ను టి. సి. చేతిలో వుంచి యిద్దరం బయటకు వచ్చాం.

"మీ రెక్కడకు వెళ్లాలి?" అని అడిగాను ఆటోవైపు నడుస్తూ.

"ఇంకా నిర్ణయించుకోలేదు!"

ఆ మాట వినగానే అదిరిపడ్డాను. టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసి వచ్చిందని తెల్సినప్పట్నుంచీ ఆమె వ్యక్తిత్వాన్ని గురించి ఆలోచిస్తూనే వున్నాను. ఇప్పుడు ఆమె నోటి నుండి వెలువడ్డ మాట వినగానే నేను ఆమెకు అనవసరంగా సాయపడుతున్నానేమో! అన్పించింది.

"ఏ ఉద్దేశం లేకుండానే మీ రిక్కడకు వచ్చారా?"

ఆమె సమాధానం చెప్పలేదు.

నేను మళ్లీ అడిగాను "టిక్కెట్ కొనకుండా ప్రయాణం చేయాల్సిన అగత్యం మీకెందుకు కల్గింది?"

"ఒక్కోసారి పరిస్థితుల ప్రభావం చేత మనకు యిష్టంలేని పనులు కూడా చేయాల్సివస్తుందండీ!"

"నీవు రచయిత్రివైతే బాగా షైన్ అయ్యేదానివి!" అని మనసులోనే అనుకొని

పరిష్కారం మీరే చెప్పండి!

"ప్రస్తుతం మీరేం చేయ లనుకుంటు న్నారు?" అని అడిగాను.

"మీరెలా సలహా యిస్తే అలాచేస్తాను!"

'నేను సలహా యివ్వటమా? నేనేమైనా ఆమె స్నేహితుణ్ణా? బంధువునా?'

"ఈ వూరు నాకు కొత్తండి. పైగా రాత్రి సమయం. ఒంటరిగా వెళ్లాలంటే ఎందుకో భయంగా వుంది!"

"మీరు ఒంటరిగా వెళ్ళాల్సిన అవసరం లేదు మీరు అడ్రస్ చెబితే నేను కూడా వెంటవచ్చి మీరు వెళ్ళాల్సిన చోటుకు పంపిస్తాను!"

"నేను చెప్పిన చోటుకు తీసుకు వెళ్తారా?"

"తప్పకుండా!"

"మాట తప్పరుగా!'!

లేదన్నట్లు తలూపాను.

"మీ యింటికి తీసుకువెళ్లండి!"

నెత్తిమీద బాంబు పడ్డట్లయింది.

పేరు వూరు తెలియని పరాయి ఆడ పిల్లను ఈ రాత్రి సమయ లో మా యింటికి తీసుకు వెళ్ళటమా? ఇది సంభవమా? ఎందు క్కాదు! అంతా నా చేతుల్లోనే వుంది. నాతో రావటానికి ఆమె భయపడనప్పుడు ఆమెను తీసుకు వెళ్లటానికి నే నెందుకు భయపడాలి?

ఆటోని పిల్చి "కూర్చోండి!" అన్నాను.

ఆమె చటుక్కున ఆటో ఎక్కి ఓ ప్రక్కగా ఒదిగి కూర్చుని 'మీరు కూడా రండి!' అన్నట్లుగా నా వైపు చూసింది.

"వన్ మినిట్!" అంటూ నేను పార్కింగ్ స్థలానికి వెళ్లి స్కూటర్ స్టార్ట్ చేశాను.

స్కూటర్ వెనుకే ఆటో వచ్చింది.

ఇల్లు రాగానే స్కూటర్ ఆపాను.

జేబులోంచి డబ్బులు తీసి ఆటోవాణ్ణి పంపించాను.

ఆమె చుట్టు ప్రక్కలను పరిశీలనగా చూస్తోంది.

నేను కీ చైన్ బయటకు తీసి తాళం తీశాను.

"లోపలికి రండి!" అన్నాను వరండాలో లైటు వేసి.

ఆ అమ్మాయి లోపలికి వచ్చింది.

"కూర్చోండి!" అన్నాను.

సోఫామీద కూర్చుని గోడలకు తగిలించి వున్న ఫోటోలను, క్యాలెండర్లను పరీక్షగా చూస్తూ వుండిపోయింది.

"ఇప్పుడు చెప్పండి! మీ పేరేమిటి? మీ దేవూరు? మీ రాకకు కారణ మేమిటి?" ప్రశ్నలన్నీ ఒకేసారి అడిగేను.

ఆ అమ్మాయి ఉలిక్కి పడింది.

తల వంచుకొని నేల చూపులు చూస్తూ మెల్లగా పెదాలు విప్పింది. "నా పేరు జ్యోతి. మాది విజయవాడ నేను టెన్త్ పాసయ్యాను. మా నాన్న రైల్వేలో పని చేస్తారు. మా అమ్మ పోయాక రెండో పెళ్లి చేసుకొన్నారు. మా పిన్ని పెట్టే బాధలు భరించలేక ఇలా పారిపోయి వచ్చాను."

ఆమె కథ అర్థమైంది. ఇప్పటి వరకు ఆమె ఎటువంటిదోనని నా మనసులో ఏర్పడిన భయం పన్నగిల్లింది. ఆమె పట్ల జాలి, సానుభూతి కల్గాయి ఈ పరిస్థితుల్లో నేను ధైర్యం చేసి ఇక్కడకు తీసుకురావటమే మంచిదన్పించింది. ఆపదలోవున్న అమ్మాయిని ఆదుకొంటున్నానన్న తృప్తి నాకు కల్గింది.

"ఇల్లు వదలి రావటంలో మీరు తొందర పడ్డారేమో?"!

"లేదండి! ఈ నిర్ణయం చాలా ఆలస్యంగా తీసుకొన్నాను!"

"మీ నాన్నగారికి మీరంటే యిష్టం లేదా ?"

"చిన్నప్పుడు బాగానే చూసేవారు. కాని పిన్ని వచ్చాక నామీద లేనిపోనివి కల్పించి నాన్న మనసుని వికలం చేసింది."

"మీ అమ్మ తరపువారు లేరా?"

"వాళ్లంటే నాకీ దుస్థితి కల్గేది కాదండి!"

"మీ పరిస్థితికి నేనెంతో విచారిస్తున్నాను. భవిష్యత్తులో ఏం చేయాలను కొంటున్నారు?"

"ఉద్యోగం!"

"టైప్, షార్ట్‌హ్యాండ్ వచ్చా?"

"లేదండి!"

"పోస్ట్ గ్రాడ్యుయేట్స్‌క్కూడా ఉద్యోగాలు దొరకని రోజులివి! మరి మీకు వెంటనే వుద్యోగం దొరుకుతుందని ఎలా అనుకొన్నారు?"

"దొరుకుతుందన్న ఆశతోనే ఇల్లువదిలి వచ్చానండి! నా వెంట నా సర్టిఫికెట్లను కూడా తెచ్చుకున్నాను!"

"మీ ఆత్మ విశ్వాసాన్ని అభినందిస్తున్నాను!"

"థాంక్స్!"

"మీకు ఆకలిగా వుందా ?"

"లేదండీ!" అంది మొహమాట పడుతూ.

"బాత్‌రూమ్ లోపల వుంది. మొహం కడుక్కురండి!" అన్నాను టవల్ అందిస్తూ.

భోజనం చేస్తూ అడిగింది "ఇంట్లో మీ రొక్కరే వుంటున్నారా?" అని.

"ప్రస్తుతం నేను ఒక్కణ్ణే! మాఅమ్మను చెల్లాయి కలకత్తా తీసుకువెళ్లింది. వాళ్లను రైలెక్కించటానికే నేను స్టేషనుకు వచ్చాను!"

"మీరు బాచిలరా?"

అవునన్నట్లు తలూపాను.

"మీ నాన్నగారు రైల్వేలో ఏం పని చేస్తున్నారు? ఆఫీసు ఎక్కడ? పేరేమిటి?"

అన్నిటికీ సమాధానాలు చెప్పింది.

మనసులోనే నోట్ చేసుకొన్నాను.

భోజనాలు అయ్యాక పళ్ళాలు తనే కడగబోయింది మర్నాడు పనిమనిషి వచ్చి కడుగుతుందని చెప్పినా విన్పించుకోలేదు. "నేనూ ఆడపిల్లనేనండి! ఈ పనిచేస్తే తప్పేమీ లేదు!" అంటూ గబగబా పళ్ళాలు శుభ్ర పరచి అల్మారాలో పెట్టింది. భోజనాలయ్యాక స్కూటర్‌ని వరండాలో పెట్టాను.

"అలా బయటకు వెళ్దాం. వస్తారా?" అని అడిగాను.

"ఎక్కడికి?"

"మా పిన్నిగారింటికి!"

"అక్కడికెందుకు?"

"ఈ రాత్రికి వాళ్ళింట్లో పడుకొందురు గాని. అక్కడ, పిన్ని బాబాయి, యిద్దరు చెల్లాయిలు వున్నారు మీకేమీ భయం వుండదు."

"ఇక్కడ నాకు భయమంటూరా?" అదో రకంగా నవ్వింది.

"మిస్ జ్యోతీ! ఈ లోకంలో వున్నది మనం యిద్దరమే అని భ్రమపడకు. మన మట్టూ సమాజమనే వాచ్‌డాగ్ ఒకటుంది. పెళ్లికాని ఓ ఆడపిల్ల ఓ బ్రహ్మచారితో ఒక రాత్రి ఒకే యింట్లో (వేర్వేరు గదుల్లో ఉన్నా సరే) గడిపినదంటే దానికి ఈ సమాజం ఎలాంటి భాష్యం చెబుతుందో మీకు తెల్సు!

పరిష్కారం మీరే చెప్పండి!

వేలెత్తి చూపించే అవకాశం ఈ సమాజానికి ఇవ్వటం నా కిష్టంలేదు. స్కూటర్ వున్నప్పటికీ మిమ్మల్ని స్టేషన్ నుంచి ఆటోలో తీసుకువచ్చాను. నా స్కూటర్ మీద రావటానికి మీకు అభ్యంతరం లేక పోయినా మనిద్దరం స్కూటర్ మీద కల్సి వస్తే ఈ సమాజానికి అభ్యంతరం! అన్నా చెల్లెలు కల్సి వెళ్తుంటేనే అక్రమసంబంధం అంటకట్టే ఈ సమాజం దృష్టిలో పడటం మనకు మంచిది కాదు!'' అంటూ బయటకు వచ్చాను.

ఇంటికి తాళంవేసి ఇద్దరం టి. యస్. ఎన్. కాలనీవైపు నడిచాము.

* * *

మర్నాడు ఉదయం నేను టూత్‌బ్రష్ నోట్లో పెట్టుకొని బాత్‌రూమ్‌లోకి వెళ్తుండగా తలుపు కొట్టిన శబ్దం విన్పించింది.

వరండాలోకి వచ్చి తలుపు తీశాను.

ఎదురుగా జ్యోతి, ఆమె ప్రక్కనే మా పిన్ని కూతురు లక్ష్మి.

"ఉదయాన్నే తీసుకువచ్చావేమిటమ్మా? మొహం కడుక్కొని మీ యింటికి వస్తానని పిన్నికి చెప్పివచ్చానుగా!'' అన్నాను లక్ష్మితో.

"ఏమో అన్నయ్యా! అమ్మ ఎంత నచ్చజెప్పినా వినకుండా జ్యోతిగారు నన్ను తొందరపెట్టి తీసుకు వచ్చారు!''

పిన్నిగారింట్లో ఏమీ ఇబ్బంది వుండదు. ఈమెగారికి కావాల్సిన సౌకర్యాలన్నీ పిన్ని ఎంతో ఓర్పుతో ఏర్పాటు చేస్తుందని నాకు తెల్సు! కాని ఇంతలోనే ఈమె మా యింటికి ఎందుకు వచ్చేసిందో అంతుపట్టలేదు.

సూటిగా ఆమె కళ్ళల్లోకి చూశాను.

ఆమె కళ్ళు కాంతి దీపికలై వెల్గుతున్నాయి. ఆ కళ్ళల్లో అంతులేని ఆరాధన, అవ్యక్తమైన అనురాగం తొంగి చూస్తున్నాయి.

"లోపలికి వచ్చి కూర్చోండి!'' అని అనగానే ఇద్దరూ లోపలికి వచ్చారు.

"మిమ్మల్ని కల్సుకొన్నందుకు నా కెంతో ఆనందంగా వుందండి!'' అంది జ్యోతి సోఫాలో కూర్చుంటూ.

గతరాత్రి ఆ డైలాగ్ అని వుంటే ఆశ్చర్యంలేదు కాని ఈ రోజు ఆమె అలా అన్నదంటే అందుక్కారణం నా గురించి ఆమెకు మరికొంత సమాచారం తెల్పిందన్న మాట!

"రాత్రి మాటల సందర్భంలో మీ పిన్ని గారు చెప్పారు. మీరు ప్రఖ్యాత కథా రచయిత ఆనందరావ్‌గారని. మీ కథలంటే నా కెంతో యిష్టం. ప్రస్తుత సమాజంలో సగటు మనుషులు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ఆడవాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను కూలంకషంగా చర్చించి వాటికి పరిష్కార మార్గాలను సూచించే మీ కథలు నన్నెంతో ఆకట్టుకున్నాయి. నిజం చెప్పాలంటే ఇల్లు వదలి వుద్యోగం కోసం నేనిలా రావటానికి కావాల్సిన ధైర్యసాహసాలు మీ కథలు చదవటం వల్లనే కల్గాయి. నా జీవితానికి ఓ దారి చూపబోతున్న వ్యక్తి నా అభిమాన రచయితేనన్న విషయం తెలియగానే మిమ్మల్ని చూడాలని తొందరపడి వచ్చేశాను'' అంది జ్యోతి మెరిసే కళ్లతో.

"థాంక్స్!'' అన్నాను చిరునవ్వుతో.

"మా పిన్నికి నవలలంటే చాలాయిష్టం. అందుకనే చాలా తెలుగు పత్రికలు తెప్పించేది నేను మాత్రం కథలే చదివేదాన్ని ముఖ్యంగా మీరు రాసిన కథలు. ఈ మధ్య మూడు

పండగరోజు

జాతికి జాగ్రుతి కలిగినరోజు
మువ్వన్నె పతాకం వెలిగినరోజు
తరతరాల దోపిడి పాలకులు
మూటాముల్లె సర్దినరోజు.

ఆకలిమంటల నంతంచేసి
పేదల బ్రతుకుల మద్దరించుటకు
పర్వులు ప్రతినల పూనెడు రోజు
స్వతంత్ర దినమే జాతికి పండగ
సుందర భరితకు నందన సౌధం
సమతా మమతల సామ్యజగతిలో
ప్రజావళి కన్నీటిని తుడిచెడురోజు

మతాలు మనసుల పొరద్రోలుకొని
కులాలు మనకు కూడు పెట్టవని
ప్రాంతీయతలే ఏనికి రానివని
ప్రజాస్వామ్యమే మనసు గమ్యమని
తలచిన వలచిన పండగరోజు.

\- ఎస్ జ్ఞానేశ్వరి.

నె ఇగా పుస్తకాలు తెప్పించటం మానేసింది పిన్ని. కొత్తగా ప్రచురించిన మీ కథలేవైనా వుంటే యివ్వండి. చదువుతాను!'' అంది జ్యోతి

నేను లోపలికి వెళ్లి అల్మారా తీసి అందులో వున్న నా కథల ఆల్బమ్‌ను జ్యోతి కిచ్చాను.

ముఖం కడుక్కుని మరో పదినిమిషాల్లో బట్టలు వేసుకొని వరండాలోకి వచ్చాను.

జ్యోతి, లక్ష్మి ఎంతో ఉత్సాహంగా ఆల్బమ్‌లోని పేజీలు త్రిప్పుతున్నారు.

"ఆ కథలు తర్వాత చదువుకోవచ్చు. అవతల పిన్ని టిఫిన్ రెడీచేసి మనకోసం ఎదురుచూస్తూ వుంటుంది. వెళ్దాం పదండి!'' అన్నాను.

లక్ష్మి, జ్యోతి లేచి నిలబడ్డారు.

"మీ రిద్దరూ నడుస్తూ వుండండి, నేను స్కూటర్ మీద వస్తాను!''అన్నాను.

వాళ్లిద్దరూ రోడ్డుమీది కెళ్లారు.

నేను ఇల్లు తాళంవేసి స్కూటర్‌ను స్టార్ట్‌చేశాను. పిన్ని వాళ్లింట్లో టిఫిన్ పూర్తిచేసి ఆఫీసుకు బయల్దేరాను. గుమ్మం దాకా వచ్చి గుర్తు చేసింది జ్యోతి "నా వుద్యోగ విషయం మర్చిపోకండి!''

"అలాగే!"

*   *   *

సాయంత్రం నేను ఆఫీసు నుంచి సరాసరి పిన్నిగారింటికే వెళ్లాను.

నేను వెళ్లేసరికి జ్యోతి ఎంతో ఆశతో ఎదురు వచ్చింది.

"జాబ్ విషయం మాట్లాడాను. రాజమండ్రిలో మా బ్రాంచ్ ఆఫీసు వుంది, ప్రస్తుతం అక్కడ ఓ టెంపరరీ వేకన్సీ వుంది.. మీ కిష్టమైతే రేపే వెళ్దాం!'' అన్నాను.

"చాలా థాంక్సండీ!" అంది జ్యోతి కృతజ్ఞతగా.

*   *   *

రాజమండ్రిలో రైలు ఆగింది.

నేను దిగగానే నా వెనుకే జ్యోతి దిగింది.

ఇద్దరం ప్లాట్‌ఫారమ్మీద ఓ ప్రక్కగా వెళ్లి నిలబడ్డాం?

అంతలో ఓ ఏభై యేళ్ల వ్యక్తి గబ గబ అడుగులు వేసుకొంటూ మా దగ్గరకు వచ్చాడు.

జ్యోతిని ఆప్యాయంగా తలనిమిరి దగ్గరకు తీసుకొన్నాడు.

"మీకు చాలా థాంక్సండీ ఆనందరావ్ గారూ! అమ్మాయి ఎక్కడికి వెళ్లిందా అని ఎంతో కంగారు పడ్డాను మీ వద్ద నుంచి ఫోన్ వచ్చాక మనసు కుదుటపడింది. మా జ్యోతిని మాకు అప్పజెప్పారు. మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియటంలేదు...''

"నో మెన్షన్!'' అంటూ జ్యోతి ముఖంలోకి చూశాను.

ఆమె ముఖంలో జ్వాలలు రగుల్తున్నాయి.

అంతకు ముందున్న అభిమానం, ఆప్యాయత ఆ క్రోధాగ్నిలో బూడిదయ్యాయి.

ఆమె చూపులను తట్టుకోలేక స్టేషన్లోంచి వెంటనే బయటకు వచ్చేశాను.

*   *   *

మూ డ్రోజుల అనంతరం—

నేను ఆఫీసు నుంచి రాగానే వరండాలో ఓ కవరు కన్పించింది.


త్రవ్ అడ్రస్ చూశాను.

జ్యోతి పేరు కన్పించింది.

ఆత్రంగా విప్పాను.

'రచయిత ఆనందరావ్ గార్కి నమస్సులు! నా దగ్గర్నుంచి ఉత్తరం వస్తుందని మీరు వూహించి వుండరు. కాని ఒక్కొక్కప్పుడు మనం ఊహించని సంఘటనలే జరుగుతుంటాయి. మీరు రాజమండ్రిలో వుద్యోగం యిప్పిస్తానంటే నిజమే ననుకొన్నాను. కాని మీరు ఆ ఉదయాన్నే మా నాన్నకు ఫోన్ చేసి మాట్లాడారనికాని,నన్నురిసీవ్‌చేసుకొనేందుకు రాజమండ్రి స్టేషన్‌కు రమ్మనమని సలహా యిచ్చారని కాని నాకు తెలీదు. సమస్యల వలయంలోంచి బయట పడ్డానని నేను భావిస్తున్న తరుణంలో మళ్లీ నన్ను ఆ విషవలయంలోకి నెట్టివేశారు.

రచయితగా మీకే సంఘంలో పేరువుంది. మీ పాఠకుల హృదయాలలో మీకు అత్యున్నత స్థానం వుంది అందరిలానే మీ కథలు చదివి మీ ఆదర్శాలకు, అభ్యుదయ భావాలకు మనసులో నివాళులు అర్పించాను. అపరిచిత వ్యక్తిగా మీరు వాల్తేర్ స్టేషన్లో కన్పించి నపుడు సంస్కారమున్న వ్యక్తిగా మిమ్మల్ని గుర్తించాను. మీరే నా అభిమాన రచయిత అన్న నిజం తెల్సినప్పుడు నేనెంతో ఆనందించాను నాకో దారి చూపిస్తారని నా కష్టాలన్నీ తీరిపోతాయని ఆశపడ్డాను. కాని అక్షరాల్లో చూపించే ఆదర్శం, అభ్యుదయం మీ ఆచరణలో లేదన్న యదార్థం ఇప్పుడు అర్థమైంది. ఎలాంటి విపత్తు వచ్చినా





ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

హనుమంతుని రామభక్తి

అందరు దేవతలూ భగవంతుని రూపాంతరాలే అయినా ఒక్కొక్కరికీ ఒక్కరిపయి ప్రత్యేకమైన భక్తి ఉంటుంది. ఇలువేల్పు కున్న గౌరవం, భక్తి యితర దేవతల పట్ల ఉండదు. శివుడు ఇలువేల్పయినవారికి విష్ణువు మున్నగువారు ముఖ్యులు కారు. రామ భక్తులకు ఇతర దేవతలపై భక్తి లేకపోవడంలో ఆశ్చర్యం లేదు.

హనుమంతుడు గొప్ప రామభక్తుడని అందరికీ తెలియును. అతడు చిరంజీవి కావడం వల్ల అన్ని అవతారాల కాలం లోనూ ఉంటాడు. అది కృష్ణావతారకాలం. ఒకప్పుడు హనుమంతుడు ద్వారకా నగరంలోని ఒక వనంలో ప్రవేశించి చిందరవందరచేస్తూ, అక్కడి ప్రజలకు ఎంతో భయాన్ని కలిగించాడు. అతని సంగతి ఎవ్వరూ ఎరగరు. ఏదో మహాబలశాలి అయిన కోతి అల్లకల్లోలం చేస్తున్నదని కొందరు శ్రీకృష్ణునికి తెలియజేశారు. దానిని పట్టుకోడానికి అతడు కొందరు బలశాలులను పంపాడు—కాని ఆ కోతి ఎవ్వరికీ లొంగలేదు. దాని విజృంభణ అధికమయింది. అప్పుడు శ్రీకృష్ణుడు, ఆ వానరాన్ని తన ఆస్థానానికి తీసుకురావలెనని గరుత్మంతుని పంపెను. భగవదవతారమూర్తి శ్రీకృష్ణుని ఆజ్ఞ అయిందనీ, ఆయన సన్నిధికి రావలెననీ అతడు హనుమంతునికి తెలియజేశాడు — అతడు "శ్రీకృష్ణుడు భగవదవతారం అయితే కానీ, నేను హనుమంతుణ్ణి. శ్రీరాముని ఆజ్ఞను తప్ప మరొకరి ఆజ్ఞను పాటించను" అని నిరాదరణతో అతణ్ణి పంపించేశాడు. తర్వాత శ్రీకృష్ణుడు మరొకర్ని పంపిస్తూ 'శ్రీరాముడే ఆజ్ఞాపిస్తున్నాడు — వెంటనే ఆయన దర్శనానికి రావాలి' అని చెప్పగా హనుమంతుడు వెంటనే సవినయంగా అతని వెంట వెళ్ళాడు. శ్రీకృష్ణుడు శ్రీరాముని రూపంతో అతనికి కానవచ్చాడు. హనుమంతుడు ఆయనకు సాష్టాంగ నమస్కారం చేసి, కన్నీటితో ఆయన పాదాలు కడిగాడు. తర్వాత ఆతని ఆజ్ఞ ననుసరించి నగరానికీ, వనానికి ఏలాటి హానీ కలిగించకుండా అక్కడ నుండి వెళ్ళిపోయాడు. ★

పరిష్కారం మీరే చెప్పండి!

ఎదుర్కొనేందుకు కావల్సిన ధైర్యం రచయితలకు వుంటుందని నేను అనుకొనేదాన్ని. మిమ్మల్ని చూశాక అదంతా భ్రమని తేల్పింది...

సమాజాన్నిసంస్కరించి అభ్యుదయ పథం వైపు నడిపించాల్సిన బాధ్యత ప్రతి రచయిత మీద వుంటుంది. కాని మీరు ఈ సమాజానికి భయపడుతున్న పిరికివాళ్ళు! స్కూటర్ వెనుక ఓ అమ్మాయిని ఇంటికి తీసుకు వెళ్తే సమాజం తప్పు పడుతుందని భావించే పిరికివాళ్ళు మీరు! పరాయి ఆడదానితో ఒక రాత్రి గడిపితే సమాజం రాళ్ళు రువ్వుతుందని, మీ శీలాన్ని శంకిస్తుందని భయపడ్డారు మీరు. మీరు వ్రాసే కథల్లో ఇలాంటి సంఘటనలే వస్తే మీరు సృష్టించే హీరో పాత్రలు ఎంతో ధైర్యంతో, సంస్కార హృదయంతో సమాజాన్నే ఎదిరించటానికి ప్రయత్నిస్తాయి. కాని అవే సంఘటనలు మీ నిజ జీవితంలో సంభవిస్తే పలాయన వాదం పాలో అవుతారు. నాకు తెలీకుండా మా నాన్నకు ఫోన్‌చేసి నన్ను అప్పగించి మీ సమస్యను పరిష్కరించుకొన్నారు. మీరు స్వార్థపరులు! నేను మిమ్మల్ని కోరింది కేవలం ఆశ్రయం! నా జీవితానికి ఓ మార్గం! అంతే కాని నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకోమని కోరలేదు కదా! ఎందుకంత భయపడ్డారు?

వారం రోజుల్లో నన్నో ముసలివానికిచ్చి పెళ్ళి చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ పెళ్ళి చేసుకోవటం కంటే మృత్యు దేవతను కౌగలించుకోవటమే న్యాయమని తోస్తోంది నాకు. కాని నా మనసులో ఇంకా ఏదో ఆశ సన్నగా మిణుకుమిణుకుమంటూ వెళ్తూంది. ఆఖరి ప్రయత్నంగా నా అదృష్టాన్ని పరీక్షించుకోటానికి ఈ ఉత్తరం రాస్తున్నాను. నన్ను ఆదుకొనే వ్యక్తి మీరు ఒక్కరే! సమాజానికి భయపడే మీ పిరికితనానికి నా నిండు ప్రాణాన్ని బలి యివ్వమంటారా? లేక, సమాజాన్ని ఎదిరించి నాకో జీవన మార్గాన్ని చూపించే నిజమైన రచయితగా ముందుకు వస్తారా? పరిష్కారం మీరే చెప్పండి?'

—మీ అభిమాని 'జ్యోతి.'

ఉత్తరం జేబులో పెట్టుకొని ఇంటికి తాళంవేసి గబగబ స్టేషన్‌వైపు నడిచాను.

కౌంటర్ దగ్గరకు వెళ్ళి పర్సులోంచి మూడు పదులను బయటకు తీసి "ఓ టిక్కెట్టు యివ్వండి" అన్నాను.

"ఎక్కడికి ?"

"విజయవాడ !"

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

క్టర్ అంతటి రెండు నవలలు :

డాక్టర్ అంతటి నరసింహం రెండు సాంఘిక (న)వలలు 'శంపాలత, చీకట్లో కాంతిరేఖలు' ఆవి(ష్క)రణ జులై 26 వతేదీన సారస్వత పరిషత్తు (హా)లులో జరిగినప్పుడు వక్తలు, మంత్రులు (ఆ)వేశంతో మాట్లాడారు. ముఖ్యంగా శంపా(ల)తను అంకితం పుచ్చుకున్న విఖ్యాత చలన(చి)త్ర నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మహా(వే)శంతో ప్రసంగించడం చూచి, ఒక మహానటుడు (రా)జకీయాలలో ప్రవేశించి మహోపన్యాసాలు (ఇ)స్తుంటే, మరొక మహానటుడు సాహిత్య రంగ(ము)లో ప్రవేశించాడా ? అని శ్రోతలు చెవులు (కొ)రుక్కున్నారు. సాహితీ సంపద అన్ని సంపదల(క)న్నా గొప్పది. (అవును.. సాహిత్య సంపద వున్న (వా)రంతా అంగరంగ వైభవంతో వోలలాడుతున్నా(ర)గా ! అని శ్రోతలలో ఒకరు నా చెవిలో వూదాడు) నాకున్నది అభిమాన సంపద. నన్ను ఉత్తేజపరచేది ప్రజల అభిమానం. నాకు కవిత్వం రాదు. కాని నటుడు కావడం వల్ల వల్లెవేసే గుణం వుంది. అందువల్ల పెద్ద పెద్ద మాటలే దొర్లిస్తుంటాను. నేను అప్పుడప్పుడు 'అ ఆ' అని వ్రాస్తుంటాను. అది కవిత కాదు. అక్కినేని ఆవేశం అని అర్థం. కవులు ఎంత స్వతంత్రులో నటులూ అంతటి వారు. కవి అక్షర రమ్యతతో రచించిన దానికి నటుడు రూప రమ్యత కల్పిస్తాడు. నాకు చదవడం అలవాటు లేదు. కాని వింటాను. నాకు జ్ఞాపక శక్తి ఎక్కువ. కనుక విని జ్ఞాపకం పెట్టుకుంటాను. నాకు అభిమానం ఎక్కువ దండగూడ వేయించుకోనంతటి అభిమానం. అని శ్రీ నాగేశ్వరరావు ప్రసంగించారు. నేడు దేశాన్ని పట్టి పీడిస్తున్న అన్యాయాలను ఆయన ప్రస్తావించి పాపం పండితే గాని దేశం బాగుపడదన్నారు. అధ్యక్షత వహించిన శ్రీ దేవులపల్లి రామానుజరావు ఒకప్పుడు తెలుగు కథ విశిష్టంగా వుందని ప్రస్తుతం నవల కథను వెనక్కు నెట్టిందని అంటూ డాక్టర్ అంతటి నరసింహం నవలలో సామాజిక రాజకీయ స్పృహ కలిగినవని , చివరివరకు చదివిస్తాయనీ అన్నారు. ప్రారంభోపన్యాసం చేసిన సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీ రామకృష్ణంరాజు తాము ఆలస్యంగా వచ్చినందుకు క్షమాపణకోరడం శ్రోతలకు ఆశ్చర్యం కలిగించింది. సభలకు ఆలస్యంగా వచ్చే మంత్రులు మాకోసం వేచి వుండడమే విూ కర్మ అని నిర్లక్ష్యంగా ప్రవర్తించే రోజుల్లో శ్రీ రామకృష్ణంరాజు వినయ సంపద శ్రోతలను సంభ్రమాశ్చర్య చకితులను చేయడంలో వింతేమీ లేదు. చలన చిత్రరంగములో ఎందరో హీరోయిన్లకు నాయకుడైన శ్రీ నాగేశ్వరరావు కృతులకు నాయకుడు కావడం విశేషం కాదన్నారు శ్రీ రామకృష్ణంరాజు. ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు ప్రసంగిస్తూ, డాక్టర్ అంతటి నరసింహం నవలలు కులతత్వ నిర్మూలనతో సమసమాజ స్థాపన లక్ష్యం గలవన్నారు. వృత్తుల మీద వచ్చిన కులాలు శాశ్వతంగా ఎలా నిలిచిపోయాయో అర్థం కావడం లేదని, కులాంతర వివాహాల వారికి సంఘంలో తగిన ఆదరణ లభించడం లేదని ఆర్థిక మంత్రి అన్నారు. (పాలకులు కులాలను అడ్డు పెట్టుకుని అధికారంలో వున్నంత వరకు కులాలు పోవని శ్రోతలలో కొందరు గుసగుసలాడారు) పిదప మంత్రి శ్రీ రామకృష్ణంరాజు శంపాలతను, శ్రీ అక్కినేని చీకట్లో కాంతిరేఖను ఆవిష్కరించారు. డాక్టర్ అంతటి నరసింహం చీకట్లో కాంతిరేఖలను తమ అత్తమామలకు, శంపాలతను శ్రీ అక్కినేనికి అంకితం చేశారు. తాము శ్రీ అక్కినేనికి నవలను ఏ ప్రయోజనం కోసం అంకితమివ్వడం లేదని, తిక్కన తన భారతాన్ని ప్రయోజనమూ కోరక హరిహరనాథునికి అంకిత మిచ్చినట్లు స్వార్థం ఏ మాత్రమూ కాంక్షించక అంకితమిస్తున్నానని డాక్టర్ అంతటి అన్నారు. పిదప శంపాలత పై ప్రసంగించిన శ్రీ పి. అనంతయ్య (సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రారు) సీరియస్ విషయాలను డాక్టర్ అంతటి ఆసక్తికరంగా చెప్పగల సమర్థులని, డాక్టర్ పోరంకి దక్షిణామూర్తి (తెలుగు అకాడెమీ) నీతి సమాజానికి చుక్కాని కావాలని సమాజంలో పరివర్తన తేవాలని దానికి తగిన అవగాహన ఏర్పడాలని శంపాలత రచయిత ఉద్దేశమని అన్నారు. శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి మాలపల్లి నవల తర్వాత హరిజన సమస్య చర్చించిన నవల చీకట్లో కాంతిరేఖలేనని నటుడు కనిపించని నటన గొప్పదయినట్లు, నావలికుడు కనిపించని నవల గొప్పదని శ్రీ అకురాతి కోటేశ్వరరావు ప్రశంసించారు. చీకట్లో కాంతిరేఖలు పార్టీలకు అతీతమైన నవల అని తెలుగు దేశంలో జరిగిన మూడు ఉద్యమాల దర్పణమని శ్రీ గంగిసెట్టి లక్ష్మీనారాయణ అన్నారు. అధ్యక్షులు శ్రీ రామానుజరావు తమ మలిపలుకులలో రచన ఏదయినా ప్రయోజనాత్మకంగా ఉండాలని, డాక్టర్ అంతటి రచనలన్నీ ప్రయోజనాత్మకాలని అన్నారు. ప్రారంభంలో శ్రీమతి గాలి ప్రభావతి ప్రార్థన తర్వాత ఆంధ్ర సారస్వత పరిషత్తు పక్షాన డాక్టర్ .కె. కె. రంగనాథాచార్యులు స్వాగతం చెబుతూ పరిషత్తు చరిత్రను వివరించారు.



అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఇటీవల జరిగిన కృష్ణాజిల్లా తెలుగు రచయితల 5వ మహాసభల ముగింపు సమావేశంలో వేదికపై శ్రీయుతులు ఆరుద్ర, ఎం. ఆర్. అప్పారావు, మండలి వెంకట కృష్ణారావు, కోట సుందరరామశర్మ, మండలి బుద్ధ ప్రసాద్.

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది. —సం.

హైదరాబాద్ నోట్ బుక్

మీరాబేన్ మృతికి సంతాపం :


గాంధిజీ శిష్యురాలు, కోటీశ్వరురాలయినా భారత ప్రజల సేవకోసం దారిద్ర్యాన్ని వరించిన, ఉదాత్త చరిత మీరాబేన్ జులై 20వ తేదీన వియన్నా శివారులోని గాడెన్ అనే గ్రామంలో కాలధర్మంచెందినందుకు జంటనగరాల గాంధేయులు సంతాపం చెందారు. మీరాబేన్‌ను ఈ సంవత్సరం పద్మవిభూషణ బిరుదంతో భారతప్రభుత్వం సన్మానించింది. ఈమె వయసు 90 సంవత్సరాలు. ఈమె 1892 లో ఇంగ్లాండులో జన్మించింది. పేరు మెడలిన్‌స్లేడ్. సుప్రసిద్ధ ఫ్రెంచి రచయిత రోమారోలా గాంధిజీపై రచించిన ఒక గ్రంథముతో ఉత్తేజితురాలై ఆమె గాంధిజీతోపాటు సేవ చేయుదలచి, 1927 నవంబరు 7వ తేదీన సబర్మతి ఆశ్రమంలో చేరింది. భారత దేశాచారాలను పాటిస్తూ, హిందీ నేర్చుకుంది. చర్కా వడకడం నేర్చుకుంది. ఈమె సేవాతత్పరతను చూచి గాంధిజీ ఈమెకు మీరాబేన్ (బహన్) అని నామకరణం చేశారు. ఈమె కొంతకాలం కాంగ్డి గురుకులంలో ఆచార్యగా ఉంది. దేశమంతటా గాంధి సందేశం వ్యాప్తికై పెక్కుమారులు పర్యటన చేసింది. సత్యాగ్రహంలో పలుసారులు అరెస్టయి కారాగార శిక్ష అనుభవించింది. 1932లో రెండవ రవుండ్ టేబిల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి వెళ్ళినగాంధిజీతో పాటు లండన్ వెళ్ళింది. 1942లో కాంగ్రెస్ కార్యవర్గం చేసిన క్విట్ ఇండియా తీర్మానం మూల ప్రతిని దగ్గర ఉంచుకొన్నందుకు ఈమెను అరెస్టు చేసి ఆగాఖాన్ భవనంలో గాంధిజీ, కస్తూర్బా, మహాదేవదేశాయ్‌లతోపాటు 1944 వరకు నిర్బంధంలో ఉంది. తర్వాత గాంధిజీ ఉత్తర్వు మేరకు గ్రామ సంక్షేమ కార్యక్రమానికి పూనుకుని హృషికేశ్ వద్ద కిసాన్ ఆశ్రమం స్థాపించింది. తర్వాత దాని పేరు పశులోక్ అని మార్చారు. ఈమె ఆహారాధికోత్పత్తి, తక్కిన కార్యక్రమాలలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి సలహాదారుగా ఉంది. భారత దేశంలో ఉన్నంత కాలం భారత ప్రజల సంక్షేమానికి అంకితమయింది. 1959లో యూరప్ వెళ్ళి వియన్నా శివారులోని గాడన్ అనే కుగ్రామంలో స్థిరపడింది. అక్కడ ఆమెను భారతీయ మహిళ అని వ్యవహరించేవారు కోటీశ్వరురాలయినా దరిద్రనారాయణ సేవకు జీవితం అంకితం చేసిన మీరాబేన్ ధన్యురాలు.

ఉపశ్రుతి :

ఒక సమావేశంలో శ్రోతలు కిటకిటలాడుతున్నారు. వీరంతా ఆసక్తితో వచ్చిన వారేనా? అనడిగారు ఒకరు నన్ను శ్రోతలు సిద్ధశ్రోతలు సాధ్య శ్రోతలు నా రెండు తెరంగులు. శ్రద్ధాసక్తులు గలవారు సిద్ధ శ్రోతలు నా బరగుదురు. ధన దాక్షిణ్య నిర్బంధాది బాధితులు సాధ్యశ్రోతలు అన్నారు డాక్టర్ పోరంకి దక్షిణామూర్తి. రాజకీయ సభలకు సాధ్య శ్రోతలు గాని, సారస్వత సభలకు సాధ్య శ్రోతలు గాని, సారస్వతసమావేశాలకూ నా? అనడిగారు ఒక సిద్ధ శ్రోత. అయ్యో ఒకరు రాజకీయ బాధితులైతే ఇంకొకరు సారస్వత బాధితులు. అన్నారు. డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి. తృతీయ శ్రేణి శ్రోత ఉన్నారండీ— అన్నారు. డాక్టర్ రవ్వ శ్రీహరి. ఎవరండీ? అన్నారు ఒక సాధ్యశ్రోత. వారు ప్రసిద్ధ శ్రోతలు, వక్తలు, అధ్యక్షులూను. అన్నారు డాక్టర్ శ్రీహరి. ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

శిరోజములను సంరక్షించే ప్రాచీన భారతీయ సాంప్రదాయాన్ని కె.ఎమ్.పి. కొనసాగించుచున్నది



కె.ఎమ్.పి. కొబ్బరినూనె—భారతదేశమందు అత్యధికముగ విక్రయింపబడుతున్నది, డబ్బాలలో లభ్యమగుచున్నది. కె.ఎమ్.పి. కొబ్బరినూనె నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన వాసన, రంగు కలిగియున్నది. మరియు, కె.ఎమ్.పి. కొబ్బరినూనెను సుదీర్ఘమైన ప్రకాశవంతమగు నున్నని పట్టువంటి ఆరోగ్యప్రదమైన జుట్టుకోసం మహిళలందరు విశ్వసిస్తున్నారు. కె.ఎమ్.పి. కొబ్బరినూనె ఆ విశ్వాసాన్ని నిలుపుతుంది కూడా!

ఇప్పుడు ప్లాస్టిక్ డబ్బాలలో లభ్యమగుచున్నది.



కె.ఎమ్.పి. ఆయిల్ ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్
కె.ఎమ్.పి. నగర్, కొచ్చిన్ 682 006.

FDS/KMP/1/82/TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

1982 దీపావళి కథలపోటీ

మొత్తం రు. 6000 ల బహుమతులు

ఎప్పటిలాగే ఈసారికూడా దీపావళికి కథానికలపోటీ పెడుతున్నాము... పోయినేడాదిలా కాక యీ ఏడు సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఆరు కథలను ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి సంచికలో, ఆ తరువాతి సంచికలో వేస్తాము. అటు తరువాత పాఠకుల బాలట్ నిర్వహిస్తాము.

ముగింపు తేదీ 13-9-'82 సోమవారం

పోటీలో ఎన్నికైన ఆరు కథలకు ఒక్కొక్కదానికి రు. **600** లు చొప్పున బహుమతులు యిస్తాము. అటు తరువాత బాలట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన మూడు కథలకు రు. **650**, రు. **550**, రు. **450** ల వంతున అదనపు బహుమతులు యివ్వడమే గాక మిగిలిన మూడు కథలకు రు. **250** ల చొప్పున మూడు కన్సొలేషన్ బహుమతులను అందజేస్తాము.

★ 'కథానిక' ఆంధ్ర సచిత్ర వార పత్రికలో నాలుగు పేజీలు మించకుండా వుండాలి. 12 అరటావులు దాటకుండా వ్రాస్తే చాలు. నిడివి ఎక్కువ అయిన కథలకు బహుమతి రాగల అవకాశాలు చాలా తక్కువ అని గమనించాలి.

★ కథావస్తువు తెలుగువారి సామాజిక జీవితానికి సంబంధించి వుండాలి.

★ అనువాదం, అనుసరణ, అనుకరణ, కాపీ కథలు పంపకూడదు. ప్రసారమైన, ప్రచురణ అయిన లేదా ఇతర పత్రికలకు పంపబడి పరిశీలనలో వున్న కథలు అసలే పంపకూడదు.

★ పై అంశాల మేరకు హామీ పత్రం ప్రతి కథతోపాటు విధిగా వుండి తీరాలి. కలంపేరు వాడినా అసలు పేరు, యింటి పేరు సహా పూర్తిగా విడిగా స్పష్టంగా పూర్తి చిరునామాతోపాటు అందిన కథలనే పరిశీలించ వీలవుతుంది.

★ కథలతోపాటు రచయితల పేర్లు పడవు. బ్యాలట్ తరువాత వారి పరిచయం తోనే వేస్తాము.

★ రచనలపై పేచీలు వస్తే రచయితలే బాధ్యత వహించవలసి వుంటుంది.

★ పోటీలో నెగ్గిన కథల రచయితలు తమ ఫోటో, జీవిత విశేషాలు మొదలైనవాటిని పంపి, వాటి ప్రచురణకు అంగీకరించాలి.

★ ముగింపు తేదీ దాటిన తరువాత అందిన కథలను మామూలు ప్రచురణకు వీలువెంబడి పరిశీలిస్తాము. పోటీకి పంపిన కథలను విట్టి పరిస్థితులలోను త్రిప్పి పంపలేము.

—సం॥

అవీ-ఇవీ-అన్నీ

'తెలుగు నవల'పై గోష్ఠి

ఆంధ్రప్రదేశ్ కవితా సాంస్కృతిక సంస్థ వారు ఇటీవల హైదరాబాదులో "తెలుగులో నవలా సాహిత్యం" అన్న అంశంపై గోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. శ్రీ డా. అంతటి నరసింహం సభకు అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ అయ్యపు రెడ్డి గారు జ్యోతి వెలిగించి సభను ప్రారంభించారు.

"ఈ దశాబ్దానికిపూర్వం నవల తీరుతెన్నులు" అన్న అంశంపై శ్రీ పోరంకి దక్షిణామూర్తి తెలుగు నవలలో వచ్చిన పరిణామాలను వివరించారు.

శ్రీమతి మాదిరెడ్డి సులోచన "మాలపల్లి తర్వాత మంచి నవల రాలేదు" అన్న అభిప్రాయం ఎంతవరకు సబబు అన్న అంశంపై మాట్లాడుతూ ఈ రోజుల్లో చాలామంది నవలలు చదువకుండానే నవలపై వ్యాఖ్యానించడం సరదాగా మారిందని విమర్శించారు. అయితే నేటి పరిస్థితుల్లో ఉత్తమ రచనలకు ప్రోత్సాహం లభించడం లేదని అన్నారు. శ్రీ యండమూరి వీరేంద్రనాద్ "ఈ దశాబ్దంలో నవలా సాహిత్యంలో పురోగమనం, తిరోగమనం" అన్న అంశంపై ప్రసంగించారు.

శ్రీమతి డా. సి. ఆనందరామం "ఈ దశాబ్దంలో నవలా సాహిత్యం, పాటకుని అభిప్రాయం" అన్న అంశంపై గోష్ఠిని కొనసాగిస్తూ, నవలా రచయిత, రచయిత్రులు ప్రాథమికంగా రచయిత, పాటకుడు, సమాజం అన్న త్రికోణ ధృక్పధంతో రచనలు సాగించాల్సిన అవసరం వుందన్నారు.

శ్రీ జి. యస్. వరదాచారి "కలల్లో తేలిపోయే సాహిత్యాన్ని ఎందుకు వ్రాస్తున్నారు?" అన్న అంశంపై ప్రసంగించారు.

ప్రారంభంలో శ్రీ రవీందర్‌రావు స్వాగతం చెప్పారు. సంస్థ కార్యదర్శి శ్రీ దేవానంద్ వందన సమర్పణతో సభ ముగిసింది. (ఒ. వి.)

'నవత' ఆధ్వర్యంలో ప్రదర్శన

ఆర్మూర్ సాహితీ వేదిక 'నవత' ఆధ్వర్యంలో, విఖ్యాత యువ కవి, చిత్రకారుడు శ్రీ అలిసెట్టి ప్రభాకర్ పరచిత్ర ప్రదర్శన జులై 21న ఆర్మూర్ జి. పి. ఉన్నత పాటశాలలో జరిగినది. పాటశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అనంతరావు ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. నవనాథపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. పి. జగదీశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. 'నవత' హితవరి, రాష్ట్ర సాహిత్య అకాడమీ సభ్యులు శ్రీ ఎ. సూర్యప్రకాశ్ కవిని పరిచయం చేశారు. శ్రీ అలిసెట్టి ప్రభాకర్ రచించిన చిత్రించిన 45 సచిత్ర కవితలు ప్రదర్శించబడి రసజ్ఞుల మన్ననలందుకొన్నవి. దాదాపు వెయ్యిమంది ప్రేక్షకులు ప్రదర్శనను తిలకించారు.


"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే,
చెమటకాయల పౌడర్.
Glaxo
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
Glaxo
nycil
PRICKLY HEAT POWDER
నైసిల్ తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
ప్రత్యేకమైన ఔషధ యుక్త
నైసిల్ చెమటకాయలను ప్రతి
స్థితిలోనూ ఎదుర్కొంటుంది.
1. అధికమైన చెమటను
నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే
సూక్ష్మజీవులను
నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి
గొల్పుతుంది.